
తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :03, సంచిక :60 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, సోమవారం ఆగస్టు 25, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

## సముచిత గౌరవం ఇస్తాం

- సురవరం సుధాకర్ రెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచేలా కేబినెట్ లో నిర్ణయం తీసుకుంటాం: సీఎం రేవంత్ రెడ్డి
- సిపిఐ సీనియర్ నేత సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయానికి సీఎం రేవంత్ నివాళి
- సిద్ధాంతాలకు కట్టుబడిన గొప్ప నేత సురవరం అని కొనియాడిన ముఖ్యమంత్రి
- సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శ
- మగ్దూం భవన్‌లో సీపీఐ జాతీయ నేతలతో సీఎం భేటీ, సేవలు స్మరణ


2లో.

## సురవరంకు రెడ్ సెల్యూట్

- నేనంటే సుధాకర్ రెడ్డికి ప్రత్యేక అభిమానం: సీఎం చంద్రబాబు
- సీపీఐ నేత సురవరం భౌతిక కాయానికి సీఎం చంద్రబాబు నివాళి
- హైదరాబాద్ మఖ్దూం భవన్‌లో పార్థివ దేహానికి పుష్పాంజలి
- ప్రజాహితం కోసం ఎన్నో పోరాటాలు కలిసి చేశామన్న చంద్రబాబు
- ఆయన మరణం తెలుగు వారికి తీరని లోటని వ్యాఖ్య
- సురవరం పోరాట వారసత్వాన్ని మనకు ఇచ్చిపోయారని వెల్లడి



# ధరలు పెంచితే కఠిన చర్యలే!



### ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై చంద్రబాబు సీరియస్..

- ఎరువుల సరఫరా, ధరలపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- ధరలు పెంచే డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం
- బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి, యూరియా పక్కదారి పట్టకుండా చూడాలని సూచన
- క్షేత్రస్థాయిలో విజిలెన్స్ తనిఖీలు ముమ్మరం చేయాలని స్పష్టం
- ప్రైవేటుకు కోటా తగ్గించి, మార్క్‌ఫెడ్ ద్వారా సరఫరా పెంచాలని నిర్ణయం

**అమరావతి,ఆగస్టు 24(తెలుగు - వెలుగు):** రాష్ట్రంలో ఎరువుల ధరలను కృత్రిమంగా పెంచి రైతులను ఇబ్బందులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు నష్టపోకూడదని, ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై ఉక్కుపాదం మోపాలని అన్నారు. ఆదివారం నాడు రాష్ట్రంలో ఎరువుల లభ్యత, సరఫరా పరిస్థితిపై ఆయన ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీతో పాటు వ్యవసాయ, విజిలెన్స్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జిల్లాల వారీగా ఎరువుల నిల్వలు, మిగతాది 2లో...

## సినిమా రంగానికి ఒక పాలసీ అవసరం

- అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సినిమా ఉండాలి
- సినీ నిర్మాతలు, దర్శకులతో సీఎం రేవంత్ రెడ్డి బేటీ



**హైదరాబాద్,ఆగస్టు 24(తెలుగు - వెలుగు):** సినిమా పరిశ్రమలకు రాష్ట్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారం ఉంటుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం సాయంత్రం జూబ్లీహిల్స్ సిఎం క్యాంప్ ఆఫీసులో తెలుగు చలనచిత్ర పరిశ్రమకు సంబంధించిన సినీ నిర్మాతలు, దర్శకులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతాది 2లో...


2లో.

## డీఆర్‌డీవో మరో ఘన విజయం

- ఆకాశంలో భారత్‌కు అభేద్య కవచం..
- భారత రక్షణ రంగంలో మరో కీలక మైలురాయి
- ఐఏడీడబ్ల్యూఎస్ తొలి ప్రయోగ పరీక్ష విజయవంతం
- ఒడిశా తీరంలో పరీక్షను నిర్వహించిన డీఆర్‌డీవో
- శత్రువుల నుంచి గగనతలానికి బహుళస్థాయి రక్షణ
- అభినందించిన మంత్రి రాజ్‌నాథ్ సింగ్

## రాజీనామా చేసి గెలవండి

### పార్టీ మారిన ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్

- పదవులకు రాజీనామా చేసి ఉపఎన్నికల్లో గెలవాలని డిమాండ్
- 20 నెలల పాలనపై రేవంత్ రెడ్డి ప్రజాతీర్పు కోరాలని వ్యాఖ్య
- కాంగ్రెస్ ప్రభుత్వ అప్పులు, హైడ్రా ఆగడాలపై తీవ్ర విమర్శలు
- కేసీఆర్ పాలనలో హైదరాబాద్ అభివృద్ధిని గుర్తు చేసిన కేటీఆర్
- నాయకులు మోసం చేసినా కార్యకర్తలు పార్టీతోనే ఉన్నారని ప్రశంస



**హైదరాబాద్,ఆగస్టు 24(తెలుగు - వెలుగు):** బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వారికి నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే తక్షణమే తమ ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసి, ఉప ఎన్నికలను ఎదుర్కొని గెలవాలని ఆయన సవాల్ విసిరారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మిగతాది 2లో...

## బీహార్‌లో ఇండియా కూటమిదే గెలుపు: రాహుల్ గాంధీ



**అరేరియా,ఆగస్టు 24(తెలుగు - వెలుగు):** బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఇండియా కూటమి పార్టీలన్ని కలిసికట్టుగా పనిచేస్తున్నాయని.. ఫలితాలు ఇండియా కూటమికి అనుకూలంగా ఉంటాయని.. ప్రయత్నాలు ఫలప్రదం అవుతాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. ఆయన బీహార్‌లోని అరేరియాలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాహుల్ తోపాటు ఆర్జేడీ నేత మిగతాది 2లో...

## గణేశ్ మండపాలకు, దుర్గామాత మండపాలకు ఉచిత విద్యుత్

వినాయక చవితి వేళ తియ్యని కబురు చెప్పిన తెలంగాణ ప్రభుత్వం


2లో.

## బాలకృష్ణకు అరుదైనగౌరవం..

- వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నుంచి గోల్డ్ ఎడిషన్ గుర్తింపు
- ఈ ఘనత అందుకున్న తొలి భారతీయ నటుడిగా రికార్డ్
- ఆగస్టు 30న హైదరాబాద్‌లో ఘన సన్మాన కార్యక్రమం


2లో.

# సురవరంకు రెడ్ సెల్యూట్

## - సీఎం రేవంత్ ,సీఎం చంద్రబాబు నివాళి

**హైదరాబాద్,ఆగస్టు 24(తెలుగు - వెలుగు):** సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. సిద్ధాంతం కోసం జీవితాంతం పనిచేసిన ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోయేలా మంత్రివర్గంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని ఈ సందర్భంగా సీఎం ప్రకటించారు. నిరుపేదలు, బహుజనుల పక్షాన నిలిచిన గొప్ప నేతను కోల్పోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్‌లో ఉంచిన సురవరం సుధాకర్ రెడ్డి పార్థివదేహాన్ని ముఖ్యమంత్రి సందర్శించి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న సీపీఐ జాతీయ నాయకులు డి. రాజా, కె. నారాయణ, కూనంనేని సాంబశివరావు, అజీజ్ పాషాతో మాట్లాడి సురవరం గారితో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "సుధాకర్ రెడ్డి గారు విద్యార్థి దశ నుంచి జాతీయ రాజకీయాల వరకు ఒకే సిద్ధాంతంతో, నిరాడంబరంగా జీవించారు. జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పార్లమెంట్ సభ్యుడిగా పనిచేసినా ఏనాడూ అహంకారం దరిచేరనీయలేదు. పాలమూరు బిడ్డగా బూర్గుల, జైపాల్ రెడ్డిల కోవలో ఆయన జిల్లాకు ఎంతో పేరు తెచ్చారు," అని కొనియాడారు.

సురవరం ప్రతాప రెడ్డి పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి పెట్టాలని గతంలో సుధాకర్ రెడ్డి కోరగానే తక్షణమే అమలు చేశామని సీఎం గుర్తుచేశారు. "విలువలతో కూడిన నాయకులను గౌరవించుకోవడంలో మా ప్రభుత్వం ముందుంటుంది. కొండా లక్ష్మణ్ బాపూజీ, చాకలి ఐలమ్మ, గద్దర్, జైపాల్ రెడ్డిల పేర్లను చిరస్థాయిగా నిలిపాం. అదే విధంగా సుధాకర్ రెడ్డి గారిని కూడా శాశ్వతంగా గుర్తుంచుకునేలా సముచిత నిర్ణయం తీసుకుంటాం," అని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా తన సంతాప సందేశాన్ని పంపినట్లు సీఎం తెలిపారు.

### నేనంటే సుధాకర్ రెడ్డికి ప్రత్యేక అభిమానం: సీఎం చంద్రబాబు

సీపీఐ సీనియర్ నేత సురవరం సుధాకర్ రెడ్డితో తనకు ఎంతో కాలంగా రాజకీయ అనుబంధం ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆయన చేసిన పోరాటాలు మరువలేనివని కొనియాడారు. హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూం భవన్‌లో ఉంచిన సురవరం పార్థివ దేహానికి చంద్రబాబు పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. అనంతరం ఆయనతో తనకున్న జ్ఞాపకాలను అక్కడి నేతలతో పంచుకున్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకోసం సీపీఐ నేత సురవరం సుధాకర్ రెడ్డి పోరాడారని చంద్రబాబు అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమం, దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు.

"సురవరంతో నాకు సుదీర్ఘ రాజకీయ అనుబంధం ఉంది. సుధాకర్ రెడ్డి, నేను కలిసి ఎన్నో రాజకీయ పోరాటాలు చేశాం. నిత్యం ప్రజాహితం కోసం కలిసి పోరాడాం. ఎమ్మెల్యేగా, ఎంపీగా ప్రజలకు సేవలందించారు. సుధాకర్ రెడ్డి నన్ను ప్రత్యేకంగా అభిమానించేవారు. నేను చేసే పనుల్ని, కార్యక్రమాల్ని అభినందించి ప్రోత్సహించేవారు. ఆయన సేవల్నీ, పోరాటాలను నా జీవితంలో ఎప్పుడూ మర్చిపోలేను. సుధాకర్ రెడ్డి చనిపోయినా పోరాట వారసత్వాన్ని మనకు ఇచ్చిపోయారు. సుధాకర్ రెడ్డి మరణం సీపీఐతో పాటు, తెలుగు వారికి తీరని లోటు. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా" అని సీఎం చంద్రబాబు అన్నారు.

# రాజీనామా చేసి గెలవండి

(మొదటి పేజి తరువాయి)

ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన 20 నెలల పాలనలో ప్రజలకు ఏం చేశారో చెప్పుకొని ఉప ఎన్నికలకు రావాలని, ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుందామని కేటీఆర్ స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుతో కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలలో ఓటమి భయం మొదలైందని కేటీఆర్ అన్నారు. అందుకే వారు రాజీనామా చేసేందుకు వెనుకాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకుల బ్లాక్‌మెయిల్ దందాల కోసమే 'హైడ్రా' వ్యవస్థ పనిచేస్తోందని, దాని ఆగడాల వల్ల ఒకప్పుడు దేశానికే తలమానికంగా ఉన్న హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలిపోయిందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పు కంటే, రేవంత్ రెడ్డి కేవలం 20 నెలల కాలంలోనే ఎక్కువ అప్పులు చేశారని విమర్శించారు. అభివృద్ధి గురించి మాట్లాడే ధైర్యం రేవంత్ రెడ్డికి ఉందా అని కేటీఆర్ నిలదీశారు. గతంలో కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు పెట్టిందని కేటీఆర్



గుర్తుచేశారు. 2014లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బీఆర్ఎస్‌కు కేవలం ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నప్పటికీ, కేసీఆర్ నాయకత్వంలో ఆరు నెలల్లోనే విద్యుత్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించామని తెలిపారు. దీంతో నగరంలో ఇన్వర్టర్లు, జనరేటర్ల అవసరమే లేకుండా పోయిందన్నారు. కులం, మతం, ప్రాంతం పేరుతో రాజకీయాలు చేయకుండా హైదరాబాద్‌ను అన్ని వర్గాల ప్రజలు అన్నదమ్ముల్లా కలిసి ఉండేలా అభివృద్ధి చేశామని చెప్పారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ పండుగలకు సమ ప్రాధాన్యత ఇస్తూ మతసామరస్యాన్ని కాపాడామని అన్నారు. అందుకే 2023 ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా గులాబీ జెండాకే పట్టం కట్టారని ఆయన పేర్కొన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యేతో సహా పార్టీ మారిన వారంతా ప్రజల కోసం కాదని, కేవలం తమ స్వార్థ ప్రయోజనాలు, ఆర్థిక లాభాల కోసమే కాంగ్రెస్‌లో చేరారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా ప్రజలకు మేలు చేసి ఉంటే, ఉప ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి చూపించాలని ఆయన పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం టైంపాస్ మాటలు చెబుతూ, కేసీఆర్‌పైన, తనపైన కేసులు పెడతామని పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. నాయకులు పార్టీని మోసం చేసి వెళ్లినా, బీఆర్ఎస్ కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటున్నారని కేటీఆర్ ప్రశంసించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ సత్తా ఏంటో చూపిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# సినిమా రంగానికి ఒక పాలసీ అవసరం

(మొదటి పేజీ తరువాయి)

సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ తెలుగు సినిమా పరిశ్రమ అంతర్జాతీయ స్థాయికి వెళ్లిందని, సజినిమా పరిశ్రమలో పని వాతావరణం ఇంకా బాగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని, నిర్మాతలు, కార్మికులు, ప్రభుత్వం కలిసి ఒక పాలసీ తీసుకువస్తే బాగుంటుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. సినీపరిశ్రమ లో వివాదం ఉండరాదనే అభిప్రాయంతోనే కార్మికుల సమ్మె విరమణకు తాను చొరవ తీసుకున్నట్లు చెప్పారు. తెలుగు సినిమారంగ కార్మికులను కూడా తాను పిలిచి మాట్లాడుతానని తెలిపారు. సినీపరిశ్రమలోకి కొత్తగా వచ్చే వారికి నైపుణ్యత పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సినీపరిశ్రమలో వివిధ అంశాల్లో నైపుణ్యాలను పెంపుదల కోసం ప్రత్యేకంగా ఒక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన స్కిల్ యూనివర్సిటీ లో సినిమా పరిశ్రమ కోసం కావాల్సిన ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. పరిశ్రమ లో నిర్మాతలు, కార్మికుల అంశం లో సంస్కరణలు అవసరమని, అయితే కార్మికుల విషయంలో నిర్మాతలు మానవతాధృక్పదంతో వ్యవహరించాలన్నారు. సినీ కార్మికులను, నిర్మాతలను కూడా రాష్ట్ర ప్రభుత్వం కాపాడుకుంటుందని తెలిపారు. సినిమా పరిశ్రమ కు మానిటరింగ్ అవసరమని, పరిశ్రమకు ఏం కావాలో ఒక కొత్త పుస్తకాన్ని రాసుకుందామన్నారు. సినీపరిశ్రమలో వ్యవస్థలను ఎవరైనా నియంత్రిస్తామంటే రాష్ట్ర ప్రభుత్వం సహించదని స్పష్టం చేశారు. ఎంతటి వారైనా సరే సినీ పరిశ్రమలోని వారందరూ చట్ట పరిధి లో పని చేయాల్సిందేన్నారు. పరిశ్రమ విషయంలో తాను న్యూట్రల్ గా ఉంటానని ముఖ్యమంత్రి చెప్పారు.హైదరాబాద్ లో అంతర్జాతీయ సినిమాల చిత్రీకరణ కూడా జరుగుతోందని, తెలుగు సినిమాల చిత్రీకరణ ఎక్కువగా రాష్ట్రంలోనే జరిగేలా చూడాలని, తెలుగు సినిమా పరిశ్రమను అంతర్జాతీయ స్థాయిలో ఉంచడమే తన ధ్యేయం అని సిఎం అన్నారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు. నిర్మాతలు అల్లు అరవింద్, డి.సురేష్ బాబు, జెమిని కిరణ్, స్రవంతి రవికిశోర్, నవీన్ ఎర్నేని, వంశీ, బాపినీడు, డివివి దానయ్య, వంశీ, గోపి, చెరుకూరి సుధాకర్, సాహు, అభిషేక్ అగర్వాల్, విశ్వ ప్రసాద్, అనిల్ సుంకర, శరత్ మరార్, ఎన్వీ ప్రసాద్, ఎస్కేన్, రాధామోహన్, దాము.. దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్, బోయపాటి శ్రీనివాస్, సందీప్ రెడ్డి వంగా, వంశీ పైడిపల్లి, అనిల్ రావిపూడి, వెంకీ కుడుముల తదితరులు ఉన్నారు.

# ధరలు పెంచితే కఠిన చర్యలే!

(మొదటి పేజి తరువాయి)

సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్న సీఎం, యూరియాను వ్యవసాయేతర పనులకు తరలించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి ఎరువులను పక్కదారి పట్టిస్తే, వారిపై తక్షణమే కేసులు నమోదు చేయాలని తేల్చిచెప్పారు.క్షేత్రస్థాయిలో విజిలెన్స్ తనిఖీలను ముమ్మరం చేసి, ఎప్పటికప్పుడు యూరియా నిల్వలను పర్యవేక్షించాలని చంద్రబాబు సూచించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ప్రైవేటు డీలర్లకు కేటాయింపులు తగ్గించి, ప్రభుత్వ రంగ సంస్థ అయిన మార్క్‌ఫెడ్ ద్వారా ఎరువుల సరఫరాను గణనీయంగా పెంచాలని కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ఎక్కడా ఎరువుల కొరత రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని ఆయన పునరుద్ఘాటించారు.

# గణేశ్ మండపాలకు, దుర్గామాత మండపాలకు ఉచిత విద్యుత్

### - వినాయక చవితి వేళ తియ్యని కబురు చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్,ఆగస్టు 24(తెలుగు - వెలుగు):** తెలంగాణలో పండుగ వాతావరణం నెలకొంటున్న వేళ, రాష్ట్ర ప్రభుత్వం ఉత్సవ నిర్వాహకులకు ఒక తీపికబురు అందించింది. వినాయక చవితి, దసరా నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసే గణేశ్, దుర్గామాత మండపాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుందని, అయితే నిర్వాహకులు తప్పనిసరిగా సంబంధిత అధికారుల నుంచి ముందస్తు అనుమతి పొంది ఉండాలని స్పష్టం చేసింది.ఈ నెల 27వ తేదీ నుంచి గణేశ్ చతుర్థి ఉత్సవాలు ప్రారంభం కానుండటంతో ప్రభుత్వ నిర్ణయంపై నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రాజధాని హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో మండపాల ఏర్పాటు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ముఖ్యంగా, తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రసిద్ధి చెందిన ఖైరతాబాద్ మహాగణపతి విగ్రహ నిర్మాణ పనులు తుది ఘట్టానికి చేరుకున్నాయి.ప్రభుత్వం ఉచిత విద్యుత్‌ను ప్రకటించడంతో ఈ ఏడాది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు వీలు కలుగుతుందని భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మండపాలపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గనుంది.

# డీఆర్‌డీవో మరో ఘన విజయం

### ● ఐఏడీడబ్ల్యూఎస్ తొలి ప్రయోగ పరీక్ష విజయవంతం

**న్యూఢిల్లీ,ఆగస్టు 24(తెలుగు - వెలుగు):**భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) తన అమ్ములపొదిలో మరో శక్తిమంతమైన అస్త్రాన్ని చేర్చింది. దేశ రక్షణ సామర్థ్యాలను కొత్త శిఖరాలకు చేర్చే క్రమంలో శనివారం ఒడిశా తీరంలో ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డిఫెన్స్ వెపన్ సిస్టమ్ (ఐఏడీడబ్ల్యూఎస్) తొలి ప్రయోగ పరీక్షను విజయవంతంగా నిర్వహించింది. ఈ విషయాన్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సోషల్ మీడియా పోస్టులో వెల్లడించారు.ఈ చారిత్రాత్మక విజయంపై డీఆర్‌డీవో శాస్త్రవేత్తలను, భారత సాయుధ దళాలను, పారిశ్రామిక వర్గాలను రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు. "ఐఏడీడబ్ల్యూఎస్ విజయవంతమైన అభివృద్ధికి కృషి చేసిన డీఆర్‌డీవో, సాయుధ దళాలు, పరిశ్రమలకు నా అభినందనలు. ఈ ప్రత్యేకమైన ప్రయోగ పరీక్ష మన దేశ బహుళస్థాయి గగనతల రక్షణ సామర్థ్యాన్ని రుజువు చేసింది. శత్రువుల వైమానిక దాడుల నుంచి దేశంలోని కీలక ప్రాంతాలకు, ముఖ్యమైన సంస్థలకు ఇది మరింత పటిష్ఠమైన రక్షణ కల్పిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు.ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డిఫెన్స్ వెపన్ సిస్టమ్ (ఐఏడీడబ్ల్యూఎస్) అనేది ఒకే వ్యవస్థ కాదు. ఇది పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన బహుళస్థాయి రక్షణ వ్యవస్థ. ఇందులో క్విక్ రియాక్షన్ సర్ఫేస్ టు ఎయిర్ మిసైల్ (క్యూఆర్‌శామ్), అడ్వాన్స్‌డ్ వెరీ షార్ట్ రేంజ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ (వీషోరాడ్స్) క్షిపణులతో పాటు అధిక శక్తివంతమైన లేజర్ ఆధారిత డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్ (డీఈడబ్ల్యూ) కూడా ఉన్నాయి. ఈ వ్యవస్థలన్నీ కలిసి భారత గగనతలానికి ఒక అభేద్యమైన రక్షణ కవచంగా పనిచేస్తాయని రక్షణ రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# బాలకృష్ణకు అరుదైన అంతర్జాతీయ గౌరవం.. తొలి భారతీయ నటుడిగా రికార్డ్

### వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నుంచి గోల్డ్ ఎడిషన్ గుర్తింపు

**హైదరాబాద్,ఆగస్టు 24(తెలుగు - వెలుగు):** నటసింహం నందమూరి బాలకృష్ణ తన సుదీర్ఘ సినీ ప్రస్థానంలో ఒక అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని అందుకున్నారు. భారతీయ సినీ పరిశ్రమలో కథానాయకుడిగా 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, బ్రిటన్ కు చెందిన ప్రతిష్ఠాత్మక 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' ఆయనకు 'గోల్డ్ ఎడిషన్ రికగ్నిషన్' పురస్కారాన్ని ప్రకటించింది. ఈ మైలురాయిని చేరుకుని, ఈ గౌరవాన్ని పొందిన తొలి భారతీయ నటుడిగా బాలకృష్ణ చరిత్ర సృష్టించారు.యాభై ఏళ్ల పాటు హీరోగా కొనసాగడం అనేది భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అరుదైన విషయం. ఈ విశేషమైన ఘనతను గుర్తించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ, బాలకృష్ణ సినీ ప్రయాణాన్ని ప్రశంసిస్తూ ఈ పురస్కారాన్ని ప్రకటించినట్లు తెలుస్తోంది. ఈ చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని ఆగస్టు 30వ తేదీన హైదరాబాద్‌లో ఒక భారీ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ వేడుకలో బాలకృష్ణకు అధికారికంగా పురస్కారాన్ని అందజేయనున్నారు. ఈ వార్త తెలియగానే ఆయన అభిమానులు సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బీహార్‌లో ఇండియా కూటమిదే గెలుపు: రాహుల్ గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

తేజస్వీ యాదవ్, ఇతర ప్రతిపక్ష పార్టీల నేతలు పాల్గొన్నారు. ఎన్నికలకు ప్రతిపక్ష కూటమి ఉమ్మడి మేనిఫెస్టోతో పోటీ చేస్తుంది దీనిని ఇప్పుడు రూపొందిస్తున్నామని, అధికార బిజెపి కూటమి ఓటమి ఇండియా కూటమి లక్ష్యం అని, బీహార్‌లో అధికార పక్షం గద్దెదిగడం ప్రజల ఆకాంక్ష. ఇది అనివార్యం అవుతుందన్నారు.ఈ ఏడాది చివరిలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. ఇక్కడ ఓటర్ల జాబితాల ప్రత్యేక సవరణ ప్రక్రియ సర్ వివాదాస్పదం అయింది. ఇండియా కూటమి సంఘటిత బలానికి బీహార్ వేదిక అవుతుందని రాహుల్ ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీలన్ని సిద్ధాంతపరంగా, రాజకీయంగా ఏకాభిప్రాయంతో ఉన్నాయి. పరస్పర ఆదరణ, గౌరవంతో సాగుతూ ఆశించిన సత్ఫలితాలు సాధించడం జరుగుతుందని చెప్పారు. బీహార్‌లో చేపట్టిన సర్ పూర్తి స్థాయిలో ఓట్ల చోరీ వ్యవహారం అయింది. ఎన్నికల సంఘం వ్యవస్థాగతంగా తన అధికారాన్ని దుర్వినియోగం చేసుకుంది. అధికార బిజెపి అధికారం నిలబెట్టేందుకు తన వంతు పాత్ర పోషించిందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత అయిన రాహుల్ మరో మారు ఆరోపించారు. అయితే బిజెపిపై ప్రేమతో ఇసి సాగించే ఆగడాలకు తాము అడ్డుకట్ట కడుతామని, అందుకే ప్రజల లో చైతన్యం కోసం యాత్ర చేపట్టినట్లు వివరించారు.తప్పు చేయడమే కాకండా, తాము తప్పులు ఎత్తి చూపినప్పుడల్లా ఎన్నికల సంఘం ప్రతిపక్షాలపై ఎదురుదాడికి దిగుతోందని విమర్శించారు. వేర్వేరు ధర్మాలను పాటిస్తున్న ఎన్నికల సంఘం తన సహజమైన నిష్పక్షపాత ధోరణిని వీడితే ప్రజాస్వామ్యయుత ఎన్నికల పరిస్థితి ఏమిటని రాహుల్ ప్రశ్నించారు. బీహార్ ఎన్నికలకు ఇండియా కూటమి తరఫున ముఖ్యమంత్రిగా తేజస్వీ యాదవ్‌ను ప్రకటిస్తారా? అనే ప్రశ్నకు రాహుల్ గాంధీ సమాధానం ఇవ్వలేదు. తామంతా ఒక్కటే అని,ముందుగా ఓట్ల చోరీకి అడ్డుకట్ట వేయాల్సి ఉందని చెప్పారు. విలేకరుల సమావేశంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నేత దీపాంకర్ భట్టాచార్య, ముఖేష్ సైనీ ఇతరులతో పాటు కర్నాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ కూడా పాల్గొన్నారు.

## మట్టి ప్రతిమలు పూజించాలి: ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):**పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను పూజించాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.ఆదివారం అనపర్తి మండలం రామవరంలో "వినాయక చవితి" పురస్కరించుకుని స్వాతి ప్రమోటర్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐదు వేల మట్టి గణపతి విగ్రహాల పంపిణీ ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నేతలు పాల్గొన్నారు.

## రాజీనామాలకు సిద్ధం అవుతున్న నలుగురు పి రాయింపు ఎమ్మెల్యేలు?



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్:** అనర్హత వేటుకు ముందే నలుగురు ఫిరాయింపు MLAలు రాజీనామాకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. తమ అనుచరులతో రాజీనామా గురించి దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి చర్చిస్తున్న సమాచారం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల అయ్యాక రాజీనామా చేసే ఆలోచనలో ఉన్నట్లు టాక్. పార్టీ ఫిరాయించిన 10 మంది MLAలపై 3 నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గత నెల 25న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే.

## ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఎల్ఓసి అందజేత



**సదాశివపేట ఆగస్టు 24 తెలుగు వెలుగు ప్రతినిధి:** మండలంలోని వెల్టూరు గ్రామానికి చెందిన ఖాజా మొయినుద్దీన్ కూతురు ఐమన్ సారిహా బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో నిజాం హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ఐమాన్ సారహ కు వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే చింత ప్రభాకర్ చేతులమీదుగా2 లక్షల రూపాయల ఎల్ఓసి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గత పది సంవత్సరాల నుండి తమ గ్రామానికి 50 లక్షల రూపాయలు ఎల్ఓసి, సిఎంఆర్ఎఫ్ పరంగా చెక్కులు ఇవ్వడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పేదల పెన్నిధి, అన్నా అంటే నేను ఉన్నఅనేవ్యక్తిఅనిపేర్కొన్నారు. ఇలాంటి ఎమ్మెల్యే ఉండడం మా సంగారెడ్డి నియోజకవర్గం ప్రజలు తీసుకున్న అదృష్టమని అన్నారు. వైద్యం విషయంలో మొదటగా స్పందించే వ్యక్తి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కే వర్తిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, సంగారెడ్డి మాజీ కౌన్సిలర్ రామప్ప, కంబాలపల్లి మాజీ సర్పంచ్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నల్లమిల్లి పరామర్శ

**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** అనారోగ్యంతో కన్నుమూసిన పద్మజ కుటుంబ సభ్యులను ఆదివారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో తూ.గో.జిల్లా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పరామర్శించారు.స్వర్గీయ ఎన్టీఆర్ కుమారుడు జయకృష్ణ సతీమణి పద్మజ.పద్మజ భర్త జయకృష్ణ, కుమారుడు చైతన్య ను ఎమ్మెల్యే నల్లమిల్లి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఎమ్మెల్యేతో పాటు కంటిపూడి శ్రీనివాస చౌదరి, వల్లూరి వీర్రాజు చౌదరి ఉన్నారు.



## శాంతినికేతన్ విద్యాలయంలో ఎల్లో డే







**సదాశివపేట ఆగస్టు 24 తెలుగు వెలుగు ప్రతినిధి:** సదాశివపేట పట్టణం నందు శాంతినికేతన్ విద్యాల యంలో ఎల్లో డేనిర్వహించడంజరిగింది ఈరోజు పాఠశాలలోని ప్రాథమిక విద్యార్థులందరూ కూడా పసుపు రంగులు దుస్తువులు ధరించుకొని వచ్చి ఎల్లో డే నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ మాలి పటేల్ అరవింద శ్రీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూఎల్లో అంటే మనందరికీ గుర్తు వచ్చేది పసుపు .పసుపుయాంటీబయాటిక్ గాపనిచేస్తుంది.మన కుటుంబంలో కూడా ప్రతి వంటలో పసుపు తప్పనిసరి వాడుతారు.ఈ మధ్య మనందరం చూస్తున్నాము పురాతన కాలం నుండి ఉన్న సాంప్రదాయమే కానీ ప్రత్యేకంగా హల్దీ కార్యక్రమాన్ని ప్రతి శుభకార్యానికి ముందు అన్ని మతాలవారు ఘనంగా నిర్వహిస్తున్నారు మరియు భోజనం కూడా ఎల్లో రఘు భోజనం తేవడ ప్రత్యేకత.అని అన్నారు .ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సుప్రియ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## బీసీల హక్కుల కోసం బీసీ జేఏసీ ఆవిర్భావం

- షాద్ నగర్‌లో బీసీ రౌండ్ టేబుల్ సమావేశం







షాద్ నగర్ నియోజకవర్గంలోని పెన్షనర్స్ భవనంలో బీసీ రౌండ్ టేబుల్ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో బీసీ మేధావులు, కుల సంఘాల ప్రతినిధులు,ప్రజాస్వామికవాదులు విస్తృతంగా పాల్గొన్నారు.సమావేశ ప్రధాన ఉద్దేశం – బీసీలకు సరైన, న్యాయమైన రిజర్వేషన్లు లభించాలన్నది. రాజకీయ పార్టీలకతీతంగా ప్రతి బీసీ బిడ్డ సమాన హక్కుల కోసం కృషి చేయాలని నిర్ణయించారు. బీసీ వర్గాలు ఇప్పటికీ సామాజిక, రాజకీయ, ఆర్థికంగా వెనుకబడినవారని, తరతరాలుగా దోపిడికి గురవుతున్నారని వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42%గా నిర్ణయించి బిల్లును అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపడం స్వాగతించదగ్గ నిర్ణయమని పేర్కొంటూనే, కేంద్రం ఇకపై సాకులు చెప్పకుండా పార్లమెంటులో బీసీ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు.సమావేశంలో బీసీ రిజర్వేషన్ల చరిత్రను కూడా ప్రస్తావించారు. 1953లో కాక కలేల్కర్ కమిషన్, 1978లో బీ.పీ మండల్ కమిషన్ సిఫార్సులు, 1990లో వీ.పీ సింగ్ ప్రభుత్వం 27% రిజర్వేషన్లు అమలు చేసిన తీరు, ఆపై ఇంద్రాసహనే కేసులో 1992లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు, 2017లో రోహిణి కమిషన్ నివేదిక %–% వీటన్నిటిని సమీక్షించారు. ఇప్పటివరకు బీసీలకు నిజమైన న్యాయం జరిగినది మండల్ కమిషన్ రిపోర్టు ఆధారంగానే అన్న అభిప్రాయం వ్యక్తమైంది.ఈ సందర్భంగా బీసీ జేఏసీని ఏర్పాటు చేసి నేతలను ఎన్నుకున్నారు.బీసీ జేఏసీ చైర్మన్ గా శ్రీనివాసు, కన్వీనర్ గా కె రవీంద్రనాథ్, కోఆర్డినేటర్ గా యన్.నర్సిములు గౌడ్, వైస్ చైర్మన్ లుగా, బాస వరలక్ష్మి, డి. సురేష్ కుమార్, కో కన్వీనర్లు గా, టి.కరుణాకర్ఎం.వెంకటేష్, పి. శేఖర్ గౌడ్ఎన్ బాలరాజ్ గౌడ్, ( లాయర్) లను ఎన్నుకోవడం జరిగింది.కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎం నర్సింలు రఘునాథ్ యాదవ్, బీసీ జేఏసీ నాయకులు రాఘవేందర్ గౌడ్, వెంకటరమణ, నక్క బాలరాజ్, రాము, మల్లేష్ ,జనార్ధన్, టీపీఎఫ్ అర్జునప్ప ,శివకుమార్ గౌడ్, కోట జనార్ధన్, శ్రీశైలం రమేష్ బాలా గౌడ్ , కత్తి చంద్రశేఖర్ , మేకల వెంకటేష్ ఏ శ్రీనివాస్, తంగడపల్లి శంకర్ జలజ ,నరేందర్ ,నరేష్ కుమార్ ,బాగి ,గౌతమ్, క్యాసెట్ శ్రీనివాస్, ప్యాట జయ శ్రీకాంత్, అనిత, జ్యోతి, స్రవంతి, తదితరులు పాల్గొనడం జరిగింది..

## బ్రాహ్మణ సమాజానికి పాటుపడాలి

**యువజన ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికైన సంబరాజు రవి శర్మకు సన్మానం**



బ్రాహ్మణ సమాజ అభివృద్ధికి శక్తి వచనం లేకుండా కృషి చేయాలనిరాష్ట్ర బ్రాహ్మణ సేవ సంఘ సమాఖ్య యువజన ఆర్గనైజింగ్ సెక్రటరీ సంబరాజు రవి శర్మకు మిత్ర బృందం సూచించింది. ఇటీవల రాష్ట్ర బ్రాహ్మణ సేవ సంఘ సమాఖ్య యువజన ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికైన సంబరాజు రవి శర్మను ఆదివారం అతని మిత్ర బృందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. చిన్ననాటి స్నేహితులు జర్నలిస్ట్ రఘు నందన్, చంద్రా రెడ్డి, సాయిరెడ్డి, మల్లేష్, వీరేందర్ రెడ్డి, వినోద్ కుమార్, అచ్యుత్ రెడ్డి తదితరులు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. జ్ఞాపికను అందజేశారు. రాష్ట్రస్థాయిలో ఎదిగినందుకు తమ మిత్రుడు అభివృద్ధి పట్ల తమకు ఎంతో గర్వకారణమని జర్నలిస్టు రఘునందన్ పేర్కొన్నారు. మరిన్ని పదవులు పొందాలని సూచించారు..

## రుచికరమైన కలయిక బగారా బువ్వ.. కోడికూర

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- తెలంగాణ ప్రత్యేక వంటకంగా ప్రసిద్ధి
- బగార బువ్వ.. కోడి కూర హెూటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్
- తొలిబోని చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





బగారా అన్నం యొక్క సరళమైన రుచి, ఘాటైన కమ్మని కోడి కూరతో కలిసినప్పుడు చాలా బాగుంటుందనీ ఇది తెలంగాణ ప్రత్యేక వంటకం అని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని మహబూబ్ నగర్ ఓల్డ్ హైవే రోడ్డులో ఎస్బిఐ బ్యాంకు పక్కన బగారా బువ్వ నాటుకోడి హెూటల్ ను ఆదివారం ఉదయం లాంచనంగా ప్రారంభించారు. వేద పండితుల మధ్య హెూటల్ ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా హెూటల్ లో ఎమ్మెల్యే శంకర్ తొలిబోని చేశారు. తెలంగాణలో బగారా బువ్వ, నాటుకోడి కూర ఎంతో ప్రసిద్ధి అని సంక్రాంతి, దసరా పండగల సందర్భంగా ఈ బగారా బువ్వ కోడి కూరలు ప్రత్యేకంగా వండించి వడ్డిస్తామని గుర్తు చేశారు. ఇప్పుడు బగారా బువ్వ నాటుకోడి కూర నిత్యం ఇక్కడ లభిస్తుండడంతో రోజు నిత్య కళ్యాణం పచ్చ తిరణమే అని ఎమ్మెల్యే శంకర్ చలోక్తి విసిరారు. ఈ ప్రాంతంలో ఇలాంటి హెూటల్ స్థాపించడం సంతోషంగా ఉందని ఇక్కడ ప్రజలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కోరారు. వెసులుబాటు ధరలు కల్పించి వారికి మంచి భోజనాన్ని అందించాలని హెూటల్ యజమానులను సూచించారు. కోటి తిప్పలు కూటి కొరకే కాబట్టి ప్రజల అవసరాలకు ఇష్టాలకు అనుగుణంగా భోజనాలను అందజేయాలని సూచించారు. తెలంగాణ ప్రత్యేక వంటకమైన బగారా బువ్వ నాటుకోడి కూరలతో పాటు మరిన్ని స్పెషల్ డిషెస్ కూడా అందుబాటులో ఇక్కడ పెట్టడం బాగుంటుందని అన్నారు. హెూటల్ యజమానులు భవనం సుజిత్ రెడ్డి భవనం సునీత రెడ్డి వరుణ్ రెడ్డి సుకుమార్ రెడ్డిలను ఎమ్మెల్యే శంకర్ ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా హెూటల్ ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే శంకర్, జర్నలిస్ట్ కేపీ, మధురాపురం మాజీ ఎంపీటీసీ భార్గవ్ కుమార్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కట్ట వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ పెంటయ్య, అనంతం, భవనం సంజీవరెడ్డి, నర్సింలు, లింగారెడ్డి గూడ అశోక్, మార్గం రాజేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే శంకర్ ను హెూటల్ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు..

## వామపక్షాలకు దొరికిన వరం సురవరం సుధాకర్ రెడ్డి

**అస్తమించిన ఎర్ర సూర్యుడు జోహార్ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి**




సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం శ్రీను ఆధ్వర్యంలో షాద్ నగర్ నియోజకవర్గ ముఖ్య కడలిలో సురవరం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సీపీఐ నాయకులు.. శ్రీను మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి తన జీవితం కమ్యూనిస్ట్ పార్టీ ఉద్యమానికి అంకితం అంటూ తాను కార్మికుల, కర్షకుల, పేదల పక్షాన నిరంతరం పోరాటం చేస్తూ వారి హక్కులను సాధించడానికి అనేక ఉద్యమ మార్గాలను చూపించినటువంటి మహెూన్నతంమైనా వ్యక్తి కాంగ్రెస్ సురవరం సుధాకర్ రెడ్డి గారు కొన్ని దశాబ్దాలు సీపీఐ పార్టీ తెలంగాణ రాష్ట్రం తో పాటు భారతదేశ వ్యాప్తంగా కమ్యూనిస్ట్ పార్టీ బలోపేతానికి ఆహర్నిషలు కృషి చేసిన గొప్ప వ్యక్తి సురవరం గారు ఇలాంటి గొప్ప వ్యక్తి ని కోలుపోయాం అంటే కమ్యూనిస్ట్ పార్టీకి తీరని లోటు వారి ఆశయ సాధనలో మేము అందరం కంకణ బద్దలై ఉద్యమ పోరాటలు నిర్వహిస్తామని వారు మాట్లాడారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ షాద్నగర్ నాయకు కోరారు విద్యార్థి దశ నుంచి పార్టీ త్యాగ యాత్రలో, అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతర పోరాటం సాగించారు. ఎర్ర జెండా పట్ల మీ నిబద్ధత, ధైర్యం, క్రమశిక్షణ తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయి అన్నారు మీకున్న ఆలోచనలూ, మార్గదర్శకత్వం ఎప్పటికీ మాతోనే ఉంటాయి అని చెప్పారు ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు బుద్దుల జంగయ్య నర్సింహ రెడ్డి మండల కార్యదర్శులు గడ్డం గంజయ్య గోవింద్ నాయక్ లింగం నాయక్ రమేష్ రవి నర్సింహ ఏఐ ఎస్ ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాశ్ నాయక్ సాయి పాల్గొన్నారు.

## కేటీఆర్ సమావేశానికి వివేకానంద నగర్ నుండి రోజా దేవి రంగారావు ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లిన పార్టీ శ్రేణులు...

షేరిలింగంపల్లి నియోజకవర్గంలో పరిధిలోని మియాపూర్ లో గల నరీన్ గార్డెన్స్ లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి వివేకానంద నగర్ డివిజన్ నుండి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. రాష్ట్ర మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ముఖ్య అతిథిగా పాల్గొన్న వివేకానంద నగర్ డివిజన్ ముఖ్య నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలతో కలిసి మాధవరం రోజా దేవి రంగారావు దంపతులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.



# భక్తి శ్రద్ధలతో వినాయకుడిని పూజిద్దాం

**● విఘ్నాలు తొలగాలని ప్రార్థిద్దాం**

**● బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సత్యశ్రీ ఫౌండేషన్ చైర్మన్, వివేకానంద డిగ్రీ కళాశాల సెక్రటరీనెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి**

**● సత్యశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల విగ్రహాల పంపిణీ**






వివేకానంద డిగ్రీ కళాశాలలో సత్యశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీ వర్ధన్ రెడ్డి హిందూ సంప్రదాయంలో వినాయక పూజకు విశిష్టమైన ప్రాధాన్యం ఉందని, ప్రతి శుభకార్యానికి ముందు వినాయక పూజ చేసే ఆచారం మన సాంప్రదాయ మహిమాన్వితం అని అన్నారు. ప్రతి ఇంటిలో మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పూజించడం వల్ల సమాజంలో ఆధ్యాత్మికత పెంపొందుతుందని, విఘ్నాలు తొలగిపోతాయని విశ్వాసం ఉన్నందునే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. వినాయక చవితి ఉత్సవాలు కేవలం భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నందున, మనమందరం భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొని సమాజంలో ఐక్యత, భక్తి, ఆధ్యాత్మికతను పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివేకానంద విద్యాసంస్థల విద్యార్థులకు, స్థానిక కాలనీవాసులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద విద్యాసంస్థల డైరెక్టర్ విజయకుమార్, సత్యనారాయణ, కరుణాకర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఎంసాని శ్రీనివాసులు, ప్రకాష్, రవికుమార్ గారు, వంశీకృష్ణ, పేట అశోక్, మల్చలం మురళి గారు, గజ్జల ప్రవీణ్ గారు, క్యామ మహేష్ గారు, సుబ్బు, గుడాల రమేష్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించడంలో పోటీపడాలి

**ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి**

**తెలంగాణ భగారబువ్వ కోడికూర రెస్టారెంట్ ప్రారంభోత్సవం**

**ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**




వ్యాపార రంగంలో పోటీ తత్వం తప్పనిసరిగా ఉంటుందని ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించడంలో పోటీ పడాలని తెలంగాణ భగారబువ్వ కోడికూర రెస్టారెంట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని మహబూబ్ నగర్ రోడ్డు లో ఎస్బిఐ బ్యాంక్ పక్కన సుజిత్ రెడ్డి సుకుమార్ రెడ్డి,వినీత్ రెడ్డి,వరుణ్ రెడ్డి లు కలిసి నూతనంగా ఏర్పాటుచేసిన తెలంగాణ భగార బువ్వ కోడికూర రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ రెస్టారెంట్ యాజమాన్యం ఎంచుకున్న తెలంగాణ భగార బువ్వ కోడికూర అనే పేరు భోజన ప్రియులను ఆకర్షించే విధంగా ఉందని దానికి అనుగుణంగా భోజన ప్రియులకు నాణ్యమైన రుచికరమైన ఆహారము అందించి ఈ రంగంలో విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ నంద కిషోర్,ఈశ్వర్ రాజు,షాద్ నగర్ బీఆర్ఎస్ టౌన్ యువత అధ్యక్షులు లంకల రాఘవేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి,నాయకులు నక్కల వెంకటేష్, రాజారెడ్డి,దినేష్ సాగర్, యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు...

# వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విద్యుత్ వైర్లు తగలకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నా రామకృష్ణ వీధి సంక్షేమ సంఘం సభ్యులు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** వివేకానంద నగర్ డివిజన్లో రామకృష్ణ వీధిలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి విద్యుత్తు సిబ్బంది తో కలిసి గణేష్ యూత్ కమిటీ సభ్యులతో కాలనీలో సర్వీస్ విద్యుత్తు వైర్లు కిందికి ఉండి తగిలే విధంగా ఉన్నాయి. వాటిని తొలగించి పైకి అమర్చడం జరిగింది. వినాయకుని పండుగను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ వైర్లు కేబుల్ వైర్లు వీలైనంతవరకు విగ్రహానికి తగలకుండా పైకి ఏర్పాటు చేయడం జరుగుచున్నది. విద్యుత్ షాక్ కొట్టకుండా ముందు జాగ్రత్త వలన కాలనీలో వివిధ సర్వీస్ వైర్లు పైకి లాగి ఏర్పాటు చేయుచున్నాము. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పురందరెడ్డి విద్యుత్తు ఏఈ చైతన్య గారు లైన్ ఇన్స్పెక్టర్ దస్తగిరి లైన్మెన్ శ్రీనివాస్ మా యూత్ కమిటీ సభ్యులు సాయి భార్గవ్ అశ్విత్ రిత్విక్ నందు కిషోర్ సాయి జలంధర్ రెడ్డి వెంకటేశ్వరరావు తదితరులు కలిసి వైర్లను పైకి లాగడం జరిగింది వినాయక చవితి పండుగ గురించి ముందు జాగ్రత్తగా లైన్లు సరి చేయడం జరుగుచున్నది కావున కాలనీవాసులు అందరూ అసోసియేషన్ వారికి సహకరించవలసిందిగా అధ్యక్షులు జె పురంధర్ రెడ్డి కోరుచున్నారు.

# ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో అభివృద్ధిలో గ్రామాలు ....

**● మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ● సిసి రోడ్డు పనులు ప్రారంభం**

**● పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగా నరసింహ యాదవ్, మాజీ ఎంపీటీసీ కుమారస్వామి గౌడ్**



షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ సహకారంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు ముమ్మరంగా నడుస్తున్నాయని కొత్తూరు నందిగామ ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్ అన్నారు. నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో హెచ్ఎండిఏ నిధుల నుంచి మంజూరు అయిన 55 లక్షల రూపాయలతో రోడ్డు పనులను ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగ నరసింహ యాదవ్ , గ్రామ అధ్యక్షులు గునుగుర్తి రాజశేఖర్ , మాజీ ఎంపీటీసీ కుమారస్వామి గౌడ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంకాల శ్రీశైలం ,ఆవుల శివశంకర్ , తాజా మాజీ వార్డు సభ్యులు భాస్కర్ గౌడ్ , పబ్బే శ్రీశైలం ,రవితేజ , ఎంపి గిరి గౌడ్ ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ చారి ,ఉపాధ్యక్షుడు మహేష్ , గ్రామ పెద్దలు ఎంపీ రాజు గౌడ్ ,డీలర్ శ్రీనివాస్ ,మంగలి శ్రీను , మంగలి గిరి ,యువకులు గునుగుర్తి నర్సింగ్ రావు, ఎర్రోల ప్రవీణ్ ,మల్లాపూర్ విజయ్ ,పబ్బే నరేందర్ , కందడ ప్రవీణ్ ,గడ్డమీది రమేష్ ,పబ్బే రమేష్ , రెవెల్ల అశోక్ ,బంటారం శ్రీకాంత్ గౌడ్ ,నరేష్ ముదిరాజ్ , ప్రణవ్ , అన్నాస్ గ్రామ యువకులు తదితరుల పాల్గొన్నారు..

# ఈ రోజుల్లో పల్లెటూరు వంటకాలే ప్రత్యేకం

**● షాద్ నగర్‌లో నాటుకోడి, పులావ్ రెస్టారెంట్ ఏర్పాటు చేయడం అభినందనీయం ● మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్**




ఆరోగ్య దృష్ట్యా ఈరోజుల్లో పల్లెటూరి వంటకాలకే ప్రాధాన్యత ఉందని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. ఆదివారం షాద్ నగర్ పట్టణంలోని జడ్చర్ల రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన నాటుకోడి, పులావ్ రెస్టారెంట్ ను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. తెలంగాణ రుచుల్లో నాటుకోడి, పులావ్ అన్నంకు ఎంతో ప్రాధాన్యత, ప్రత్యేకత ఉందని, ఆ వంటకాల్లో వినియోగించే సుగంధ దినుసులతో ఆరోగ్యానికి మేలు చేస్తుందని అభిప్రాయపడ్డారు. బాయిలర్ కోడి కంటే నాటుకోడి వంటకంతో శరీరానికి మంచి పోషకాలు అందుతాయని పేర్కొన్నారు. పల్లెటూరి సాంప్రదాయ వంటకాలతో వినియోదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించి, వ్యాపార పరంగా అభివృద్ధి చెందాలని హొటల్ నిర్వాహకులకు సూచించారు. ముఖ్యంగా హొటల్ ఆవరణలో శుభ్రతను కచ్చితంగా పాటించాలని, నాణ్యమైన వస్తువులను వినియోగించి వినియోదారుల మన్నలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, నాయకులు లక్ష్మణ్ నాయక్, నక్కల వెంకటేష్ గౌడ్, దేవేందర్ యాదవ్, వెంకట్ రెడ్డి, నంద కిషోర్, ఈశ్వర్ రాజు, జూపల్లి శంకర్, లంకాల రాఘవేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సాయి ప్రసాద్, రమేష్, భువనేశ్వర్ రెడ్డి, రాఘవేందర్, నార్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# కెపిహెచ్బి కాలనీలో టూత్ క్రేవ్ డెంటల్ కేర్ ఆసుపత్రిని ప్రారంబించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కెపిహెచ్బి రోడ్ నెంబర్ – 4లో టూత్రీవ్ డెంటల్ కేర్ దంత వైద్యశాలను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆదివారం ఘనంగా ప్రారంభించారు. మిత్రుడు మధు ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొనీ రిబ్బన్ కట్ చేసి దంత వైద్యశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మధు వారి కుటుంబ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుని ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యం అత్యంత ప్రాధాన్యం ముఖ్యంగా దంత సంబంధిత సమస్యలు ప్రతి కుటుంబంలోనూ ఎదురవుతున్నాయనీ ఆధునిక సాంకేతికతతో కూడిన ఈ డెంటల్ క్లినిక్ ప్రారంభం కావడం స్థానిక ప్రజలకు ఎంతో మేలు చేస్తుంది అన్నారు. మధు ఈ సేవా రంగంలో ముందుకు రావడం అభినందనీయమైన విషయం అని వారు సేవలను స్థానిక కాలనీ ప్రజలు ఉపయోగించుకోవాలని వడ్డేపల్లి రాజేశ్వరరావు





# శ్రావణమాసం చివరి రోజు తాజా మాజీ కౌన్సిలర్ గుండు రవి ఆధ్వర్యంలో అన్నదానం





**సదాశివపేట ఆగస్టు 24 తెలుగు వెలుగు ప్రతినిధి:** ఆరో వార్డు శ్రీకృష్ణ నగర్ కాలనీ శ్రీ సంజీవని పర్వత హనుమాన్ మందిరం వద్ద శ్రావణమాసం చివరి రోజు శని అమావాస్యనాడు తాజా మాజీ కౌన్సిలర్ గుండు రవి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది తాజా మాజీ కౌన్సిలర్ గుండు జ్యోతి రవి దంపతులు హనుమాన్ భక్త బృందం చంద్రశేఖర్ స్వామి రాములు సురేందర్ శ్రీనివాస్ రవి అంజిమహిళలు యువకులు కాలనీవాసులు భజన మండలి పాల్గొన్నారు

# ఎర్రబెల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో చలో మియాపూర్ భారీ ర్యాలీతో తరలి వెళ్లిన పార్టీ శ్రేణులు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేర్లింగపల్లి నియోజకవర్గం పరిధిలోని మీయాపూర్ నరేన్ గార్డెన్స్ లో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన జరిగిన శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి బి ఆర్ ఎస్ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ నుండి మియాపూర్ కి పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలతో భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు.

# మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** నూతనంగా నిర్మించిన మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆదివారం మేడ్చల్లో ఘనంగా ప్రారంభమైంది. ఏఐసీసీ రాష్ట్ర ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ,జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షుడు జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ చేతుల మీదుగా ఈ కార్యాలయాన్నీ ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ వారికి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. కూకట్పల్లి నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా ఈ కార్యక్రమానికి ర్యాలీగా తరలి వెళ్లారు.

# నేడు ప్రజావాణి కార్యక్రమము రద్దు

**మహబూబాబాద్ ఆగస్టు 24:** నేడు (అనగా) ఆగస్టు 25, సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడదం లేదు , జిల్లాస్థాయి అధికారులందరూ అన్ని మండల కేంద్రాలు, క్షేత్రస్థాయిలో "రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమం" లో నిమగ్నమై ఉండడం వలన ప్రజావాణి నిర్వహించడం లేదని, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు ఈ ప్రకటనను గమనించి సోమవారం ప్రజావాణి దరఖాస్తులతో కార్యాలయమునకు రావద్దని కలెక్టర్ కోరారు.

# డప్పు వాయిద్యం చాలా అరుదైన కళ

## • డప్పు వాయిద్యంలో ఏం ఫీల్ పరిశోధన పూర్తి చేసిన అనిల్ కుమార్





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 తెలుగు వెలుగు :**ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, సౌజన్యంతో అనిల్ ఆర్ట్ బీట్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో సూర్యభగవంతరావు డప్పు కళా విన్యాసం ఒక పరిశీలన పుస్తక ఆవిష్కరణ ఆగస్ట్ 23 నాడు అంతర్జాతీయ వేదిక రవీంద్ర భారతి లో ఘనంగా జరిగింది. డప్పు నేర్చుకునే విధానంపై వచ్చిన మొట్టమొదటి పుస్తకం. పుస్తక ఆవిష్కరణకు అతిథులుగా బలగం మూవీ డైరెక్టర్ వేణు, పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం పద్మజా రెడ్డి , సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య బట్టు రమేష్ , జానపద కళల శాఖ పూర్వ శాకాధిపతి ఆచార్య బిట్టు వెంకటేశ్వర్లు , ఆచార్య వెంకటరామయ్య , సంస్కార భారతి రాష్ట్ర సంఘటన మంత్రి జమాల్పూర్ నిరంజన్ పుస్తకాన్ని ఆవిష్కరించి పుస్తకం గురించి మాట్లాడుతూ డప్పు వాయించే వ్యక్తిపై ఎం. ఫీల్ పరిశోధన చేయడమే ఒక ఎత్తు అయితే డప్పు నేర్చుకునే విధానాన్ని వివరించడం మరో ఎత్తు అని ఇందులో రెండు పరిశోధనలు కలిసి ఉన్నాయన్నారు. ఇది చాలా గొప్ప విషయం అంటూ ఆచార్య బట్టు రమేష్ అన్నారు, డప్పు వాయించేటప్పుడు చూస్తే ఎంత కష్టమో అనుకునేదాన్ని నేర్పించేటప్పుడు చాలా సులభమైన రీతిలో నేర్పిస్తూ ఎలా నేర్చుకోవాలో అనే విధానాన్ని కూడా పుస్తకంలో వివరించాడు, నా తర్వాతి సినిమాలో లో డప్పు వాయిద్యానికి సంబంధించిన కొన్ని సన్నివేశాలు ఉన్నాయి అందుకు గాను నేను నా సినిమాలో హీరో అనిల్ కుమార్ తో డప్పు నేర్చుకుంటున్నాము అనీ బలగం మూవీ డైరెక్టర్ వేణు అన్నారు, పద్మ శ్రీ డాక్టర్ పద్మజా రెడ్డి మాట్లాడుతూ అనిల్ కుమార్ తో కలిసి నేను కూడా కాకతీయం అనే ప్రాజెక్ట్ చేస్తున్నాను దాంట్లో అనిల్ కుమార్ డప్పు జతులకు అనిల్ కుమార్ డప్పు జతులు కంపోజ్ చేస్తున్నాము అని అన్నారు అనిల్ కుమార్ ఎం. ఫీల్ పరిశోధనకు సూపర్వైజర్ అయినటువంటి వెంకటరామయ్య మాట్లాడుతూ 120 మంది ఎం ఫీల్ ప్రవేశాలు పొందితే అందరికంటే ముందు అనిల్ పూర్తి చేశాడు అన్నారు.ఎంత కష్టమైనా పరిశోధన అయినా తాను అన్ని చోట్లకు తిరుగుతూ సకాలంలో పూర్తి చేసి పుస్తకం రూపంలో తీసుకొచ్చాడు అంటూ ఆయన కితాబిచ్చారు .అప్పటి కాలంలో డప్పు వాయిద్యం అంటేనే రవీంద్ర భారతి వంటి వేదికలు ఎక్కనివ్వలేదు అలాంటిది ఈరోజు మోత్కూరి అనిల్ కుమార్ డప్పు జతులతో శాస్త్రీయ నృత్యం మరియు మృదంగంతో జుగల్బందీ ప్రోగ్రాం చాలా కొత్తగా ప్రయోగాత్మకంగా చేశారని చాలా అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు అంటూ అందరూ అభినందించారు ఇలాంటి ప్రదర్శనలు ఇంకెన్నో చేయాలి అన్నారు. అది చాలా గొప్ప విషయం అంటూ మాట్లాడారు, జమాల్పూర్ నిరంజన్ మాట్లాడుతూ అనిల్ కుమార్ దేశంలోని వివిధ రాష్ట్రాలలో తిరుగుతూ ఆ రాష్ట్రాల యొక్క సాంప్రదాయాలను తెలుసుకుంటూ ఎం. ఫీల్ పరిశోధనలను త్వరగా పూర్తిచేసి పుస్తకం రూపంలో దాన్ని ముద్రించడం చాలా అభినందనీయం అన్నారు. ఈ పుస్తకం ఎంతో మందికి ఉపయోగపడుతుంది అని చరిత్రలో నిలిచిపోయేదిగా ఉంటుంది అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా వికారాబాద్ జిల్లాకు సంబంధించిన 10 మంది జానపద కళాకారులకు సన్మానం చేయడం జరిగింది. కార్యక్రమంలో రెండు వందల కంటే ఎక్కువ మంది పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ ఏర్పాటు చేసిన డప్పు, కూచిపూడి, మృదంగం జుగల్బందీ అందరిని ఆకర్షితులను చేసింది ఇలాంటి ప్రయోగాలు ఎన్నో చేయాలి అంటూ అందరూ ప్రశంసించారు. చివరగా పుస్తక రచయిత అనిల్ కుమార్ మాట్లాడుతూ డప్పు నేర్చుకునే విధానం అందరికీ అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ పుస్తకం రాయడం జరిగింది అన్నారు. ప్రస్తుతం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో డప్పు వాయిద్యంపై పి ఎచ్ డి చేస్తున్నాను. ఆ గ్రంథంలో ఇంకా వివరంగా అన్ని విషయాలను పొందుపరుస్తాను అంటూ పుస్తక ఆవిష్కరణకు అందరూ వచ్చి విజయవంతం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విద్యుత్ వైర్లు తగలకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నా రామకృష్ణ వీధి సంక్షేమ సంఘం సభ్యులు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** వివేకానంద నగర్ డివిజన్లో రామకృష్ణ వీధిలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి విద్యుత్తు సిబ్బంది తో కలిసి గణేష్ యూత్ కమిటీ సభ్యులతో కాలనీలో సర్వీస్ విద్యుత్తు వైర్లు కిందికి ఉండి తగిలే విధంగా ఉన్నాయి. వాటిని తొలగించి పైకి అమర్చడం జరిగింది. వినాయకుని పండుగను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ వైర్లు కేబుల్ వైర్లు వీలైనంతవరకు విగ్రహానికి తగలకుండా పైకి ఏర్పాటు చేయడం జరుగుచున్నది. విద్యుత్ షాక్ కొట్టకుండా ముందు జాగ్రత్త వలన కాలనీలో వివిధ సర్వీస్ వైర్లు పైకి లాగి ఏర్పాటు చేయుచున్నాము. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పురందరెడ్డి విద్యుత్తు ఏఈ చైతన్య గారు లైన్ ఇన్స్పెక్టర్ దస్తగిరి లైన్మెన్ శ్రీనివాస్ మా యూత్ కమిటీ సభ్యులు సాయి భార్గవ్ అశ్విత్ రిత్విక్ నందు కిషోర్ సాయి జలంధర్ రెడ్డి వెంకటేశ్వరరావు తదితరులు కలిసి వైర్లను పైకి లాగడం జరిగింది వినాయక చవితి పండుగ గురించి ముందు జాగ్రత్తగా లైన్లు సరి చేయడం జరుగుచున్నది కావున కాలనీవాసులు అందరూ అసోసియేషన్ వారికి సహకరించవలసిందిగా అధ్యక్షులు జె పురంధర్ రెడ్డి కోరుచున్నారు.

## జహీరాబాద్‌లో అట్టహాసంగా నగర సంకీర్తన



**జహీరాబాద్,తెలుగు వెలుగు ప్రతినిధి ఆగస్టు 24:**జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నిర్వహించిన 169 వ నగర సంకీర్తన అట్టహాసంగా జరిగింది. స్థానిక శ్రీరామ మందిరంలో ఉదయం 6 గంటలకే శ్రీకృష్ణ భక్తులు చేరుకొని హరేకృష్ణ మహామంత్రాన్ని జపించారు. శ్రీల ప్రభుపాదుల వారి ప్రార్ధనతో శోభాయాత్ర ప్రారంభమై శ్రీరామ్ మొహల్లా, నాగులకట్ట రోడ్డు మీదుగా సాగింది. భగవంతుడి కీర్తనలకు భక్తులునృత్యాలు చేస్తూ భక్తి పారావశ్యంలో మునిగిపోయారు.మృదంగ వాయిద్యాలకు అనుగుణంగా అడుగులు వేస్తూ కృష్ణ భక్తి భావంలో తెలియాడారు. అనంతరం శ్రీరామ మందిరంలో శ్రీరాముడి దివ్య మంగళ రూపాన్ని దర్శిస్తూ ఆలపించిన కీర్తనలు అహుతులను మైమరిపించాయి. సాంప్రదాయ వస్త్రాధారణలో విచ్చేసిన భక్తులకు ఉప్పిట్ టిఫిన్స్, స్వస్తిక్ రెస్టారెంట్ వారు ప్రసాద వితరణ చేశారు. ఈ నెల 31 న వచ్చే ఆదివారం నగర సంకీర్తన కార్యక్రమం శ్రీ మాణిక్ ప్రభు వీధిలోని హనుమాన్ మందిర్ ప్రాంగణంలో జరుగుతుందని నిర్వాహకులు వివరించారు. ఇదిలా ఉండగా జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలోనూ ఆ గ్రామ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో 134 వ పల్లె సంకీర్తన భక్తుల కోలాహలం మధ్య సంబరంగా జరిగింది. గ్రామ ఆంజనేయ స్వామి ఆలయం నుండి శోభయాత్ర ప్రారంభమై గ్రామ పురవీధులను కలియ తిరుగుతూ సంకీర్తన నిర్వహించారు. చిన్నారులు, మహిళలు హరేకృష్ణ మహామంత్రాన్ని జపిస్తూ ఊరేగింపుగా కీర్తనలు జరిపారు. ఇటు జహీరాబాద్ పట్టణం తో పాటు హుగ్గెల్లి గ్రామంలో ప్రతి ఆదివారం ఆధ్యాత్మిక శోభను సంతరించుకోవడం ఆనవాయితీగా జరుగుతూనే ఉంది.

## మర్మ క్షేమలో 87 ఏళ్ల నాటి పాండిత్య వారసత్వం ద్వారా మార్గనిర్దేశం చేయబడినది...టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఆయుర్వేదంలో పాతుకుపోయిన భారతదేశంలోని కాలాతీత వైద్యం పద్ధతులను అనుసరిస్తాయనీ టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు.ఎస్ ఆర్ నగర్ లోని మర్మ క్షేమ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిధిగా సత్యం శ్రీరంగం పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఆదివారం హాస్పిటల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పురాతన వైద్యానికి పుట్టినిల్లు భారత దేశమని, 1939 నుంచే చెన్నై, బెంగుళూరు, కేరళలో ఉందని మరియు హైదరాబాద్ లో ప్రారంభించారని అన్నారు. ధన్వంతరి అందించిన పురాతన సాంప్రదాయ పద్ధతులు ద్వారా వైద్యం అందిస్తున్నారని, అసాధారణమైన వైద్యం వారసత్వాన్ని తీసుకువస్తుంది ఇది 87 సంవత్సరాల సాంప్రదాయ మర్మ-ఆధారిత చికిత్సపై నిర్మించబడింది. మూడు తరాల అంకితభావంతో కూడిన వైద్యుల ద్వారా అందించబడిన ఈ క్లినిక్, మర్మ చికిత్స యొక్క పురాతన శాస్త్రాన్ని ఆధునిక వెల్నెస్ అంతర్దృష్టులతో మిళితం చేసి సమతుల్యత, తేజస్సు మరియు సామరస్యాన్ని పునరుద్ధరించింది అన్నారు. రక్త ప్రసరణను మెరుగుపరచడానికి, లోతుగా స్థిరపడిన ఉద్రిక్తతను విడుదల చేయడానికి శరీరం యొక్క సహజ వైద్యం శక్తులను సక్రియం చేయడానికి కీలక శక్తి బిందువులను (మర్మాస్) ప్రేరేపించడంపై దృష్టి సారించి, ఈ అభయారణ్యం ప్రామాణికమైన, నాన్-ఇన్వాసివ్ మరియు పరివర్తన సంరక్షణ కోరుకునే వారికి ప్రశాంతమైన స్వర్గధామాన్నిఅందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఎండి ఆయుష్ టీవీ హరికృష్ణ , ఎండి సుంబిజ్ సోలుషన్స్ అనంత్, హిందూ జాక్ అధ్యక్షులు కట్టెగుమ్ముల రవీందర్ రెడ్డి, హెడ్ భక్తి వన్ ఛానెల్ జగన్మోహన్, సీఈవో ఎం క్యూఎస్ టెక్నాలజీస్ కొటిన్స్, సీఈవో బ్రైట్ వేస్ట్ టెక్నాలజీస్ తిరుమల రమేష్ బాబు మదమంచి, ఎండి లక్ష్మీపతి ప్రొడక్షన్స్ టి. లక్ష్మీపతి, అన్సెఎంట్ ఇండియన్ టెక్నాలజీ ఎం ఆర్ మదన్ గుప్త, మ్యూజిక్ ప్రొడ్యూసర్ సర్వేశ్వర్ రావు మంద, డి ఎన్ బి అనేస్తేషియా ఇంటెన్సివ్ కేర్ మెడిసిన్ డా. వేంకటశివరాం బోగిరి, డైరెక్టర్ గ్రీన్ ఆర్కిటెక్ ఇండియా లిమిటెడ్ సాయి దర్శన్ మందమంచి, ఏసీబీ ఎస్ ఆర్ నగర్ రాఘవేందర్ రావు, హాస్పిటల్ యాజమాన్యం, పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఆచారాలను సాంప్రదాయాలను ప్రతిబింబించే పండుగనే బోనాలు

### ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి


### కాంసాన్ పల్లి గ్రామంలో ఘనంగా మల్లన్న బోనాలు






తెలంగాణ ఆచారాలను సాంప్రదాయాలను ప్రతిబింబించే పండుగనే బోనాలు అని ఎమ్మెల్సీ నాగర కుంట నవీన్ రెడ్డి అన్నారు. ఫరూక్నగర్ మండలం కంసాన్ పల్లి గ్రామంలో మల్లన్న బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై మల్లన్న స్వామి ప్రత్యేక పూజ కార్యక్రమంలో మరియు మల్లన్న స్వామి బోనాల ఉత్సవాల ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కంది యాదయ్య గౌడ్, ఎల్లికట్ల కంటెస్టెడ్ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు తోట్ల బాలరాజ్,జయంత్ రెడ్డి,భీమారం రాఘవేందర్ గౌడ్,మహేష్,లింగం, కాకరజాల మల్లేష్, దినేష్, అన్వారీ రాజు,, బైండ్ల శివకుమార్, రామకృష్ణారెడ్డి,అవ జంగయ్య, వద్దే కృష్ణయ్య,కంది నరసింహులు గౌడ్,ప్రవీణ్ కుమార్ గొల్ల వెంకటయ్య %దీ%.శివ ,హన్మంతు, మైనొద్దీన్ నర్సిములు గౌడ్,మల్లేష్ గౌడ్,అవా క్రిష్ణ,వద్దే యాదయ్య,చెన్నయ్య గౌడ్,కాకర్జల రమేష్,గణేష్ గౌడ్ సత్యం,శివకృష్ణ,మిద్దె క్రిష్ణ,మహేష్ గౌడ్,గొడుగు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టను అడ్డుకున్నారని మాజీ ఎమ్మెల్యే విమర్శ




**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):**అనపర్తి శివారు కొత్తూరు లో నిర్మించిన ఆలయంలో విగ్రహ ప్రతిష్ట జరగకుండా అనపర్తి బిజెపి ఎమ్మెల్యే అడ్డుకున్నారని నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి విమర్శించారు.ఆదివారం మాజీ ఎమ్మెల్యే "సత్తి"మాట్లాడుతూ కుతుకులూరు ఆలయ నిధులు,రూ.73 లక్షల వడ్డీ పై పలు ఆరోపణలు.గతంలో ఎన్నడూ లేని విధంగా ఆలయాల కమిటీల ఆర్థిక వ్యవహారాల్లో కూడా ఎమ్మెల్యే జోక్యం చేసుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి విమర్శించారు.

## జానపద పాట పాడిన ఎమ్మెల్యే జారె




**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ జానపద పాట పాడి ఆకట్టుకున్నారు. హైదరాబాద్‌లో బిగ్ టివి ఆధ్వర్యంలో నిర్వహించిన కళాకారుల జానపద గీతాల వేడకకు హాజరైన ఎమ్మెల్యే జారె తనద్కెన శ్కెలిలో చక్కని జానపద పాట పాడారు.

## వివాహిత అనుమానస్పద మృతి



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** అశ్వారావుపేట వివాహిత అనుమానస్పద స్థితిలో మృతిచెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఎస్ఐ యయాతి రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అశ్వారా వుపేట పట్టణంలోని రామాలయం వీధి కోనేటిబజార్‌లో నివాసం ఉంటున్న పూల లక్ష్మిప్రసన్న(33) ఇంట్లో పనిచేస్తుండగా జారిపడి నుదుటికి గాయపడి రక్తగాయా లు కావడంతో వెంటనే రాజమండ్రి కిమ్స్ హాస్పిటల్ తీసుకువెళు న్నానని భర్త నరేష్‌బాబు మృతురాలి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చాడు. అక్కడకు వెళ్ళిన మృతురాలి తల్లిదండ్రు లు ఒంటిపై మానిన గాయాలు గమనించారు. చికిత్స పొందు తూ లక్ష్మిప్రస న్న మృతిచెందగా తన కూతురు మృతిపై భర్త నరేష్‌బాబు అతని బంధువులపై అనమానం ఉందని తల్లి దండ్రులు పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు. పోలీస్‌లు భర్త నరేష్ బాబు, అతని బంధువులు మరో ముగ్గురిపై కేసు నమోదు చేశారు.

# రైల్వే కోడూరులో వైసీపీకి భారీ షాక్ - టిడిపికి బలపాటు





**• వైసిపి నుండి టిడిపిలో చేరిక**

**రైల్వే కోడూరు ఆగస్టు 24:-** రైల్వే కోడూరు నియోజకవర్గం బొజ్జువారిపల్లె పంచాయతీ పరిధిలోని దాదివాళ్లపల్లె గ్రామం, వడ్డీ పల్లె, హరిజనవాడ గ్రామాలలో వైసీపీకి కంచుకోటగా ఉంటూ కరుడుగట్టిన వైసిపి నాయకులుగా పేరు తెచ్చుకున్న గ్రామంలోని నాయకులు ఆదివారం ఉదయం అదే పార్టీకి చెందిన నందలూరు సుబ్రహ్మణ్యం రెడ్డి అలియాస్ చిట్టి ఏర్పాటు చేసిన సభా నిర్వహణలో రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో పెద్ద ఎత్తున చేరికలు చోటుచేసుకున్నాయి. గత ఇరవై సంవత్సరాలుగా కరుడుగట్టిన కాంగ్రెస్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలకు మద్దతుగా చలామణి అవుతూ రాజకీయ రంగంలో చురుకుగా ఉన్న గ్రామ ప్రజలు ఈసారి మాత్రం, మార్గం మలుపు తిరిగారు. గ్రామంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో దాదివాళ్లపల్లె గ్రామానికి చెందిన సుమారు 200 కుటుంబాలు రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువా వేసుకొని తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ ,రైల్వే కోడూరు ప్రజలు వైసీపీ పాలనతో విసిగి పోయారు. అభివృద్ధి, సంక్షేమం, గ్రామీణ సమస్యల పరిష్కారం అన్నీ నిలిచిపోయాయి. ఈ నియోజకవర్గం మొత్తంలో తెలుగుదేశం పార్టీ పట్ల విశ్వాసం పెరుగుతోంది. దాదివాళ్లపల్లె గ్రామ ప్రజలు నేడు టిడిపి కండువా వేసుకోవడం ద్వారా ప్రజల్లో మార్పు కోరుకునే ఆకాంక్ష మరింత బలపడిందని ఆయన అన్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ,ఇన్నేళ్లుగా వైసీపీకి మద్దతుగా నిలిచినా ఎలాంటి అభివృద్ధి కనిపించలేదు. గ్రామంలో ప్రాథమిక సౌకర్యాలు, ఉపాధి అవకాశాలు, సంక్షేమ పథకాలు సక్రమంగా అందలేదు. కానీ ఇప్పుడు తెలుగుదేశం పార్టీ తప్ప ఇంకో మార్గం లేదని భావించి మేమంతా ఏకగ్రీవంగా టిడిపి జెండా కింద నిలుస్తున్నాం అని పేర్కొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు పెద్ద ఎత్తున గ్రామస్తుల చేరికతో పార్టీ బలోపేతం అవుతుందని, రాబోయే ఎన్నికల్లో రైల్వే కోడూరులో తెలుగుదేశం పార్టీ జయప్రదం అవుతుందని రూపానంద రెడ్డి నమ్మకమన్నారు. ఈ చేరికలతో టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. దాదివాళ్లపల్లె గ్రామం టిడిపి ఆధిపత్యానికి కంచుకోటగా మారుతుందని స్థానిక నేతలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. అనంతరం ముక్కారూపానంద రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఒకటవ తారీఖునే వృద్ధాప్య పెన్షన్, తల్లికి వందనం, ఉచిత బస్సు సౌకర్యం ఎన్టీఆర్ రైతు భరోసా వంటి మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ఈ సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చూసి ప్రజలు తెలుగుదేశం పార్టీలో చేరడానికి ముందుకు వస్తున్నారని ఆయన తెలిపారు. తను గడపగడప కార్యక్రమానికి వెళుతున్నప్పుడు గ్రామాలలో ఎంతో మంది పేదలు ఉన్నారని వారందరి పిల్లలు బాగా చదువుకోవాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తల్లికి వందనం కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఎందుకంటే ప్రజలు బాగుంటే, ఊరు బాగుంటుంది. ఊరు బాగుంటే, రాష్ట్రం బాగుంటుంది. రాష్ట్రం బాగుంటే దేశం బాగుంటుంది అని ఉద్దేశంతో చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా సీఎం రిలీఫ్ ఫండ్ అందించడంలో రైల్వే కోడూరు నియోజకవర్గం రాష్ట్రంలోనే ముందుందని ఆయన పేర్కొన్నారు. ఎన్డీఏ గవర్నమెంట్ వచ్చిన తర్వాత ఇప్పటివరకు రైల్వేకోడూరు నియోజకవర్గంలో 60 నుండి 70 కోట్ల రూపాయల వరకు పనులు చేయడం జరిగిందని ఇంకా 22 కోట్ల రూపాయల వరకు వర్కులు ప్రారంభం అవుతాయని తెలిపారు. ఇంకా 40 కోట్ల రూపాయల పనుల కొరకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు నివేదిక ఇవ్వడం జరిగిందని తెలిపారు. రైల్వే కోడూరు డ్రైనేజీ వ్యవస్థ మరమ్మత్తుల కొరకు 13 కోట్ల రూపాయలను ఎస్టిమేషన్ వేసి ఇవ్వడం జరిగిందని అది విడుదలైన మరుసటి రోజు నుండి పనులు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మొదటి అభివృద్ధి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆయన భరోసా ఇవ్వడం జరిగింది. రైల్వే కోడూరు నియోజకవర్గం అభివృద్ధి కొరకు తను శాయ శక్తుల కష్టపడతానని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో 70% మంది పైగా టిడిపి శ్రేణులే ఉంటారని రైల్వేకోడూరు నియోజకవర్గంలో మరి ఏ ఇతర పార్టీ గెలవదని 30 సంవత్సరాల పాటు కూటమి ప్రభుత్వం మాత్రమే గెలుస్తుందని ఆయన జోష్యయం చెప్పారు. కడప రేణిగుంట రోడ్డు గుంతల మయమై అస్తవ్యస్తంగా ఉందని దీనిపై రాష్ట్ర మంత్రి నితిన్ ఘట్కారికి తెలపడం జరిగిందని ఆయన సానుకూలంగా స్పందించి 90 కోట్ల రూపాయలు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. రానున్న 10, 15 రోజులలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. అలాగే నేషనల్ హైవే కూడ మూడు నాలుగు సంవత్సరాలలో పూర్తి చేస్తామని కేంద్ర మంత్రి నితిన్ ఘట్కారి తెలిపినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యులు నందలూరు శ్రీనివాస్ రెడ్డి, చిన్న పూల జయరాం రెడ్డి, నందలూరు సుబ్రహ్మణ్యం రెడ్డి, జోగి పట్టాభిరెడ్డి, సింగమాల వెంకటరెడ్డి, మరియు బొజ్జవారిపల్లె హరిజనవాడ గ్రామాల నుండి భారీ సంఖ్యలో టిడిపి కార్యకర్తలు, నాయకులు, పార్టీ శ్రేణులు,మహిళలు పాల్గొన్నారు.

## ప్రజలకు రుచికరమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

**• భగారబువ్వ కోడికూర రెస్టారెంట్ ప్రారంభోత్సవం • ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఉప్పరిగడ్డ మాజీ సర్పంచ్ చందు నాయక్**




**షాద్ నగర్, ఆగస్టు 24:** వ్యాపార రంగంలో పోటీ తత్వం తప్పనిసరిగా ఉంటుందని ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించడంలో పోటీ పడాలని తెలంగాణ భగారబువ్వ కోడికూర రెస్టారెంట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఉప్పరిగడ్డ మాజీ సర్పంచ్ చందు నాయక్ అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని మహబూబ్ నగర్ రోడ్డు లో ఎస్బిఐ బ్యాంక్ పక్కన సుజిత్ రెడ్డి సుకుమార్ రెడ్డి,వినీత్ రెడ్డి,వరుణ్ రెడ్డి లు కలిసి నూతనంగా ఏర్పాటుచేసిన తెలంగాణ భగార బువ్వ కోడికూర రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చందు నాయక్ మాట్లాడుతూ రెస్టారెంట్ యాజమాన్యం ఎంచుకున్న తెలంగాణ భగార బువ్వ కోడికూర అనే పేరు భోజన ప్రియులను ఆకర్షించే విధంగా ఉందని దానికి అనుగుణంగా భోజన ప్రియులకు నాణ్యమైన రుచికరమైన ఆహారము అందించి విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

# విజయవంతంగా 59వ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి మెగా ఉచిత వైద్య శిబిరం..


**• పేదల సంక్షేమం కోసమే కార్పొరేట్ స్థాయి వైద్య సేవ అందిస్తున్నాం • జన్మనిచ్చిన ఊరికి సేవ చేయాలన్నదే తన తండ్రి పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి లక్ష్యం • 1200 మంది రోగులకుఉచితంగా మందులు పంపిణీ • గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావల్ రెడ్డి**











**నంద్యాల, ఆగస్టు 24:** పేదల కోసమే కార్పొరేట్ స్థాయి లో ప్రతి నెల చివరి ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి అన్నారు. పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చారిటబుల్ సొసైటి ఆధ్వర్యంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రజా వైద్యశాలలో నిర్వహించిన 59వ మెగా వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. కోవెలకుంట్ల తాలూకా సంజామల మండలం మంగపల్లె గ్రామంలో గురు రాఘవేంద్ర విద్యా సంస్థల అధినేత డాక్టర్ పి దస్తగిరి రెడ్డి పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరాన్ని శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్యాన్ని అందించేందుకే పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతినెల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. తన తల్లిదండ్రుల నుండి తనకు వచ్చిన 10 ఎకరాల పొలాన్ని పేదల కోసమే కేటాయించి కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జన్మనిచ్చిన ఊరికి సేవ చేయాలన్నదే తన తండ్రి పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి లక్ష్యమని చెప్పారు. ఇందులో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి నిర్మించి మెగా వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నారని అన్నారు. ప్రతినెల చివరి ఆదివారం రోజున పేదలకు వైద్య శిబిరంతో పాటు ఉచితంగా మందులు అందిస్తూ, తనకు జన్మ ఇచ్చిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడమేనని తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో పాల్గొనే ప్రతి ఒక్కరికి తమ సొంత ఖర్చులతో ఉచితంగా భోజన వసతిని కల్పిస్తూ, కోవెలకుంట్ల , బనగానపల్లె, జమ్మలమడుగు పరిసర ప్రాంత ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నారని ఆయన చేస్తున్న సేవలే తమకు శ్రీరామరక్ష అన్నారు. 59వ మెగా వైద్య శిబిరంలో 1200 మంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు డైరెక్టర్ షేక్షావలి రెడ్డి వెల్లడించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గుండె జబ్బులు, బిపి, షుగరు , మోకాళ్ళ నొప్పులు, కంటివ్యాదులు, ఊపిరితిత్తుల వ్యాధులు, స్త్రీలకు సంబందించిన వ్యాదులు, చెవి , ముక్కు , గొంతుకు సంబందించిన జబ్బులకు , దంతవ్యాదులు, చర్మవ్యా దులకు వైద్యసేవలు చేసి మందులను ఇస్తున్నామని తెలియజేశారు. కోవెలకుంట్ల, బనగానపల్లె,,జమ్మలమడుగు పరిసర ప్రాంతం ప్రజలందరూ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేసుకున్నారు.

## ఫోన్ కొట్టు కింది మొక్కలు పట్టు

**• పంపిణీకి సిద్ధంగా ఉన్న మామిడి, షో, మందరం,గన్నేరు, నేరేడు,కానుగ మొక్కలు... • హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు....దైద వెంకన్న...**



**మహబూబాబాద్ ఆగస్టు 24:** మహబూబాబాద్ జిల్లా కేంద్రం, పాత కలెక్టర్ ఆఫీస్ రోడ్డు, ఇందిరా నగర్ కాలనీ చెందిన దైద వెంకన్న మాట్లాడుతూ రాబోయే భావితరాల కోసం నిరంతరం పర్యావరణ పరిరక్షణ కోసం వివిధ నర్సరీల నుంచి మొక్కలు సేకరించి నేనే ఎక్కించుకొని నేనే దించుకొని మా ఇంటి వద్ద డంపింగ్ చేసుకొని మీకు ఇవ్వడం కోసం కృషి చేస్తున్నాను. అంతరించి పోతున్న జీవవైవిధ్యాన్ని కాపాడుకోవడం కోసం ఎన్ని ఎండ్లగా నా శ్రమ. నా టైమ్ ఇలా ఎంత చెప్పిన తక్కువే అయినప్పటికీ నా వంతు కృషి చేస్తున్నాను. మీ భాద్యతగా నా వద్ద మొక్కలు తీసుకొని మీ వంతు కూడా కృషి చేస్తారని కోరుకుంటున్నాను. మీ ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న 8106072005..

## మానవత్వం చూపిన మన అందే బాబయ్య


**- జైపాల్ రెడ్డికి 15 వేలు ఆర్థిక సాయం చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య**



**షాద్ నగర్, ఆగస్టు 24:** జడ్చర్లకు చెందిన జైపాల్ రెడ్డి అనే వ్యక్తి కాంకెన్ వాటర్ ప్యూరిఫైయర్ లో పనిచేస్తూ, మిషిన్లు తీసుకొని ట్రైన్ ఎక్కుతుండగా కాలి జారి సందులో పడిపోయాడు. ఈ ప్రమాదంలో అతని రెండు కాళ్లు విరిగిపో యాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య చలించి పోయి, జైపాల్ రెడ్డికి తన వంతు సహాయంగా ?15,000 ఆర్థిక సాయం అందజేశారు..

# నేడు జిల్లాలో డిజిటల్ రేషన్ కార్డులు పంపిణీ: జెసి చిన్న రాముడు

**జిల్లాలో 5 లక్షల 57 వేల 710 డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీకి సిద్ధం**




**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి, రాజమహేంద్రవరం):** తూ.గో.జిల్లాలో డిజిటల్ రేషన్ కార్డులు అందజేసే కార్యక్రమంలో రాష్ట్ర పర్యటన, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ సోమవారం నిడదవోలులోని జిల్లా స్థాయి కార్యక్రమంలో పాల్గొంటారని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు ఒక ప్రకటన లో తెలిపారు. ఆదివారం ఆ ప్రకటనలో ప్రతి మండలంలో స్థానిక ప్రతినిధుల సమక్షంలో డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. డిజిటల్ రేషన్ కార్డులు అందజేసే కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కుటుంబాలకు ప్రజా సంక్షేమం మరింతగా పెరుగుతుందని జెసి చిన రాముడు పేర్కొన్నారు. సోమవారం ఉదయం నిడదవోలు రైస్ మిల్లు అసోసియేషన్ హాల్లో డిజిటల్ రేషన్ కార్డులు అందజేసే కార్యక్రమం ప్రారంభమవుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న స్థానిక శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 5,57,710 డిజిటల్ రేషన్ కార్డులు అందించనున్నట్లు పేర్కొన్నారు. మండలాల వారీగా డిజిటల్ రేషన్ కార్డులు పంపిణీ వివరాలు అనపర్తి 22,285 ,రంగంపేట 19,606, బిక్కవోలు 22,309,రాజమహేంద్రవరం అర్బన్ 82,322, కొవ్వూరు 32,999, రాజమహేంద్రవరం రూరల్ 50,175, చాగల్లు 20,910, కడియం 28,666, తాళ్లపూడి 16,667 ,రాజానగరం 36,131 , గోపాలపురం 20,790, సీతానగరం 23,805 , నల్లజర్ల 27,289 , కోరుకొండ 25,165 , దేవరపల్లె 25,165 , గోకవరం 22,400 , నిడదవోలు 34,192 , ఉండ్రాజవరం 23,872, పెరవలి 22,962 పంపిణీ కి (నూరు శాతం) డిజిటల్ రేషన్ కార్డులు సిద్ధం చేసినట్లు జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు తెలిపారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

సోమవారం,
25 ఆగస్టు 2025



# మేడిపల్లి హత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి




**మేడిపల్లి :**హత్య కేసులో సంచలన విషయాలు బయటకు వచ్చాయి. స్వాతిని చంపేందుకే వికారాబాద్ నుంచి హైదరాబాద్ తీసుకొచ్చానని మహేందర్ రెడ్డి పోలీసుల విచారణలో వెల్లడించాడు. రెండు నెలల క్రితమే హైదరాబాద్ షిఫ్ట్ అయ్యామని తెలిపాడు. ప్రేమించి పెళ్లి చేసుకున్నప్పటికీ మహేందర్ కు భార్యపై విపరీతమైన అనుమానం ఉండేది. స్వాతి గర్భవతి అయినప్పటి నుంచి ఈ అనుమానం మరింత పెరిగింది. ఈ నేపథ్యంలోనే స్వాతిని అత్యంత కిరాతకంగా నరికి చంపానని మహేందర్ అంగీకరించాడు.ఇంటి ఓనర్స్ లేని సమయం చూసి భార్య హత్యకు ప్లాన్ చేశాడు. అనుకున్న ప్రకారం స్వాతిని చంపేసి శరీర భాగాలని రంపంతో ముక్కలుగా ముక్కలుగా కోశాడని పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన ప్రకారం, కాళ్లు, చేతులు, తల భాగాలను కవర్లలో ప్యాక్ చేసి తీసుకెళ్లి మూసిలో పడవేశాడు. పొట్ట భాగాన్ని మాత్రం కట్ చేయకుండా ఇంట్లోనే ఉంచాడు. దీంతో ఇంటి నుంచి తీవ్రమైన దుర్వాసన రాసాగింది. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమందించారు.

# వీరిది ప్రభుత్వ హత్యే తిమ్మాపూర్ డెంగ్యూ మరణాలపై హరీష్ రావు ఫైర్

**సిద్దిపేట జిల్లా, తిమ్మాపూర్:** సిద్దిపేట జిల్లా జగదేవ్ పూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో డెంగ్యూ జర్వంతో చనిపోయిన మహేష్ (35), శ్రవణ్ కుమార్ (15) అనే యువకుల కుటుంబాలను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తిమ్మాపూర్ గ్రామంలో 40 నుండి 50 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో వైరల్ ఫీవర్ చికిత్స కోసం వెళ్లినా ప్రయోజనం లేక.. గ్రామ ప్రజలు ప్రైవేటు వైద్యం కోసం అప్పుల పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో స్పెషల్ డ్రైవ్ పెట్టామని.. ఇప్పుడు మాత్రం ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పోయిందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ్యం లోపించి గ్రామాలన్నీ పడకేశాయని.. తిమ్మాపూర్‌లో ఇద్దరు యువకులు డెంగ్యూతో మృత్యువాత పడటానికి రేవంత్ సర్కార్ నిర్లక్ష్యమే కారణమని ఫైర్ అయ్యారు.ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే..ఓ పక్క పారిశుద్ధ్య సమస్యల కారణంగా ప్రజలు డెంగ్యూతో మంచాలెక్కుతున్నారు.



తిమ్మాపూర్‌లో ఇద్దరు యువకులు చికిత్స దొరక్క అన్యాయంగా చనిపోయారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే. మరో పక్క గ్రామపంచాయితీల్లో నిధుల్లేక సెక్రటరీలు సొంత డబ్బులు ఖర్చు పెట్టి అప్పుల పాలయ్యారు. సమ్మె నోటీసులు ఇచ్చినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొద్దు నిద్రపోతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు.తిట్టుడు బంద్ జేసి.. పాలన చెయ్..అసలు మీరేం పాలన చేస్తున్నారు.. ఎంత సేపు ప్రతిపక్ష నాయకులపై పడి ఏడవడం.. కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీని ఇబ్బంది పెట్టడం తప్ప అని.. రేవంత్ సర్కార్ పై సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో బార్లలో మందులు ఫుల్ అని.. ఆస్పత్రుల్లో మందుల్ నిల్ అని మండిపడ్డారు. ఎంతసేపూ వైన్స్, బార్లు పెడతా అంటుంటారే తప్ప ఒక బస్తా యూరియా మాత్రం ఇవ్వలేకపోతున్నారని విమర్శించారు. కేసీఆర్ హయాం లో ఊర్లకు యూరియా లారీలు వచ్చాయి. 26 వేల మెట్రిక్ టన్నుల యూరియా గజ్వేల్ రేక్ పాయింట్లో పెట్టాం. కానీ, రేవంత్ హయాంలో ఒక్క యూరియా బస్తా దొరికితే లాటరీ దొరికిన పరిస్థితి. ఇకనైనా సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో కూర్చుని నీతులు చెప్పడం మానుకోవాలి. తిట్టుడు బంద్ జేసి పాలనపై దృష్టి పెట్టాలని హరీష్ రావు హితవు పలికారు.

# పాలమూరు జిల్లా బిడ్డ జాతీయ నేతగా ఎదగడం గర్వకారణం

**హైదరాబాద్, ఆగస్టు 24:** ఎక్కడ రాజీ పడని సిద్ధాంతాలతో రాజకీయాల్లో ఎదిగిన నేత సురవరం సుధాకర్ రెడ్డి అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఆదివారం హిమయత్ నగర్‌లోని సీపీఐ కార్యాలయం ముఖ్దుం భవన్‌లో సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయానికి సీఎం రేవంత్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పేదలు, బహుజనుల కోసం పోరాడిన నేత సురవరం సుధాకర్ రెడ్డి అని పేర్కొన్నారు.విద్యార్థి నేత నుంచి జాతీయ స్థాయి నేతగా ఆయన ఎదిగిన తీరును ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. పాలమూరు జిల్లా బిడ్డ జాతీయ నేతగా ఎదగడం గర్వకారణమన్నారు. అధికారం ఉన్నా.. లేకున్నా ఆయన ఎప్పుడూ తన సిద్ధాంతాలను వీడలేదని చెప్పారు. పలువురు మంత్రులు, వివిధ పార్టీల ఎమ్మెల్యేలతోపాటు వామపక్ష నేతలు.. సురవరం సుధాకర్ రెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.సురవరంకు ఘనంగా కేటీఆర్ నివాళి..సీపీఐ సీనియర్ నేత, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి లేని లోటు పూడ్చ లేనిదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు తన




ప్రగాఢ సానుభూతి తెలిపారు. సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి.. ఆయనకు ఘనంగా కేటీఆర్ నివాళులర్పించారు. అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. ఎన్నో విప్లవ ఉద్యమాలు, ప్రజా ఉద్యమాలతోపాటు తెలంగాణ ఉద్యమంలో ఆయన కీలక పాత్ర వహించడం ద్వారా తనకుంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని వివరించారు.పెద్దలు సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి ఉద్యమాల నుంచి రాష్ట్ర స్థాయికి.. అక్కడి నుంచి జాతీయ స్థాయి వరకు ఆయన ఎదిగారని గుర్తు చేశారు. ఆయన మరణం.. తమకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని చెప్పారు. ప్రజా సమస్యల పట్ల ఆయన క్రియాశీలకంగా పని చేశారంటూ ఆయన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఒక ప్రత్యేక గుర్తింపు ఇక తెలంగాణ ఉద్యమం సమయంలో జాతీయ స్థాయిలో సురవరం గారితో తనకు కలిసి పనిచేసే అవకాశం కలిగిందని తెలిపారు. సురవరం సుధాకర్ రెడ్డికి నివాళులు అర్పించిన వారిలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్‌తోపాటు మాజీ ఎంపీ వినోద్ కుమార్, ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ఓఆర్ఆర్ పరిధిలో పెరగనున్న భూముల ధరలు



**హైదరాబాద్ :**ఔటర్ రింగు రోడ్డు లోపలి, వెలుపలి ప్రాంతాల్లో భూముల ధరలు పెరగనున్నాయి. ఈ మేరకు రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువను సవరించేందుకు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కసరత్తు చేస్తోంది. ఇటీవల జీహెచ్ఎంసీ 20 పురపాలక సంఘాలు, 7 నగరపాలక సంస్థల పరిధిలో ఉన్న భూముల మార్కెట్ విలువ సవరణపై జిల్లా అదనపు కలెక్టర్ నేతృత్వంలోని కమిటీలు సమావేశమయ్యాయి. ఈ కమిటీలు ప్రధాన రహదారులు, వాణిజ్య ప్రాంతాల్లో ప్రస్తుతం ఉన్న ధరలను, వాటిని సవరించే అవకాశాలను చర్చించి, ప్రభుత్వానికి సిఫార్సులు పంపాయి.ముఖ్యమంత్రి స్థాయిలో కూడా ఈ విషయంపై ఇప్పటికే చర్చ జరిగింది. రాబోయే మంత్రి మండలి సమావేశంలో ఈ సవరణకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. మంత్రివర్గం ఆమోదం తెలిపితే.. ఈ సవరించిన ధరలపై ప్రజల అభిప్రాయాలను కోరేందుకు రిజిస్ట్రేషన్ల శాఖ తన వెబ్‌సైట్‌లో వాటిని అందుబాటులో ఉంచుతుంది. ప్రజాభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుందని రిజిస్ట్రేషన్ల శాఖ వర్గాలు తెలిపాయి. ఈ మార్కెట్ విలువ సవరణ ముఖ్యంగా రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడానికి, రియల్ ఎస్టేట్ లావాదేవీలలో పారదర్శకతను పెంచడానికి ఉద్దేశించినదని అధికారులు తెలిపారు. సవరించిన ధరలు అమల్లోకి వస్తే, ఇళ్లు, భూముల కొనుగోలుదారులకు రిజిస్ట్రేషన్ ఖర్చు పెరిగే అవకాశం ఉంది.

# కిషన్‌రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారు మంత్రి తుమ్మల ఫైర్



**హైదరాబాద్, ఆగస్టు24:** యూరియా పక్కదారి పట్టిందనే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలను తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తీవ్రంగా ఖండించారు. వాస్తవాలు పక్కదారి పట్టేలా కిషన్ రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయని ధ్వజమెత్తారు. ఆదివారం తెలంగాణ సచివాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మీడియాతో మాట్లాడారు. 11ఏళ్లుగా లేని యూరియా కొరత ఇప్పుడు ఎందుకు వచ్చిందో కిషన్ రెడ్డికి తెలియదా? అని ప్రశ్నల వర్షం కురిపించారు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు.యూరియా సరఫరాలో జియో పాలిటిక్స్, రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఎర్ర సముద్రంలో నౌకాయనం నిలవడంతో యూరియా ఇంపోర్ట్ ఆగిపోయిందని చెప్పుకొచ్చారు. కిషన్ రెడ్డి డిమాండ్‌కు తగ్గ స్థాయిలో సరఫరా లేదని చెబుతూనే మరోపక్క యూరియా పక్కదారి పడుతోందని ఆరోపణలు చేయడం వారి ద్వంద వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. యూరియా దిగుమతులు లేక దేశీయంగా ఉత్పత్తి డిమాండ్‌కు తగ్గ స్థాయిలో లేక నెలకొన్న కొరతపై వాస్తవాలు దాచిపెడుతున్నారని ఫైర్ అయ్యారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో యూరియా కొరత నెలకొంటే రాష్ట్ర ప్రభుత్వంపై బురద జల్లడం కిషన్ రెడ్డి స్థాయికి తగదని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ నేతల బ్లాక్‌మెయిల్ దందాల కోసమే హైడ్రా పనిచేస్తుంది కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్:** హైడ్రా అరాచకాలతో హైదరాబాద్ నగర వృద్ధి అతలాకుతలమైందని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్‌లో సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి అక్రమంగా కట్టిన ఇంటిని కూల్చే దమ్ము హైడ్రాకు ఉందా అని ప్రశ్నించారు. పేదల ఇళ్లు కూలగొడుతున్న హైడ్రా, పెద్దల జోలికి మాత్రం వెళ్లడం లేదని మండిపడ్డారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కూకట్‌పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ హైడ్రా తన ఇల్లు కూల్చివేస్తుందన్న భయంతో ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతల బ్లాక్‌మెయిల్ దందాల కోసమే హైడ్రా పని చేస్తుందని ఆరోపించారు. పేదవాళ్ల కడుపు కొట్టడం, బిల్డర్లను బెదిరించడం, ఆర్ఆర్ టాక్స్ పేరుతో వసూళ్లు చేస్తున్నారని ప్రధానమంత్రి స్వయంగా చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు.బీఆర్ఎస్ పదేళ్ల పాలన వర్సెస్ కాంగ్రెస్ 20 నెలల పాలనబీఆర్ఎస్ పదేళ్ల కాలంలో ఎన్నడూ రియల్ ఎస్టేట్‌లో నాయకులు వేలు పెట్టలేదని, కబ్జాలు, గూండాగిరి చేయలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. కానీ 20 నెలల్లోనే హైడ్రా పేరుతో కాంగ్రెస్ నాయకులు అరాచకం సృష్టించారని దుయ్యబట్టారు. కోర్టు ఆర్డర్ ఉన్నా కూడా పట్టించుకోకుండా పేదల ఇళ్లు



కూల్చివేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్లలో రెండు లక్షల 85 వేల కోట్ల అప్పు చేస్తే, రేవంత్ రెడ్డి 20 నెలల్లోనే రెండు లక్షల 20 వేల కోట్ల అప్పు చేశారని విమర్శించారు. కేసీఆర్ ఆ అప్పుతో హైదరాబాద్‌లో 42 ఫ్లైఓవర్లు, అత్యాధునిక ఆసుపత్రులు, మురుగునీటి శుద్ధి కేంద్రాలు కట్టారని, కానీ రేవంత్ ఒక్క కొత్త బ్రిడ్జి కానీ, మోరీ కానీ కట్టిండా అని ప్రశ్నించారు. కేసీఆర్ 70 లక్షల మంది రైతు ఖాతాల్లో 70 వేల కోట్లు వేస్తే, రెండు లక్షల కోట్ల అప్పు చేసిన రేవంత్ ఏం చేశారని నిలదీశారు. 200 ఉన్న పెన్షన్‌ను కేసీఆర్ ప్రభుత్వం 2000 చేస్తే, రేవంత్ ఏం చేసిండని అడిగారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్ల కాలంలో ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోయిందని కేటీఆర్ అన్నారు. 2014లో గ్రేటర్ హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు కేవలం ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే ఉండేవారని గుర్తు చేశారు. కేసీఆర్ సీఎం అయిన ఆరు నెలల్లోనే తీవ్ర విద్యుత్ సమస్యను పూర్తిగా పరిష్కరించి, ఇళ్లలో, షాపుల్లో కనిపించే ఇన్వర్టర్లు, జనరేటర్లను కనిపించకుండా చేశారని చెప్పారు. హైదరాబాద్‌ను కులం, మతం, ప్రాంతం పేరు మీద రాజకీయాలు చేయకుండా, అన్నదమ్ములుగా ఏ పంచాయతీ లేకుండా బ్రహ్మాండంగా అభివృద్ధి చేసి చూపించామని అన్నారు. హిందూ ఆడబిడ్డలకు దసరా కానుకలు, ముస్లిం పేదలకు రంజాన్ తోఫాలు, క్రైస్తవులకు క్రిస్మస్ గిఫ్టులు ఇచ్చి పండుగలకు ప్రాధాన్యతనిచ్చినట్టు తెలిపారు. తెలంగాణకు గుండెకాయగా హైదరాబాద్‌ను కేసీఆర్ మార్చారని, అందుకే 2023లో ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా కాంగ్రెస్‌కు రాకుండా, మొత్తం గులాబీ జెండాకే నగర ప్రజలు ఓట్లు వేశారని అన్నారు.

# రెండు వారాలుగా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అయినా దొరకని యూరియా




**చేగుంట, ఆగస్టు 24 :** పంటలకు సకాలంలో ఎరువులు అందివ్వాలన్న రైతన్న ఆశలు అడియాసలే అవుతున్నాయి. మెదక్ జిల్లా చేగుంట మండలంలో గత కొన్ని రోజులుగా యూరియా దొరకక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గత రెండు వారాలుగా యూరియా కోసం వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఉదయాన్నేఆగ్రోస్ సేవా కేంద్రాలు, ప్రాథమిక పరపతి సంఘాలు, ఎరువుల దుకాణాల వద్ద యూరియా కోసం పెద్ద ఎత్తున క్యూలైన్‌లో నిలబడ్డ ఎరువులు దొరకడం లేదు. ఒక ఎరువుల కేంద్రానికి 200 నుంచి 250 బస్తాలు వస్తే ఆరు, ఏడు వందల మంది వేచి చూసినా ఫలితం లేదు. ఆధార్, పట్టా పాస్ బుక్‌కు యూరియా సంచి ఇస్తున్నారు.యూరియా కోసం ఐదు నుంచి ఆరు వందల మంది రైతులు వస్తే 200 మంది రైతులకు కూడా యూరియా బస్తాలు దొరకడం లేదు. ఎరువులు దుకాణాల వద్ద పోలీసుల పహారాలో ఎరువుల బస్తాలను పంపిణీ చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రైతులకు కావలసిన యూరియా బస్తాలను అందుబాటులో ఉంచాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# త్వరలో ఆ పని కూడా చేయబోతున్నాం హైడ్రా కమిషనర్ కీలక కామెంట్స్

**హైదరాబాద్:** నగరంలోని చెరువుల వద్ద ఉన్న బోరు బావుల నీటిలో పాదరసం, కాడ్మియం వంటి హానికర రసాయనాలు ఉన్నాయని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కలుషిత నీటితో పండిస్తున్న ఆహార ధాన్యాలలో క్యాన్సర్ కారకాలు ఉన్నాయని జాతీయ పోషకాహార సంస్థ గుర్తించిందని ఆయన తెలిపారు. శనివారం బషీర్‌బాగ్‌లో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం "మీట్ ది ప్రెస్" కార్యక్రమంలో రంగనాథ్ మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. భవిష్యత్తు తరాలకు వందేళ్ల పాటు ఎలాంటి సమస్యలు లేకుండా ఉండేందుకు హైడ్రా సంస్థ కృషి చేస్తోందని ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి స్పష్టమైన వైఖరి ఉందని చెప్పారు. త్వరలోనే హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలు చేయబోతున్నామని రంగనాథ్ వెల్లడించారు. హైడ్రా ఏర్పాటైన తొలి రెండు నెలల్లో చేపట్టిన కూల్చివేతల విషయంలో కొన్ని పొరపాట్లు జరిగాయని రంగనాథ్



అంగీకరించారు. భూ యజమానులకు మాత్రమే నోటీసులు ఇచ్చి కూల్చివేతలు చేపట్టామన్నారు. దీనివల్ల అద్దెకు ఉంటున్న వారు నష్టపోయారని తెలిపారు. ప్రస్తుతం అద్దెదారులకు కూడా నోటీసులు ఇచ్చి, ఖాళీ చేసేందుకు తగిన సమయం ఇస్తున్నామని హైడ్రా కమిషనర్ వివరించారు.హైదరాబాద్ నగరంలో వాతావరణ మార్పులు వేగంగా జరుగుతున్నాయని, వాతావరణ అంచనాల్లో కచ్చితత్వం పెరగాలంటే మరిన్ని ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అమీర్‌పేటలోని అంబేద్కర్‌నగర్ బస్తీలో ముంపు సమస్యను తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. పాతబస్తీలోని సల్కం చెరువులో నిర్మించిన ఫాతిమా కాలేజీ అయినా, మేడ్చల్ జిల్లాలోని మల్లారెడ్డి కాలేజీ, పల్లా రాజేశ్వర్‌రెడ్డి కాలేజీలైనా హైడ్రాకు సమానమేనని, ఎఫ్‌టీఎల్ (పూర్తి ట్యాంకు స్థాయి) నిబంధనలు అందరికీ ఒకేలా వర్తిస్తాయని చెప్పారు. నాలాల హద్దులను శాస్త్రీయ పద్ధతిలో నిర్ధారించి, వాటికి నోటిఫికేషన్ కూడా ఇస్తామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు.

# గణేష్ ఉత్సవాలు సాంప్రదాయంగా ఉండాలి సాంప్రదాయంగా చేస్తే బహుమతులు



**తిమ్మాపూర్, ఆగస్టు23:** మండలంలోని గణేష్ ఉత్సవ కమిటీ శాంతి సమావేశాన్ని ఎల్ఎండీ పోలీస్టేషన్ ఆవరణలో ఎస్ఐఐ శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. సీఐ సదన్ కుమార్, ట్రాన్స్కో ఏఈ మాటూరి వీరాచారి, ఎంపీడీవో సురేందర్ తో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఆయా శాఖల అధికారులు నిర్వహకులకు పలు సూచనలు చేశారు.సంప్రదా యబద్ధంగా ఉత్సవాలు నిర్వహిస్తే బహుమతులు అందజేస్తామన్నారు. మొదటి బహుమతి రూ.5016, రెండవ రూ.3016, మూడో రూ.2016 నగదును నిర్వహకులకు అందజేస్తామన్నారు. ప్రతీ మండపం వద్ద జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్, పారిశుద్ధ్యం పర్యవేక్షణ ఉండాలన్నారు. జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ సయ్యద్ అన్వర్, ఉత్సవ కమిటీ నిర్వహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నం పెట్టే రైతు అడుక్కునే స్థాయికి కాంగ్రెస్ పాలనలో మళ్లీ పాత రోజులు : ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

**శివ్వంపేట, ఆగస్టు 24 :** దేశానికి అన్నం పెట్టే రైతును అడుక్కునే స్థాయికి కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారుస్తుందని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం మండల కేంద్రమైన శివ్వంపేటలో మబ్బుల నుంచి యూరియా కోసం ఇటుకలు, చెప్పులు క్యూలైన్‌లో పెట్టి అనేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడారు. రైతులతో అక్కడే సర్గాపూర్, తూప్రాన్ ప్రధాన రహదారిపై ధర్నాకు ఉపక్రమి ంచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మార్పు రావాలి అంటూ ప్రచారం చేసి తీరా పాత రోజులలోకి నెట్టి వేసిందన్నారు. ప్రభుత్వం వద్ద ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్ల రైతులు పంటలు కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి పంటలు వేసుకుంటే యూరియా సరఫరా లేక పనులన్నీ మానుకొని రోడ్డు ఎక్కాల్సిన దుస్థితి నెలకొందన్నారు.ఒక్క రైతుకు ఒక్క యూరియా సంచి ఇస్తే పంట దిగుబడి ఏవిధంగా వస్తుందని అన్నారు. రైతులు ఎన్ని అవస్థలు పడుతున్నా కనీస వసతులు మంచినీరు సైతం ఇచ్చేవారు కరువయ్యారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు సరైన సమయానికి ఎరువులు యూరియాను అందించిన విషయాన్ని గుర్తు చేశారు.



ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక లేక కేంద్ర ప్రభుత్వం మీద నెట్టి వేయడం, బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం మీద నెట్టివేయడం వారికి పరిపాటిగా మారిపోయింద న్నారు. అంతకు ముందు అధికారులతో మాట్లాడి మరో రెండు లోడ్ల యూరి యాను అందుబాటులోకి తీసుకురావాలని లేని పక్షంలో యూరి యా వచ్చేవరకు రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమణ గౌడ్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా, మాజీ వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి, రైతులు ఉన్నారు.

# వేంపల్లె శ్రీరాంనగర్‌లో పారిశుధ్యం పనులు చేపట్టాలి

**● మాజీ వార్డు మెంబర్ గాతాల శ్రీను**



**వేంపల్లె ఆగస్టు 24:-** వేంపల్లెలోని శ్రీరాం నగర్ ప్రాంతంలో పారిశుధ్య చాలా ఆధ్వానంగా ఉందని అధికారులు పట్టించుకోక పోవడం చాలా దారుణమని మాజీ వార్డు మెంబర్, వైసీపీ నేత గాతాల శ్రీను అన్నారు. ఆదివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా శ్రీరాంనగర్ లో పారిశుధ్యం చేపట్టక పోవడంతో ఎక్కడ చూసిన కూడ డ్రెయినేజీ కాలువలు నిండి పోవడం జరిగిందని చిన్న డ్రెయినేజీ కాలువలు శుభ్రం చేయక పోవడంతో మురుగు నీరు రోడ్లపై ప్రవహించడంతో అ ప్రాంత ప్రజలు అందరూ రోగాల బారిన పడుతున్నట్లు చెప్పారు. తాగునీటికి చెందిన పైపులు లీక్ కావడంతో నీరు వృధాగా పోతున్నట్లు చెప్పారు. తాగునీటికి చెందిన పైపులు లీక్ కావడంతో పై తట్టు ప్రాంతాలకు త్రాగునీటి సమస్య కూడ ఉందని చెప్పారు. పారిశుధ్యం పనులు చేపట్టాలని ఎన్నో సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేకుండా పోయిందని తెలిపారు. త్రాగునీటి పైపులకు మరమ్మతులు చేయడంతో పాటు శ్రీరాంనగర్ ప్రాంతంలో ఉన్న డ్రైనేజీ కాలువలను అధికారులు శుభ్రం చేయించాలని కోరారు. పారిశుధ్యం అధ్వానంగా ఉండడంతో ఇటీవల శ్రీరాంనగర్ ప్రాంతంలో ఉన్న చిన్నారి విష జర్వంతో మృతి చెందిన అధికారులు స్పదించక పోవడం దారుణమన్నారు. శ్రీరాంనగర్ లో అంతా కూలి నాలి పనులు చేసుకొని జీవించే వారు ఉన్నారని ఒక రోజు పనులకు వెళ్లక పోతే జీవనం సాగదని చెప్పారు. అలాగే ప్రాంతంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చేపట్టాలని అధికారులను కోరారు.

# వేంపల్లెలో త్రాగునీటి సమస్య లేకుండా చేయడమే లక్ష్యం

**● సర్పంచ్.రాచినేని శ్రీనివాసులు**



**వేంపల్లె ఆగస్టు 24:-**వేంపల్లె పంచాయతీలో త్రాగునీటి సమస్య లేకుండా చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు సర్పంచ్. రాచినేని.శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం స్థానిక పాపాఘ్ని నదిలో వేస్తున్న త్రాగునీటి ఫిల్టర్ లను సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేంపల్లెలోని ఆయా ప్రాంతాల్లో త్రాగునీటి సమస్య రాకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకొంటున్నట్లు చెప్పారు. కాలి పోయిన మోటర్లు స్థానంలో కొత్త మోటర్లను బిగించి సకాలంలో ప్రజలకు త్రాగునీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి వీధికి పాపాఘ్ని నది నీటిని సరఫరా చేసేందుకు నదిలో మిత్రులను ఫిల్టర్లను వేసినట్లు చెప్పారు. పంచాయతీలో పని చేసే వాటర్ స్కీమ్ సిబ్బంది కూడ తాగునీరు సరఫరా చేసిన సమయంలో ఆయా ప్రాంతాల్లోకి వెళ్లి ప్రజల నుండి తాగునీటిపై అభిప్రాయాలను తెలుసుకోవాలని చెప్పారు. వర్షాలు ఎక్కువగా కురవక పోవడంతో పాపాఘ్ని నదిలో కూడ నీటి మట్టం తగ్గి పోయి ఫిల్టర్లలో నీరు తక్కువగా వస్తుండడంతో నీటి సమస్య తలెత్తుతున్నట్లు చెప్పారు. అయినప్పటికీ నీటి సమస్య రాకుండా ఎక్కువగా నిధులు కూడ తాగునీటి కోసమే ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు.ఆయన వెంట వైసీపీ నేతలు కసిరెడ్డి ఆదినారాయణ రెడ్డి, వార్డు మెంబర్ సునీల్, నగేష్, ఫిట్టర్ శివ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గండి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ఆర్డీవో



**వేంపల్లె ఆగస్టు 24 :-**జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శ్రీ గండి వీరాంజనేయ స్వామి దేవస్థానాన్ని ఆదివారం పులివెందుల ఆర్డీవో చిన్నరాజప్ప తన కుటుంబ సభ్యులతో ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా సహాయ కమిషనర్ వెంకటసుబ్బయ్య,గండి స్వాములు ఆయనకు స్వాగతం పరికి ఘనంగా పూజలు చేశారు. అనంతరం ఆయనకు శాలువలు కప్పి దండలు వేసి సన్మానించారు. అనంతరం ఆశీర్వచనాలు చేశారు. ఆయన స్వాములను ఆంజనేయ స్వామి యొక్క మహిమలను చరిత్రను పాపాగ్ని నది యొక్క మహిమలను అడిగి తెలుసుకున్నారు.

# లయన్స్ సేవలు ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి

**● రీజనల్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్, అధ్యక్షులు శ్యామ్**



**రాయచోటి ఆగస్టు 24:-** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా,యువజన , క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,మండిపల్లి హరితమ్మ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా షేక్.శేషి జాబీర్ ఆర్థిక సహాయంతొ పట్టణంలోని గుడిసెలలో నివసించే పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు పసుపులేటి శ్యామ్ తెలిపారు.అనంతరం దాత షేక్.శేషి జాబీర్ మాట్లాడుతు రాష్ట్ర మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,మండిపల్లి హరితమ్మ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా ప్రజలకు నా వంతు సేవ చేయాలనె ఉద్దేశంతోనే రాయచోటి పట్టణంలో గుడిసెలలో నివసించే పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్,మాజీ అధ్యక్షులు లయన్ పి.శివారెడ్డి, లయన్ పవన్ కుమార్ పాల్గొన్నారు.

# ఉపాధి అవకాశాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

**● పులివెందుల జడ్పీటీసీ లతారెడ్డి**



**వేంపల్లె ఆగస్టు 24:-**కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల కోసం ఏర్పాటు చేసే జాబ్ మేళా ద్వారా ఉపాధి అవకాశాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆవరణంలో శ్రీ వీరాంజనీయ సర్వీస్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు జాబ్ మేళా నిర్వహించారు. దీంతో పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి జాబ్ మేళాను ప్రారభించారు. అలాగే ఉద్యోగాలకు ఎంపిక్కైన నిరుద్యోగులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పులివెందుల ఇన్ ఛార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు వేంపల్లె గ్రామంలో జాబ్ మేళాను నిర్వహించినట్లు చెప్పారు. జాబ్ మేళాకు నిరుద్యోగుల నుండి మంచి స్పందన రావడం హర్షనీయం అన్నారు. జాబ్ మేళాలో ఉద్యోగాలకు ఎంపిక్కైన నిరుద్యోగులు కొప్పర్తిలో ఉన్న ఛానల్ ప్లే కంపెనీలో ఉద్యోగాలు చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రతి రోజూ వేంపల్లె నుండి ఉద్యోగానికి ఉచిత బస్సు సౌకర్యం కూడ కంపెనీ ఏర్పాటు చేస్తుందన్నారు. ఉద్యోగానికి ఎంపికైన వారు తప్పకుండా ఉద్యోగానికి వెళ్లాలని ఆమె కోరారు. ఉద్యోగ నిర్వహణలో మంచి ప్రతిభ చూపి పదోన్నతి పొందాలని కోరారు. కూటమి ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను తీర్చేందుకు ఆయా కంపెనీలను ఆంధ్రప్రదేశ్ కు తెప్పించడం జరుగుతున్నదని చెప్పారు. నిరుద్యోగులు ఒక లక్ష్యంతో పట్టుదలతో వెళ్లితే ఎదైనా సాధించేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రతి కుటుంబాన్ని బంగారు కుటుంబంగా చూసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పి-4 అనే కార్యక్రమం ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకొంటున్నట్లు చెప్పారు. విద్యార్థులు ప్రాథమిక దశ నుండే క్రమ శిక్షణతో చదివేతే ఉద్యోగాలు కూడ మన దగ్గరకే వస్తాయాని వాటిని దృష్టిలో పెట్టుకొని చదవాలని కోరారు. ప్రతి పోటి పరీక్షలకు కూడ హజరు కావాలని కోరారు. కూటమి ప్రభుత్వం విడుదల చేసిన డిఎస్సి ద్వారా చాలా మంది నిరుద్యోగులు ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం జరిగిందని చెప్పారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో మరిన్ని జాబ్ మేళాలను పులివెందుల ఇన్ ఛార్జ్ బిటెక్ రవి ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకొంటున్నట్లు చెప్పారు. జాబ్ మేళాకు 80 మంది హజరు కాగా 51 మందికి ఉద్యోగాలకు ఎంపిక్కైన శ్రీ వీరాంజనీయ సర్వీస్ ప్రతినిధి తెలిపారు. అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన నిరుద్యోగ మహిళాలు టిడిపి మహిళా నేత సునీత, రజీయా ఆధ్వర్యంలో జడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డికి శాలువతో సత్కరించారు. అలాగే నారాయణ పాఠశాల యాజమాన్యం నారాయణరెడ్డి కూడ జడ్పీటీసీకి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, టిడిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి, మహమ్మద్ ఇనాయతుల్లా, తెలంగాణ వలి, వేమకుమార్, డక్కా రమేష్, జబిబుల్లా, బాలకృష్ణారెడ్డి, శివ, షరీఫ్, గొటూరు నాగభూషణం, ఫయాజ్ లతో పాటు టిడిపి నేతలు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణుడి యొక్క అవతారాన్ని ఎన్టీ రామారావు పోలికలతో శ్రీకృష్ణుని విగ్రహం ఏర్పాటు

**ఇతరుల మనోభావాలు దెబ్బతీయడం చట్ట విరుద్ధమని పిఎల్‌పి యాదవ**



**మార్కాపురం ఆగస్టు 24:-** ప్రపంచ హిందువులందరూ కొలిచే దైవం శ్రీకృష్ణ పరమాత్ముడు యాదవులకు ప్రత్యేకమైనటువంటి భగవంతుడు. ఈ ప్రపంచానికి భగవద్గీతను అందించి మానవ జీవితానికి దిశ నిర్దేశం చేసినటువంటి మహానుభావుడు శ్రీకృష్ణుడి యొక్క అవతారాన్ని ఎన్టీ రామారావు పోలికలతో శ్రీకృష్ణుని విగ్రహాన్ని తయారుచేసి గుంటూరు జిల్లాలోని తక్కెళ్ళపాడు గ్రామంలో కొంతమంది అవగాహన లేకుండా, ఎంతోమంది వివిధ సంఘాల వారు రాజకీయులు వద్దని వారించినప్పటికీ ఏర్పాటు చేసిన మొండి మనుషులకు తగిన బుద్ధి చెప్పాలని, న్యాయవ్యవస్థను ఆశ్రయించి ఆ విగ్రహావిష్కరణలో పాల్గొన్నటువంటి వారందరిపై కూడా చట్టపరంగా తగు చర్యలు తీసుకోవడానికి వివిధ యాదవ సంఘాలు బీసీ సంఘాలతో ఆదివారం ఉదయం చర్చించడం జరిగింది మార్కాపురం లోని బీసీ భవన్ లో జరిగినటువంటి సమావేశంలో విగ్రహ ఏర్పాటు మీద ముదిరాజ్ సంఘం నాయకులు మాజీ సైనిక ఉద్యోగి చిన్నయ్య గౌడ సంఘ రాష్ట్ర నాయకులు ఇల్లూరి రంగస్వామి గౌడ్ రజక సంఘ నాయకులు సుబ్బు సూర్య బలిజ సంఘం నాయకులు ఆర్. పురుషోత్తం, నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు వంకేశ్వరం శ్రీనివాస్, వడ్డెర సంఘం నాయకులు బాల, కాటంరాజు దేవస్థాన కమిటీ ప్రధాన కార్యదర్శి బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్ రియల్, కమిటీ సభ్యులు నాగం వెంకటేష్ యాదవ్,విశ్రాంత పోలీస్ అధికారి మెట్ల చెంచయ్య యాదవ్, ఓబిన బోయిన లక్ష్మీనారాయణ బాల ఆంజనేయులు తమ ఆవేదనను వెలిబుచ్చారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌమణిగా పేరుగాంచిన నందమూరి తారక రామారావు గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అందరికీ ఆనందమేనని వారిని ఎల్లకాలం గుర్తు0చుకునేలా వారు వ్యయ ప్రయాసలకోర్చి ఎన్టీ రామారావు రూపును వారి గ్రామంలో ఏర్పాటు చేసుకోవడం ఎవరికీ అభ్యంతరం లేదు కానీ ఎన్టీ రామారావు గారి విగ్రహానికి శ్రీకృష్ణుడి వేషధారణలో తయారు చేయడం మీదనే యావత్తు యాదవులకు హిందువులకు అభ్యంతరకరంగా ఉందని అఖిల భారత యాదవ మహా సంఘం జాతీయ విమర్శించారు. రాజ్యాంగంలో సూచించినట్టుగా ఎవరి మనోభావాలు దెబ్బతీయడానికి అవకాశం లేదని వారి వ్యక్తిగత జీవితాలకు సంబంధించి ఎలాంటి పనులకు పాల్పడిన అవి ఇతరులకు ఇబ్బంది కలిగించకూడదని ఆ గ్రామస్తులు గమనించవలసిందిగా కోరుతున్నాం. 2023 వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం పట్టణంలో కూడా ఇదేవిధంగా ఎన్టీ రామారావు గారి విగ్రహావిష్కరణ పేరు మీద కృష్ణుడి రూపంతో తయారు చేయడంతో తెలంగాణ రాష్ట్రంలోని యాదవ సంఘాలు బహుజన సంఘాలు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్నటువంటి హిందువులందరూ కూడా ఇది సత్సంప్రదాయం కాదని హితవు పలికినప్పటికీ ఆ విగ్రహ ఏర్పాటు కమిటీ వారు పెడచెవిన పెట్టడంతో కొందరు తెలంగాణ హైకోర్టులో మూడు రిట్పిటిషన్లు దాఖలు చేయడం జరిగింది.ఆ తర్వాత నిర్వాహకులకు పొందినటువంటి ఆదేశాల ప్రకారంగా ఆ కృష్ణుడి బొమ్మలో ఉన్నటువంటి ఎన్.టి.రామారావు ముఖకవళికలను లేకుండా చేసి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. విగ్రహ ఏర్పాటు చేస్తున్నటువంటి వారు దాతల సహకారం తీసుకొని ఎంతో కష్టపడి విగ్రహాలు ఏర్పాటు చేస్తూ ఇలాంటి వివాదాలకు అవకాశం ఇవ్వకూడదని ఇతరుల మనోభావాలు దెబ్బతీయడం అనేది చట్ట విరుద్ధమని పి ఎల్ పి యాదవ తెలియజేశారు. భారత రాజ్యాంగంలో పౌరులందరికీ సమాన హక్కులు ఇవ్వడంతో పాటు ఏ ఒక్క పౌరుడు ఇతరుల యొక్క స్వేచ్ఛను హరించే విధంగా లేదా ఇతరుల యొక్క మనసులకు కష్టం కలిగి విధంగా వ్యవహరించకూడదని ఉన్న విషయాన్ని ఆ గ్రామస్తులు తెలుసుకోవాల్సిందిగా మనవి.. 23వ తేదీ రాత్రి ఆ నియోజకవర్గ శాసనసభ్యులు తాను వీలునంతవరకు ఆ కార్యక్రమము జరగకుండా ఆఫ్ చేస్తానని విగ్రహావిష్కరణకు తాను కూడా వెళ్ళనని వివిధ యాదవ సంఘం వారికి హిందూ సంఘాల వారికి హామీ ఇచ్చిన మేరకు ప్రత్యేక ఆహ్వానితులు ఎవరు కూడా ఆ కార్యక్రమానికి వెళ్లకుండా ఆగిపోయారు కానీ గ్రామస్తులు మొండి పట్టుదలకు వెళ్లి కొంతమంది వ్యక్తులు కలుసుకొని విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించి వీడియోలను ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం జరిగింది. యావత్తు ప్రపంచంలోని హిందువులందరికీ మానసిక శోభ కలిగించడం తప్పు అని చెప్పి ముందుగా స్పందించినటువంటి యాదవ సంఘాల వారు ఆ గ్రామస్తులకు ఆ ప్రాంతవారికి ఎంత నచ్చజెప్పినా తప్పుడు గర్వపు ఆలోచనలతో కొందరు అగ్రవర్ణ దురహంకారంతో ఈరోజు ఆ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి తీవ్రంగా ఖండిస్తూ త్వరలో గౌరవ హైకోర్టు ఆంధ్ర ప్రదేశ్ లో రెటిపిడిషన్ దాఖలు చేసి తగు న్యాయం పొందేందుకు ముందుకు వెళ్తామని రాష్ట్రంలోని వివిధ యాదవ సంఘాల ప్రముఖులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని పి ఎల్ పి యాదవ్ తెలియజేశారు.

# హథీరాం బాబాజీ మఠం కూల్చివేత నిలుపుదల

**ఉరవకొండ ఆగస్టు 24:-** 600 సంవత్సరాల గొప్ప చరిత్ర కలిగిన బంజారాల ఆరాధ్య దైవం హాథిరాం బాబాజీ మఠం కూల్చివేత తగదని శనివారం తిరుపతిలో తలపెట్టిన పోరాట ఫలితముతో మటన్ కూల్చివేత నిలుపుదల అయిందని బంజారా సంఘం నాయకులు ఎస్.కె సుబ్రహ్మణ్యం నాయక్ పేర్కొన్నారు ఆదివారం స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ మాజీ మంత్రివర్యులు సీతారాం నాయక్ రిటైర్డ్ ఐపీఎస్ ఐజి డిటిడి నాయక్ నేతృత్వంలో తిరుపతి నందు ప్రజాసంఘాల ప్రతినిధులతో భక్తులతో దేశవ్యాప్తంగా తరలివచ్చిన బంజారాల తో భారీ సమావేశం ఏర్పాటు అయినది అనేకమంది హాథిరాం బాబాజీ చరిత్రను వివరించారు ఈ మఠం కేవలం రాయలసీమ ప్రాంతానికి మాత్రమే కాదు దేశవ్యాప్తంగా ఉన్న 15 కోట్ల బంజారాల ఆత్మ అంటూ అనేకులు వివరించారు ఫలితంగా జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే స్పందించి మఠాన్ని పరిశీలించారు కలియుగ దైవం బాలాజీ తో హాథిరాం బాబాజీ స్వయానా పాచికులాడి కొలవైన విషయం దేశవ్యాప్తంగా అందరికీ తెలియజేసేలా పోరాటం జరిగింది భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో హతిరాం బావ మఠం చిరస్థాయిగా చారిత్రాత్మక కట్టడం గా నిలుస్తుందని వేగవంతంగా నిర్మాణ పనులు పరిరక్షణ హాథిరాం బావ జి ఆస్తు లు ఎట్టి పరిస్థితుల్లో అన్యాక్రాంతం కాకుండా చొరవ చూపుతా రని నమ్మకం ఏర్పడింది ప్రధాని ముఖ్యమంత్రికి ఉప ముఖ్య మంత్రి కి బంజారా సంఘం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు



## అనుచితంగా ప్రవర్తించి హతమయ్యాడు

**- ధనుంజయ హత్య కేసును ఛేదించిన పోలీసులు**



**ధర్మవరం(అనంతపురం):** తన భార్యతో అనుచితంగా ప్రవర్తిస్తున్నందుకే మెకానిక్ ధనుంజయను వరుసకు సోదరుడైన శివయ్య హత్య చేశాడని పోలీసులు గుర్తించారు. పట్టణంలోని ఎల్‌పీ సర్కిల్‌లో ఈ నెల 21వ తేదీ రాత్రి జరిగిన మెకానిక్ పాళ్యం ధనుంజయ హత్య జరిగింది. ఈ కేసులో నిందితుడు శివయ్యను అరెస్టు చేశామని డీఎస్పీ హేమంత్‌కుమార్ తెలిపారు. వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో శనివారం రాత్రి విలేకరుల సమావేశం నిర్వహించి, వివరాలు తెలిపారు.కేతిరెడ్డి కాలనీ ఎల్-2లో పాళ్యం శివయ్య, ఎల్-3లో అతని పిన్ని కుమారుడు పాళ్యం ధనుంజయ నివాసం ఉంటున్నారు. వీరిద్దరూ స్నేహంగా ఉంటూ మద్యం సేవించేవారు. శివయ్య భార్యతో ధనుంజయ చెడుగా ప్రవర్తించేవాడు. దీంతో శివయ్య మందలించాడు. అయినా అతనిలో మార్పురాలేదు.దీంతో శివయ్య కక్ష పెంచుకుని పథకం ప్రకారం ఈ నెల 21వతేదీ అర్ధరాత్రి ఎల్‌పీ సర్కిల్‌లో బ్రిడ్జి కింద ధనుంజయను సిమెంట్ ఇటుకతో బాది చంపేశాడు. నిందితుడిని సీఐ నాగేంద్రప్రసాద్, ఎస్ఐ కేతన్న, హెడ్ కానిస్టేబుళ్లు అప్పస్వామి, శివశంకర్, కానిస్టేబుళ్లు రాజప్ప, షాకీర్, బయన్న, సుధీర్‌కుమార్, రాజన్న శనివారం అరెస్టు చేశారని డీఎస్పీ తెలిపారు.

## కొనసాగుతున్న కృష్ణమ్మ పరవళ్లు శ్రీశైలం ప్రాజెక్టు 10 గేట్లు ఎత్తివేత



**శ్రీశైలం:** ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. జలాశయం 10 స్పిల్‌వే గేట్లను 18 అడుగుల మేర ఎత్తి 4,18,060 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 4,71,386 క్యూసెక్కులు కాగా, ఔట్ ఫ్లో 5,05,150 క్యూసెక్కులుగా ఉంది.పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 30 వేల క్యూసెక్కులు, ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 21,775 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 881.50 అడుగుల మేర నీరుఉంది. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 196.11 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

## నందమూరి బాలకృష్ణకు అరుదైన గౌరవం.



**అమరావతి,** గాడ్ ఆఫ్ మాసెస్' నందమూరి బాలకృష్ణ అరుదైన ఘనతను సాధించారు. భారతీయ సినిమా చరిత్రలో హీరోగా 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నందమూరి బాలకృష్ణను లోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్ గుర్తింపుతో సత్కరించింది. భారతీయ చలనచిత్ర చరిత్రలో ఇలాంటి గౌరవం పొందిన మొట్టమొదటి నటుడిగా బాలకృష్ణ రికార్డుల కెక్కాడు. ఇక ఈ అసాధారణమైన విజయాన్ని పురస్కరించుకుని ఆగస్టు 30న హైదరాబాద్‌లో ఒక భారీ సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఐదు దశాబ్దాల పాటు సినీ పరిశ్రమలో బాలకృష్ణ సాధించిన విజయాలను ఈ సందర్భంగా వేడుకగా జరుపుకోనున్నారు. బాలకృష్ణ , చిత్ర పరిశ్రమలోని ప్రముఖులు ఈ అరుదైన ఘనతపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సరైన సమయంలో రాజకీయాల్లోకి వస్తా.. నారా రోహిత్ కీలక వ్యాఖ్యలు



**అమరావతి,** నారా రోహిత్ పొలిటికల్ ఎంట్రీపై ఇటీవల ఏపీ రాజకీయాల్లో చర్చ జరుగుతోంది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ఆయన రాజకీయాల్లోకి వస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలోనే నారా రోహిత్ స్పందించారు. తాను పొలిటికల్ ఫ్యామిలీ నుంచి వచ్చానని ఆయన గుర్తుచేశారు. సరైన సమయంలోనే రాజకీయాల్లోకి వస్తానని స్పష్టం చేశారు.నారా రోహిత్ నటించిన సుందరకాండ సినిమా ఈ నెల 27వ తేదీన విడుదల కానుంది. ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా సుందరకాండ టీమ్ ఇవాళ తిరుపతిలో పర్యటించింది. ఈ సందర్భంగా పొలిటికల్ ఎంట్రీపై మీడియా అడిగిన ప్రశ్నకు నారా రోహిత్ సమాధానమిచ్చారు. సరైన సమయంలో తన పొలిటికల్ ఎంట్రీ ఉంటుందని బదులిచ్చారు. కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని తెలిపారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇంకా ఏపీలో ఉద్యోగ అవకాశాలు రావాల్సి ఉందని చెప్పారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి సీఎం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని తెలిపారు.జూనియర్ ఎన్టీఆర్‌పై అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ చేసిన వ్యాఖ్యలపైనా నారా రోహిత్‌ను మీడియా ప్రశ్నించగా.. దాన్ని దాటవేశారు. ఎన్టీఆర్ ఆడియో లీక్ వ్యవహారం గురించి నాకు తెలియదంటూ చెప్పుకొచ్చారు. ఇక సుందరకాండ సినిమా గురించి నారా రోహిత్ చెబుతూ.. ఈ సినిమాలో లవర్ బాయ్‌గా నటించానని తెలిపారు. ఈ సినిమాతో హీరోయిన్ శ్రీదేవి రీఎంట్రీ ఇస్తుందని.. ఆమె నటన అందరికీ నచ్చుతుందని ధీమా వ్యక్తం చేశారు

## తిరుపతి వెళ్లే విమానంలో సాంకేతిక లోపం మూడుసార్లు టేకాఫ్ అయ్యి




**తిరుపతి:** హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లాల్సిన విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. శంషాబాద్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయల్దేరిన అలయన్స్ ఎయిర్‌లైన్స్ విమానం టెక్నికల్ ఇష్యూ కారణంగా టేకాఫ్ అయిన కొద్దిసేపటికే మళ్లీ ల్యాండ్ అయ్యింది. ఇలా ఒక్కటి కాదు.. వరుసగా మూడు సార్లు జరగడంతో ప్రయాణికులు భయాందో ళనలకు గురయ్యారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి అలయన్స్ ఎయిర్‌లైన్స్ విమానం టేకాఫ్ అయిన వెంటనే ఏదో సాంకేతిక లోపం ఉన్నట్లుగా పైలట్ గమనించాడు. వెంటనే అప్రమత్తమైన పైలట్ మళ్లీ ల్యాండ్ చేశారు. అలా వరుసగా మూడుసార్లు ప్రయత్నించినప్పటికీ సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. దీంతో అరగంటకు పైగా విమానం రన్‌వేపైనే చక్కర్లు కొట్టింది. చివరకు సాంకేతిక లోపం కారణంగా విమానాన్ని టేకాఫ్ చేయలేకపోతున్నామని ఎయిర్‌లైన్స్ సిబ్బంది అనౌన్స్ చేశారు. ఆ సమయంలో విమానంలో దాదాపు 37 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ హఠాత్పరిణామంతో వారంతా కంగారు పడిపోయారు. అయితే ప్రయాణికుల భద్రతకు ఎటువంటి ప్రమాదం లేదని ఎయిర్‌లైన్స్ అధికారులు నమ్మకం కల్పించారు. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

## విశాఖపట్నంలో సేనతో సేనాని కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి నాదెండ్ల



**విశాఖపట్నం, ఆగస్టు 24:** కూటమి ప్రభుత్వంపై సోషల్ మీడియా వేదికగా చేసుకుని ప్రతిపక్ష వైసీపీ చేస్తున్న దుష్ప్ర చారాన్ని తిప్పికొట్టాలని జనసేన పార్టీ కేడర్‌కు ఆ పార్టీ పీఏసీ చైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. విశాఖపట్నం వేదికగా సేనతో సేనాని పేరిట కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం ఆగస్టు 28 నుంచి 30వ తేదీ వరకు.. అంటే మూడు రోజుల పాటు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొంటారన్నారు. ఆదివారం విశాఖపట్నంలో సేనతో సేనాని కార్యక్రమం పోస్టర్‌ను ఆ పార్టీ నేతలతో కలిసి మంత్రి నాదెండ్ల మనోహర్ విడుదల చేశారు. అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. తొలి రోజు.. అంటే 28 న జనసేన లెజిస్లేటివ్ పార్టీ సమావేశం జరుగుతుందని చెప్పారు. ఆ రోజు మధ్యాహ్నం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే ఆగస్టు 29న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటలకు పార్లమెంట్ నియోజక వర్గాల వారిగా చర్చ ఉంటుందని వివరించారు. ఈ సమావేశాల్లో ముఖ్యంగా.. పర్యావరణం, మహిళా బాధ్యత, రక్షిత మంచినీటి పథకం, ఉపాధి కల్పన తదితర అంశాలపై చర్చలుంటాయన్నారు.ఏడాది నుంచి అందించిన సుపరిపాలన మీద సైతం చర్చిస్తామన్నారు. అయితే ఇప్పటి వరకు ప్రభుత్వ పాలనలో పార్టీ శ్రేణులతో గడిపే సమయం లేకపోవడంతో ఈ కార్యక్రమంతో పార్టీ నాయకులు, కార్యకర్తలతో పవన్ కళ్యాణ్ కలిసి ఉంటారన్నారు. ఇక ఆగస్టు 30వ తేదీన ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో.. జనసేన మహా సభ మధ్యాహ్నం 1 గంట నుంచి ప్రారంభమౌతుందని తెలిపారు. ఆ రోజు సాయంత్రం 6.00 గంటలకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రసంగిస్తారని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరిని బాధ్యతతో ముందుకు తీసుకుని వెళ్లాలని జనసేన పార్టీ ఆలోచిస్తోందన్నారు.

## అక్టోబర్ 2 కల్లా రాష్ట్రంలో లెగసీ వేస్ట్ పూర్తిగా తొలగిస్తాం: మంత్రి నారాయణ



**మచిలీపట్నం, కృష్ణా జిల్లా:** సీఎం చంద్రబాబు ఆదేశాల ప్రకారం అక్టోబర్ 2 నాటికి రాష్ట్రంలో లెగసీ వేస్ట్ పూర్తిగా తొలగిస్తామని రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి నారాయణఅన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పూర్తిగా శుభ్రంగా మార్చేందుకు ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందని ఆయన తెలియజేశారు. మచిలీపట్నంలోని లెగసీ వేస్ట్ డంపింగ్ యార్డును పరిశీలించిన మంత్రి.. చెత్తను బయో మైనింగ్ చేస్తున్న విధానం గురించి మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అప్పుతో పాటు చెత్తను వదిలి వెళ్లారు..గత ప్రభుత్వం అప్పులతో పాటు 85 లక్షల టన్నుల చెత్త కూడా వదిలి వెళ్ళిపోయిందని మంత్రి నారాయణ విమర్శిం చారు. చెత్త పన్ను వేసినా చెత్తను మాత్రం తొలగించని చెత్త ప్రభుత్వం వైసీపీదని మండిపడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి 85 లక్షల లెగసీ వేస్ట్ ఉందని.. ఇప్పటివరకూ 72 లక్షల టన్నుల చెత్తను తొలగించగా మరో 13 లక్షల టన్నుల చెత్త మిగిలి ఉందని అన్నారు. మచిలీపట్నం లో మొత్తం 42 వేల టన్నుల చెత్తకు గాను 19 వేల టన్నులు పూర్తిగా తొలగించామని వెల్లడించారు. మచిలీపట్నంలో అదనంగా మెషీన్లు ఏర్పాటు చేసి త్వరితగతిన చెత్త తొలగించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.పక్కా ప్రణాళికతో ఉన్నాంనిత్యం రాష్ట్రంలో 7,500 టన్నుల ఘన వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు. వీటి నిర్వహణ కోసం ప్రభుత్వం వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఇక ద్రవ వ్యర్థాల నిర్వహణ కోసం వచ్చే రెండు సంవత్సరాల్లో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు నిర్మించనున్నట్లు తెలిపారు. వ్యర్థాల నిర్వహణపై పక్కా కార్యాచరణతో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని వివరించారు. చెత్త నిర్వహణపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో 'స్వర్ణాంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలనే లక్ష్యంతో ఈ చర్యలు తీసుకుంటున్నట్లు నారాయణ స్పష్టం చేశారు.

## చంద్రబాబులో భయం మొదలైంది అంబటి రాంబాబు సంచలన వ్యాఖ్యలు



**అమరావతి:** ఏపీలో ఇప్పటికిప్పుడు ఎన్నికలొస్తే చంద్రబాబు నాయుడు చిత్తుచి త్తుగా ఓడిపోవడం ఖాయమని మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు తెలిపారు. కేవలం 15 నెలల కాలంలోనే జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారనే సంకేతాలు వచ్చాయని పేర్కొన్నారు. జగన్ అధికారంలోకి వస్తాడని ప్రజలకు అర్థమై ందని.. అందుకే చంద్రబాబు భయపడుతున్నారని తెలిపారు. చంద్రబాబు పెద్దాపురం స్పీచ్‌లో ఇదే కనిపించిందని వ్యాఖ్యా నించారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే చంద్రబాబు చిత్తుచి త్తుగా ఓడిపోతారని తెలిపారు.చంద్రబాబులో భయం మొదలై ందని.. భూత వైద్యుడిని సంప్రదిస్తే ధైర్యం వస్తుందని అంబటి రాంబాబు ఎద్దేవా చేశారు. రాజమండ్రిలో అంబటి మీడియాతో మాట్లాడుతూ.. ఈసారి ఎన్నికలు జరిగితే కూటమి ఓడిపోతు ందని చంద్రబాబుకు అర్థమైందని అన్నారు. సింగపూర్‌లోని ఇన్వెస్టర్లకు కూడా ఇది అర్థమైందని చెప్పారు. ఆ భయంతోనే చంద్రబాబు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలే అని ఆయన స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు ఈ దుస్థితికి పడిపోయిందంటే దానికి కారణం చంద్రబాబే అని ఆరోపించాఉ. చంద్రబాబు దుర్మార్గం కారణంగానే పోలవరం ప్రాజెక్టు ఆలస్యమైందని చెప్పారు. కమీషన్ల కోసం కక్కుర్తి పడి చంద్రబాబు ఈ ప్రాజెక్టు చేపట్టా రని.. కాపర్ డ్యామ్ నిర్మాణం పూర్తి చేయకుండా డయాఫ్రమ్ వాల్ నిర్మాణం చేపట్టారని వివరించారు. అందువల్లే డయాఫ్రమ్ వాల్ దెబ్బతిన్నదని స్పష్టం చేశారు. కానీ ఈ నెపాన్ని జగన్‌పై నెట్టడానికి చంద్రబాబు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కట్టుకథలు చెప్పి ప్రజలను మోసం చేయడానికి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.ఇప్పటికైనా చంద్రబాబు తన తీరు మార్చుకుని సక్రమ పరిపాలన చేయాలని అంబటి రాంబాబు హితవు పలికారు. సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అయ్యిందని పెద్దాపురం సభలో చంద్రబాబు అన్నారని గుర్తుచేశారు. సూపర్ సిక్స్ ఏ విధంగా సక్సెస్ అయ్యిందో చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఉచిత బస్సులో తిరుపతి, శ్రీశైలం, అన్నవరం వెళ్లవచ్చని చంద్రబాబు చెప్పారని.. డైరెక్ట్‌గా ఎలా వెళ్లవచ్చో సమాధానం చెప్పాలని అన్నారు. చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలే అని నిర్ధారణ అయ్యిందని అన్నారు. 14 నెలలకే ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఆత్మవిశ్వాసం కోల్పోయారని అన్నారు.

## అనంతపురంలో మళ్లీ హైటెన్షన్ ఎమ్మెల్యే దగ్గుబాటి క్యాంప్ ఆఫీసు ముట్టడించిన జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్



**అనంతపురం :** జూనియర్ ఎన్టీఆర్‌పై అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ చేసిన వ్యాఖ్యల దుమారం ఇంకా కొనసాగుతోంది. ఎమ్మెల్యే వచ్చి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎన్టీఆర్ ఫ్యాన్స్ డిమాండ్ చేస్తూ ఆయన నివాసం, క్యాంప్ ఆఫీసును ముట్టడించేందుకు యత్నించారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు ఫ్యాన్స్‌ను అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు వద్ద హైటెన్షన్ నెలకొంది.వార్ 2 చిత్రం రిలీజ్ సమయంలో దగ్గుబాటి ప్రసాద్ అనుచితంగా మాట్లాడిన ఒక ఆడియో క్లిప్ వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎన్టీఆర్ ఫ్యాన్స్.. దగ్గుబాటి ప్రసాద్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు 48 గంటల గడువునిస్తూ ఒక అల్టిమేటం కూడా జారీ చేశారు. ఆ గడువు ముగియడంతో ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆగ్రహానికి గురయ్యారు. ఆదివారం ఉదయం అనంతపురంలోని టీడీపీ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ నివాసాన్ని ముట్టడించేందుకు యత్నించారు.ఎన్టీఆర్ అభిమానులు వచ్చారన్న సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఫ్యాన్స్‌ను అడ్డుకునేందుకు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుకు వెళ్లే మార్గంలో భారీ బందోబస్తు కల్పించారు. బారికేడ్లు, చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. అయినప్పటికీ ఆ భద్రతను దాటుకుంటూ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు ముట్టడికి ఎన్టీఆర్ అభిమానులు బయల్దేరారు. వారిని అడ్డుకున్న పోలీసులు పర్మిషన్ లేదని చెప్పడంతో ఎన్టీఆర్ అభిమానులు నిరసన తెలిపారు. ఈ క్రమంలో పోలీసులు, ఎన్టీఆర్ ఫ్యాన్స్ మధ్య వాగ్వాదం నెలకొంది. దీంతో పలువురు అభిమానులను అరెస్టు చేసి, పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎమ్మెల్యే బయటకొచ్చి, బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎమ్మెల్యే పదవికి దగ్గుబాటి ప్రసాద్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## 1500 కోట్ల విలువైన టీటీడీ భూమిని టూరిజం శాఖకు ఎలా ఇస్తారు బీఆర్‌నాయుడిని ప్రశ్నించిన భూమన



**అమరావతి,:** టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఆధ్వర్యంలో తిరుమలలో భూ ఆక్రమణలు జరుగుతున్నాయని మాజీ చైర్మన్ భూమన కరు ణాకర్ రెడ్డి ఆరోపించారు. దేవుడి భూమిని రక్షించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడికి లేదా అని ప్రశ్నించారు. తిరుపతిలో భూమన మీడియాతో మాట్లాడుతూ.. భూ ఆక్రమ ణలపై బీఆర్ నాయుడు, చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.అలిపిరి రోడ్డులోని రూ.1500 కోట్లకుపైగా విలువ చేసే 25 ఎకరాల టీటీడీ భూమిని టూరిజం శాఖకు ఎలా కేటాయిస్తారని భూమన కరుణాకర్ రెడ్డి ప్రశ్నించారు. ఆలయానికి సంబంధించిన భూమిని టూరిజానికి ఇవ్వడం నేరమని.. ఆలయ భూములను పర్యాటకానికి కట్టబెట్టడంపై టీటీడీ బోర్డు మీటింగ్‌లో తాము అభ్యంతరాలు తెలిపామని తెలిపారు. కానీ తమ అభ్యంతరాలను తిరస్కరించారని మండిపడ్డారు. అత్యంత విలువైన భూమి అన్యాక్రాంతం అవుతోందని.. దేవుడి భూమిని రక్షించాల్సిన బాధ్యత చంద్రబాబుకు లేదా అని ఆయన ప్రశ్నించారు.టీటీడీ భూమిని టూరిజం శాఖకు ఎందుకు ఇస్తున్నారని భూమన ప్రశ్నించారు. టీటీడీ చరిత్రలో ఎన్నడూ ఇలా జరగలేదని తెలిపారు. వాణిజ్య అవసరాల కోసం దేవుడి భూమిని వాడుకుంటారా అని మండిపడ్డారు. అత్యంత పవిత్రమైన టీటీడీ ల్యాండ్‌ను టూరిజానికి ఇవ్వడమేంటని.. మరెక్కడైనా ఉన్న ప్రభుత్వ భూమిని టూరిజానికి ఇవ్వొచ్చు కదా అని ప్రశ్నించారు. అరవిందో హాస్పిటల్, టాటా క్యాన్సర్ ఆస్పత్రి మధ్యలో ఉన్న రూ.1500 కోట్ల విలువైన 20 ఎకరాల స్థలాన్ని ఒబెరాయ్ హోటల్‌కు ఇవ్వాలని చూస్తున్నారని ఆరోపించారు. తిరుపతి రూరల్, రేణిగుంట, చంద్రగిరి మండలంలో రెవెన్యూ భూమి ఇవ్వొచ్చు కదా అని సూచించారు

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# 'స్పీకర్ పదవి గౌరవాన్ని పెంచే దిశగా కృషి చేయాలి': అమిత్ షా



**న్యూఢిల్లీ, ఆగస్టు 24 :** స్పీకర్ పదవి గౌరవాన్ని, ఆ గౌరవాన్ని కాపాడుకోవడంలోని ప్రాముఖ్యతను కేంద్ర హెూం మంత్రి అమిత్ షా విశదీకరించారు. ప్రభుత్వం, ప్రతిపక్షాలు రెండూ సభ నియమాల ప్రకారం కచ్చితంగా సభా కార్యకలాపాలు జరిగేలా చూసుకోవాలని అమిత్ షా నొక్కి చెప్పారు. ఢిల్లీ శాసనసభలో రెండు రోజుల అఖిల భారత స్పీకర్ల సమావేశాన్ని ప్రారంభిస్తూ ఇవాళ కేంద్ర మంత్రి అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు. చారిత్రాత్మకంగా, తమ గౌరవాన్ని కోల్పోయిన అసెంబ్లీలు 'భయంకరమైన పరిణామాలను' ఎదుర్కొన్నాయని కూడా ఈ సందర్భంగా అమిత్ షా హెచ్చరించారు.స్పీకర్ పదవి గౌరవాన్నిపెంచడానికి నాయకులు కృషి చేసేలా ఈ అఖిల భారత స్పీకర్ల సమావేశం అవకాశాన్ని కల్పిస్తుందని అమిత్ షా అన్నారు. 'స్పీకర్ పదవి గౌరవాన్ని పెంచే దిశగా మనమందరం కృషి చేయడానికి ఇది ఒక అవకాశం. మన దేశ ప్రజల సమస్యలను లేవనెత్తడానికి నిష్పాక్షిక వేదికను అందించడానికి మనం పరితపించాలి. సభల్లో ప్రభుత్వం, ప్రతిపక్షాలు నిష్పాక్షిక వాదన చేయాలి. సభ పనితీరు.. సంబంధిత సభ నియమాల ప్రకారం జరిగేలా చూసుకోవాలి. మన దేశ సుధీర్ఘ చరిత్రలో, అసెంబ్లీలు తమ గౌరవాన్ని కోల్పోయినప్పుడల్లా, మనం భయంకరమైన పరిణామాలను ఎదుర్కోవలసి వచ్చింది' అని కేంద్ర మంత్రి అన్నారు.కేంద్ర అసెంబ్లీ స్పీకర్‌గా విఠల్‌భాయ్ పటేల్ ఎన్నికై వందేళ్లు అయిన సందర్భంగా ఆమహనీయుడిని అమిత్ షా స్మరించుకున్నారు. శతాబ్ది ఉత్సవాల విశిష్టతను అమిత్ షా నొక్కి చెప్పారు. పటేల్ ఆగస్టు 24, 1925న కేంద్ర శాసనసభ అధ్యక్షుడిగా (స్పీకర్) నియమితులయ్యారు. అంతేకాదు, కేంద్ర శాసనసభ స్పీకర్ పదవిని నిర్వహించిన మొదటి భారతీయుడు విఠల్‌భాయ్ పటేల్ అని అమిత్ షా అన్నారు.దేశ శాసనసభ చరిత్ర ప్రారంభమైన రోజు. అది ప్రారంభమైన సభలోనే మనం కూడా ఉన్నాం. ఈ రోజున గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు విఠల్‌భాయ్ పటేల్ కేంద్ర అసెంబ్లీ స్పీకర్‌గా మారడంతో అది ప్రారంభమైంది. నేడు, దేశ శాసనసభలను నడిపే అందరు స్పీకర్లు, డిప్యూటీ స్పీకర్లు, శాసనమండలి చైర్మన్, డిప్యూటీ చైర్మన్ ఇక్కడ ఉన్నారు. కావున, ఒక విధంగా, స్వర్ణ చరిత్రను సృష్టించిన, స్వర్ణ భవిష్యత్తు కోసం పనిచేస్తున్న మొత్తం శాసన వ్యవస్థ ఇవాళ ఈ చారిత్రాత్మక సభలో ఉంది.' అని అమిత్ షా అన్నారు.విఠల్‌భాయ్ పటేల్ కేంద్ర అసెంబ్లీ స్పీకర్‌గా ఎన్నికై 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ రోజు మనమందరం సమావేశమయ్యామని.. ఇది మనందరికీ గర్వకారణమని అమిత్ షా స్పీకర్ల ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. విఠల్‌భాయ్ పటేల్ గురించి మాట్లాడేటప్పుడు, గుజరాత్ ప్రజలు గర్వంగా చెప్పుకుంటారు.. రాష్ట్రం ఇద్దరు సోదరులైన సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను అందించిందని ఘనంగా చెప్పుకుంటారు.దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీతో కలిసి పగలు, రాత్రి పనిచేసిన వల్లభాయ్, ఇంకా భారతదేశ శాసన సంప్రదాయాలకు పునాది వేసి, నేటి ప్రజాస్వామ్యం పనిచేయడానికి వీలు కల్పించిన విఠల్‌భాయ్ పటేల్‌ను గుజరాత్ రాష్ట్రం ఇచ్చిందని అమిత్ షా అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రసంగించే ముందు కేంద్ర మంత్రి షా.. భారతదేశపు మొట్టమొదటి కేంద్ర శాసనసభ స్పీకర్ అయిన విఠల్‌భాయ్ పటేల్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు. 1919 భారత ప్రభుత్వ చట్టం ద్వారా స్థాపించబడిన బ్రిటిష్ ఇండియా ద్విసభ శాసనసభలోని దిగువ సభ అయిన సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి స్పీకర్ గా విఠల్ భాయ్ పటేల్ పనిచేశారు.

# భూసేకరణ సెగలు మాజీ ముఖ్యమంత్రి గృహ నిర్బంధం



**రాంచీ:** ప్రభుత్వ ఆసుపత్రి కోసం భూసేకరణకు వ్యతిరేకంగా గిరిజన సంస్థలు నిరసనలకు పిలుపునివ్వడంతో జారా?ండ్ మాజీ ముఖ్య మంత్రి చంపయి సోరెన్ ను ఆదివారంనాడు గృహనిర్బంధం లో ఉంచారు. రాంచీకి వెళు ండగా మార్గమధ్యంలోనే చంపయి సోరెన్ కుమారుడు బాబూలాల్ సోరెన్, అతని మద్దతుదారులను కూడా నిర్బంధంలోకి తీసుకున్నారు. గిరిజన సంస్థల నిరసనల నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ముందస్తు జాగ్రత్తగా చంపయి సోరెన్‌ను హౌస్ అరెస్టు చేసినట్టు రాంచీ సిటీ డీఎస్పీ కేవీ రామన్ తెలిపారు.రాంచీలో భారీ భద్రతగిరిజన సంస్థల నిరసనలను దృష్టిలో ఉంచకుని రాంచీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. వ్యూహాత్మక ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేశారు. దీనికి ముందు చంపయి సోరెన్ మీడియా సమావేశంలో జేఎంఎం ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. గిరిజను భూములను ప్రభుత్వం ఆక్రమించుకుంటోందని ఆరోపించారు. రాంచీ నగ్రీ ఏరియాలో రూ.1000 కోట్లతో రిమ్స్-2 ఆసుపత్రి కోసం బలవంతంగా గిరిజనుల భూములు లాక్కున్నారని, వారికి పరిహారం కానీ, భూములు ఖాళీ చేయమని నోటీసులు ఇవ్వడం కానీ జరగలేదని చెప్పారు. తాము ఆసుపత్రి ప్రాజెక్టుకు వ్యతిరేకం కాదనీ, రాంచీలో నిరుపయోగంగా ఎన్నో ఎక్కరాల భూములున్నాయని, అక్కడ ఆసుపత్రి కట్టవచ్చని అన్నారు.

# రాహుల్‌కి ముద్దు పెట్టిన యువకుడు చితక్కొట్టిన సిబ్బంది



**పాట్నా:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన ఓట్ చోర్ యాత్రలో కీలక ఘటన చోటు చేసుకుంది. బైక్ నడుపుతున్న రాహుల్ గాంధీకి ఒక యవకుడు ఆకస్మాత్తుగా వచ్చి ముద్దు పెట్టాడు. ఈ ఉహించని పరిణామంతో.. రాహుల్ గాంధీతోపాటు ఆయన భద్రత సిబ్బంది ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. భద్రతా సిబ్బంది వెంటనే తేరుకుని.. ఆ ముద్దు పెట్టిన వ్యక్తిని గట్టిగా పక్కకు లాగి.. రెండు కొట్టారు. అయితే యువకుడు ముద్దు పెట్టినా.. రాహుల్ గాంధీ మాత్రం తన బైక్‌ను ఆపకుండా ముందుకు సాగిపోయారు.ఈ ఘటన ఆదివారం పుర్ణియా జిల్లాలో చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఓట్ చోర్ యాత్ర పేరుతో రాహుల్ గాంధీ బిహార్‌లో యాత్ర చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోంది. ఆ క్రమంలో ఈ యాత్రకు విధుల్లో భాగంగా భద్రత కల్పిస్తున్న పోలీసులతోపాటు ప్రజలు సైతం తీవ్రంగా గాయపడుతున్నారు.ఆగస్టు 16వ తేదీన ప్రారంభమైన ఈ యాత్ర.. సెప్టెంబర్ 1వ తేదీన పాట్నాలో ముగియనుంది. బిహార్ అసెంబ్లీకి మరికొద్ది నెలల్లో ఎన్నికలు జరగనున్నాయి. అలాంటి వేళ.. ఆ రాష్ట్రంలో లక్షలాది ఓట్లు గల్లంతు కావడమే కాకుండా.. భారీగా నకిలీ ఓట్లు.. ఓటర్ల జాబితాలో వచ్చి చేరాయంటూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ.. ఎన్నికల సంఘంపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం సైతం స్పందించింది. మీరు చేసిన ఆరోపణలపై అఫిడవిట్ ఇవ్వాలని.. లేకుంటే క్షమాపణలు చెప్పాలంటూ రాహుల్ గాంధీకి ఎన్నికల సంఘం సూచించింది.

# బిహార్ ఓటర్ల జాబితాలో ఇద్దరు పాకిస్థానీలు



**పాట్నా:** బిహార్ ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ విపక్షాలు తీవ్ర విమర్శల నేపథ్యంలో ఓటర్ల జాబితాలో ఇద్దరు పాకిస్థానీ మహిళలకు ఓటరు కార్డులు జారీ అయినట్టు తాజాగా వెలుగుచూసింది. ఇమ్రానా ఖానమ్ అలియాస్ ఇమ్రానా ఖాటూన్, ఫిర్దోషియా ఖానమ్ అనే ఇద్దరు మహిళలకు ఇటీవల ఓటర్ కార్డులు జారీ అయ్యాయి. దీనిపై కేంద్ర హెూం చర్యలకు దిగింది. వారి పేర్లను వెంటనే తొలగించాలని యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసింది. దీనిపై జిల్లా మెజిస్ట్రేట్ వెంటనే తక్షణ ఆదేశాలు ఇవ్వడంతో ఓటర్ల జాబితా నుంచి ఇద్దరు పాకిస్థానీ మహిళల పేర్లు తొలగించే ప్రక్రియ ప్రారంభమైంది.'నిర్దిష్ట సమాచారం మేరకు ఓటర్ల జాబితాలో ఇద్దరు పాక్ మహిళల పేర్లు కనిపించాయి. వెరిఫికేషన్ తర్వాత ఫామ్-7ను పూర్తి చేసి వారి పేర్లు తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. హెూం మంత్రిత్వ శాఖ నుంచి మాకు ఈ మేరకు ఆదేశాలు వచ్చాయి' అని భాగల్పూర్ డీఎం డాక్టర్ నావల్ కిషోర్ చౌదరి తెలిపారు. అయితే ఈ కేసుకు సంబంధించి మరిన్ని వివరాలు ఆయన వెల్లడించలేదు.హెూం మంత్రిత్వ శాఖ విచారణ ప్రకారం, ఇమ్రానా ఖానమ్ అలియాస్ ఇమ్రానా ఖాటూన్, ఫిర్దోషియా ఖానమ్‌లకు ఓటర్ కార్డులు జారీ అయ్యాయి. ఫిర్దోషియా 1956లో మూడు నెలల వీసాపై, ఇమ్రాన్ మూడేళ్ల వీసాపై భారత్‌కు వచ్చారు. భాగల్పూరు జిల్లా లోని భికన్‌పూర్‌లో స్థిరపడ్డారు. ప్రస్తుతం ఈ ఇద్దరు మహిళలు వయోవృద్ధులు కావడంతో సరైన సమాచారం కూడా ఇవ్వలేకుండా ఉన్నారని తెలుస్తోంది. ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించాలని హెూంశాఖ ఆదేశాలతో ప్రారంభించి, నోటీసులు పంపినట్టు అధికారులు తెలిపారు.

# మాతో ఎవరూ సరితూగరు

## – అమిత్ షాకు మంత్రి కేఎన్ నెహ్రూ చురక



**చెన్నై:** డీఎంకేతో సరితూగగల పార్టీ ఏదీ లేదని రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ మంత్రి కేఎన్ నెహ్రూ కేంద్ర మంత్రి అమిత్ షాను ఉద్దేశించి పేర్కొన్నారు. తిరునల్వేలిలో శుక్రవారం సాయంత్రం జరిగిన బీజేపీ బూత్ కమిటీల సమావేశంలో అవినీతిని ప్రోత్సహిస్తున్న డీఎంకే ప్రభుత్వాన్ని వేళ్లతో సహా పీకి పారేద్దామని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు.ఈ నేపథ్యంలో, తిరునల్వేలిలో జరిగిన కార్యక్రమంలో స్పీకర్ అప్పావుతో కలసి పాల్గొన్న మంత్రి కేఎన్ నెహ్రూ మాటాడుతూ... వేళ్లతో సహా పీకి పారేసేందుకు డీఎంకే చెట్టు కాదని, కోట్లాది మంది ప్రజల మద్దతుతో నాలుగేళ్లకు పైగా సుపరిపాలన అందిస్తుందన్నారు. 15 ఏళ్లుగా తమకు గిట్టని పార్టీల ప్రభుత్వాలను వేళ్లతో పీకేయడమే బీజేపీ పని అని, డీఎంకే గురించి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను పట్టించుకోబోమన్నారు. అన్నాడీఎంకే-బీజేపీ కూటమిలో ఇంకా స్పష్టత రాలేదని, ఇప్పటికి మూడు సార్లు రాష్ట్రానికి వచ్చిన అమిత్ షా ప్రతి సభలో, సంకీర్ణ ప్రభుత్వమేనని చెబుతున్నారే కానీ, అది ఏ పార్టీ నేతృత్వంలో ఉందో చెప్పకుండా దాటవేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఎంజీఆర్‌లాగే సీఎం స్టాలిన్‌కు కూడా మహిళల ఆదరణ పెరుగుతోందని, అందువల్ల వచ్చే ఏడాది జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే మెజార్టీ స్థానాల్లో విజయం సాధించి అధికారం కాపాడుకుంటుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

# బీజేపీ-రాహుల్‌గాంధీ నాటకాన్ని నమ్మొద్దు బీహార్ ఓటర్లకు ప్రశాంత్ కిషోర్ హెచ్చరిక



**బీహార్:** ఓటర్ల ను ప్రతిపక్ష కాంగ్రెస్ అధికార బీజేపీ పార్టీలు తప్పుదోవ పట్టిస్తున్నాయని ఎన్నికల వ్యూహకర్త, జన్ సూరజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ విమర్శించారు. ఆ రెండు పార్టీలు ప్రజలు ఎదుర్కొంటున్న నిజమైన సమస్యలను వదిలేసి 'ఓట్ చోరీ' పైనే పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయని మండిపడ్డారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆర్జేడీ సూచనల ప్రకారమే నడుచుకుంటున్నారని, బీహారీల సమస్యలపై మాత్రం ఆయన దృష్టి పెట్టడంలేదని ప్రశాంత్ కిషోర్ ఆరోపించారు. ఎన్నికల వేళ రాహుల్ గాంధీని ప్రధాని నరేంద్ర మోదీ, ప్రధాని నరేంద్ర మోదీని రాహుల్ గాంధీ పరస్పరం విమర్శించుకుంటున్నారని ప్రశాంత్ కిషోర్ చెప్పారు. అదంతా ఆ రెండు పార్టీలు ఆడుతున్న నాట కమని, ఆ నాటకం ఉచ్చులో మీరు పడొద్దని ప్రజలకు పిలుపునిచ్చారు.పేదరికం, నిరుద్యోగం, వలసలు, సరైన విద్యా సౌకర్యాలు లేకపోవడం లాంటివి బీహార్‌లో అసలైన సమస్యలని, ప్రధాన పార్టీలు ఈ సమస్యలను గాలికి వదిలేశాయని ప్రశాంత్ కిశోర్ విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే పార్టీలకు ప్రత్యామ్నాయంగా తాను 'జన్ సూరజ్ పార్టీ' ని స్థాపించానని చెప్పారు.

# కేంద్రమా ఇది న్యాయమా



**చెన్నై:** కేంద్ర రాష్ట్రాల మధ్య సన్నిహిత సంబంధాలను పెంపొందించేదిశగా ఎన్నో కమిటీలు ఏర్పాటైనా కేంద్రం రాష్ట్రాల హక్కులను హరించివేయడమే పనిగా పెట్టుకుందని, జీఎస్టీ ద్వారా ఎక్కువగా ఆదాయం ఇచ్చే రాష్ట్రాలకు సరిపడా నిధులను విడుదల చేయకుండా ముప్పుతిప్పలు పెట్టడం భావ్యమేనా అని ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ మండిపడ్డారు. కొత్త చట్టాలు తీసుకొచ్చి, రాష్ట్రాల హక్కులన్నింటినీ గుప్పిట్లో పెట్టుకుని ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉండే రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తోందని ఆరోపించారు.చేపాక్‌లోని కలైవానర్ అరంగంలో కేంద్ర, రాష్ట్రాల సంబంధాలపై శనివారం జరిగిన జాతీయ సదస్సులో పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాలపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం ప్రత్యేక వెబ్‌సైట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరించకూడదనే స్ఫూర్తితో 50 యేళ్ళలో సమాఖ్యవాదానికి వ్యతిరేకంగా జరిగిన సంఘటనలను అధ్యయనం చేసి, అవసరమైన రాజ్యాంగ సవరణలు చేయడానికి కేంద్ర రాష్ట్రాల మధ్య సన్నిహిత సంబంధాలను పెంపొందించే దిశగా విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కురియన్ జోసెఫ్ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీని తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. 1983లో కర్ణాటకలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం తర్వాత అప్పటి కేంద్రం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సర్కారియా నేతృత్వంలో ఓ కమిటీని ఏర్పాటు చేసిందని, ఆ కమిషన్ రాష్ట్రాలకు మరిన్ని అధికారులు కల్పించేలా తగని సిఫారసులు చేయలేదని తాను భావిస్తున్నట్లు చెప్పారు. ఆ తర్వాత ఏర్పాటైన జస్టిస్ పుంఛీ కమిషన్ కూడా నిష్పక్షపాతంగా వ్యవహరించే వారినే గవర్నర్లుగా నియమించాలని సిఫారసు చేసిందని, ఇలా వరుసగా కమిటీలు చేసిన ప్రతిపాదనలు అమలుకు నోచుకోకపోగా కేంద్రం కొత్త చట్టాలు తీసుకువచ్చి రాష్ట్రాల హక్కులను హరించి వేస్తోందని స్టాలిన్ ఆరోపించారు. ద్రవిడ ఉద్యమనేతలు పిట్టి త్యాగరాయర్, డాక్టర్ నటేశన్, డాక్టర్ టీఎం నాయర్ ఉద్యమాల ద్వారా రాష్ట్రంలో సామాజిక న్యాయాన్ని ఏర్పాటు చేశారని, వందేళ్లుగా రాష్ట్రంలో రిజర్వేషన్ల విధానాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ద్రావిడ సిద్ధాంతాల రూపకర్తలైన పెరియార్, అన్నాదురై, కరుణానిధి కూడా సమానత్వం, మహిళా హక్కుల సాధనకోసమే పోరాడారని చెప్పారు.సర్వహక్కులను హస్తగతం చేసుకున్న కేంద్రం రక్తపీడనంతో ఉండగా, రాష్ట్రాలు రక్తహీనతతో బాధపడుతున్నాయని అభివర్ణించడం సమంజసంగా ఉంటుందన్నారు. గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో సుపరిపాలనను అందిస్తున్నామని, ఆర్థికపరంగా పురోభివృద్ధి చెందుతున్న ఈ రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలపై ఇతర రాష్ట్రాలు దృష్టిసారిస్తున్నాయని, రాష్ట్రాలు స్వయం ప్రతిపత్తి కలిగి ఉండాలన్నదే తమ ఆశయమన్నారు. నాలుగేళ్లుగా కేంద్రం ఎన్నిరకాలుగా ఇబ్బందులు పెట్టినా రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి ద్రావిడ తరహా సుపరిపాలన అందిస్తున్నామన్నారు.

# ఓటమికి తప్పుడు సాకులు చెప్పొద్దు రాజ్‌ఠాక్రేకు సీఎం క్లాస్



**ముంబై:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను మహారాష్ట్ర నవనిర్మాణ సేన చీఫ్ రాజ్ ఠాక్రే సమర్ధించడంపై ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తప్పుపట్టారు. ఎన్నికల వైఫల్యంపై నిజమైన కారణాలను అన్వేషించకుండా తన మద్దతుదారులను ఠాక్రే తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు.'వాళ్లు తమను తాము స్వాంతన పరుచుకునేందుకు, ఎన్నికల్లో నెగ్గిఉండేవాళ్లమంటూ కార్యకర్తలకు చెప్పే ప్రయత్నాలు చేస్తున్నారు. ఓటమికి కుట్ర జరిగిందంటూ చెప్పుకోవడం ద్వారా కార్యకర్తలు చెదిరిపోకుండా చూడాలనుకు ంటున్నారు' అని ఫడ్నవిస్ అన్నారు. అబద్ధాలు చెప్పడం, ప్రజలను అవమానించడం మాననంత కాలం వాళ్లు ఎన్నికల్లో గెలవలేరని పేర్కొన్నారు.రాజ్‌ఠాక్రే ఏమన్నారు?రాహుల్ గాంధీ వివాదాస్పద 'ఓట్ చోరీ' ఆరోపణలను పుణేలో శనివారంనాడు జరిగిన పార్టీ సమావేశంలో రాజ్‌ఠాక్రే సమర్ధించారు. ఎన్నికల్లో అవకతవకలు కొత్త అంశమేమీ కాదని, 2016-17లో కూడా ఇలాంటి ఆందోళనలే వ్యక్తమయ్యాయని అన్నారు. 2014 నుంచి ఎన్నికల అవకతవకలు, అక్రమాలతోనే ప్రభుత్వాలు ఏర్పడ్డాయని ఆరోపించారు.ఆ రెండూ చేయని రాహుల్బీజేపీ ఎన్నికల్లో గెలవడానికి ఎన్నికల కమిషన్ సహకరిస్తోందని రాహుల్ గాంధీ ఇటీవల జరిపిన మీడియా సమావేశంలో విమర్శించారు. కర్ణాటకలోని మహదేవపుర నియోజకవర్గంలో అవకతలు జరగడాన్ని ప్రస్తావిస్తూ, ఓటర్ల జాబితాలో లక్షలకు పైగా నకిలీ ఓట్లు చేర్చారని అన్నారు. అయితే ఈ ఆరోపణలను ఎన్నికల కమిషన్ తోసిపుచ్చింది. తన ఆరోపణలపై రాహుల్ అఫిడవిట్ సమర్పించాలని, అలా కానీ పక్షంలో బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. అయితే రాహుల్ ఇంతవరకూ ఆ రెండూ చేయలేదు. ఓట్ చోరీ కొనసాగిస్తూ బిహార్‌లో 'ఓటర్ అధికార్ యాత్ర'ను నిర్వహిస్తున్నారు.

# టారిఫ్‌లతో అమెరికాకు ఎంత ప్రయోజనం కలుగుతుందంటే



**అమెరికా:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల విధింపుతో ప్రపంచ వాణిజ్యం అస్తవ్యస్తంగా మారిపోయింది. తమపై కూడా ధరాభారం పెరుగుతుందన్న భయం అమెరికా ప్రజల్లో వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో టారిఫ్‌ల ద్వారా అమెరికాకు కలిగే ప్రయోజనం గురించి అక్కడి చట్టసభల ఆధ్వర్యంలో ఓ అధ్యయనం జరిగింది. దీనికి సంబంధించిన విషయాలను శుక్రవారం విడుదల చేశారు.అమెరికా కాంగ్రెస్ బడ్జెట్ ఆఫీస్ అంచనా ప్రకారం, ట్రంప్ సుంకాలు ఇలాగే కొనసాగితే వచ్చే పదేళ్లల్లో విత్తలోటు సుమారు 3.3 ట్రిలియన్ డాలర్ల మేర తగ్గే అవకాశం ఉంది. అంతేకాకుండా, ప్రభుత్వం చెల్లించాల్సిన వడ్డీల్లో కూడా 0.7 ట్రిలియన్ డాలర్ల మేర కోత పడుతుంది. అయితే, సుంకాలు ఇదే స్థాయిలో కొనసాగే అవకాశాలు కూడా తక్కువని బడ్జెట్ ఆఫీసు అధికారులు అభిప్రాయపడుతున్నారు. వివిధ దేశాలతో అమెరికా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటుండటంతో సుంకాలు తగ్గుతాయని చెబుతున్నారు.అమెరికా ట్రెజరీ లెక్కల ప్రకారం, ప్రస్తుతం ప్రభుత్వంపై మొత్తం అప్పుల భారం 37.18 ట్రిలియన్ డాలర్లు. ఏటా ఈ అప్పుల బెడద పెరుగుతూనే ఉంది. మరోవైపు, ఆదాయానికి మించి ఖర్చులు పెట్టడం మినహా అమెరికా ప్రభుత్వం ముందు మరో ప్రత్యామ్నాయం లేదు.ఈ నేపథ్యంలో అధిక ఖర్చులకు చట్టసభలు ప్రభుత్వానికి అనుమతిస్తూనే ఉన్నాయి. ఫలితంగా అప్పుల భారం అంతకంతకూ పెరుగుతోంది. ఈసారి ఖర్చులకు సంబంధించిన డెడ్‌లైన్ సెప్టెంబర్‌లో ఉంది. అప్పటికి అమెరికా కాంగ్రెస్ అదనపు ఖర్చులకు అనుమతించని పక్షంలో ప్రభుత్వ మొత్తం షట్ డౌట్ అయ్యే ప్రమాదం ది.ప్రస్తుతం అమెరికా ఇతర దేశాలపై విధిస్తున్న సగటు సుంకం 16.7 శాతంగా ఉంది. జులైలో ఇది 15.1 శాతంగా ఉండేది. ఇప్పటివరకూ సుంకాల రూపంలో అమెరికా ఖజానాకు 26 బిలియన్ డాలర్లు చేరాయని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ అంచనా వేసింది. గతేడాదితో పోలిస్తే ఇది అనేక రెట్లు ఎక్కువని తేల్చింది.

# క్రికెట్‌కు వీడ్కోలుకు పలికిన ఛెతేశ్వర్ పుజారా

భారత క్రికెట్‌కు 'నయా వాల్'గా పేరు గాంచిన సీనియర్ టెస్ట్ ప్లేయర్ ఛెతేశ్వర్ పుజారా అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్‌ను ప్రకటించాడు. ఈ విషయాన్ని ఆయన సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. 2023లో ఆస్ట్రేలియా పర్యటనలో జట్టు నుంచి చోటు కోల్పోయిన తర్వాత పుజారా గత కొన్నాళ్లుగా ఫామ్ లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే. దీంతో అతను తిరిగి జట్టులోకి రావడం కష్టంగా మారింది. దేశవాళీ క్రికెట్‌లో మంచి ప్రదర్శనలు చేసినప్పటికీ, సెలెక్టర్ల నుంచి పిలుపు రాలేదు. దీంతో ఇకపై తనకు జట్టులో చోటు దక్కడం కష్టమని భావించిన అతడు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇక పుజారా నిర్ణయాన్ని పలువురు క్రికెటర్‌లు స్వాగతిస్తున్నారు.కెరీర్ పరంగా చూసుకుంటే.. పుజారా 103 టెస్ట్ మ్యాచ్‌లు ఆడగా.. 43.60 సగటుతో మొత్తం 7,195 పరుగులు చేశారు. ఇందులో 19 సెంచరీలు మరియు 35 అర్ధ సెంచరీలు ఉన్నాయి. 2018-19లో ఆస్ట్రేలియా గడ్డపై జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో పుజారా అద్భుతమైన ప్రదర్శన కనబరిచి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు గెలుచుకున్నారు. ఆ సిరీస్‌లో మొత్తం 521 పరుగులు చేసి, భారతదేశం తొలిసారిగా ఆస్ట్రేలియాలో టెస్ట్ సిరీస్‌ను గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషించారు. అయితే టెస్ట్‌లలో రాణించిన పుజారా వన్డేలలో రాణించలేక పోయాడు. తన క్రికెట్ కెరీర్‌లో కేవలం 5 వన్డేలు మాత్రమే ఆడారు. క్రీజులో ఎక్కువ సేపు నిలబడి ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించే



పుజారాని చూసి రాహుల్ ద్రవిడ్ తర్వాత, పుజారాను 'నయా వాల్' అని పిలిచేవారు.

# ఉత్తుత్తి మాటలే కేంద్ర ప్రభుత్వ పన్ను సంస్కరణలతో ప్రయోజనం అంతంతే

న్యూఢిల్లీ, : దేశానికి, దేశ ప్రజలకు మరింత ప్రయోజనం చేకూర్చేందుకే ఈ సంస్కరణలంటూ ఊదరగొడుతూ వస్తున్న మోదీ సర్కారు.. గడిచిన 11 ఏండ్లలో తీసుకున్న ఏ నిర్ణయంతోనూ ఎవరికీ పెద్దగా ఒనగూరిన లాభమేమీ లేకపోవడం గమనార్హం. ముఖ్యంగా పన్నుల విషయానికొస్తే.. కార్పొరేషన్, వ్యక్తిగత ఆదాయ పన్ను (ఐటీ)ల్లో కోతలు పెట్టినా.. సంపద పన్ను రద్దు చేసినా ఫలితం శూన్యమేనన్న అభిప్రాయాలున్నా యి. ఎల్‌టీసీజీ, కొత్త ఐటీ చట్టానిదీ ఇంతే.ఇదీ సంగతి.అన్నింటా తన వారికి, తన రాష్ట్రానికి పెద్దపీట వేయడం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకే చెల్లిందని చెప్ప వచ్చు. గతంలో జరిగిన తన సౌదీ అరేబియా పర్యటనలో స్వరాష్ట్రం గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీలో ఆ దేశ సావరిన్ ఫండ్ పీఐఎఫ్ కార్యా లయం పెట్టేందుకు వీలుగా చట్టాన్నైతే సవరించేశారు మరి. డివిడెండ్, వడ్డీ, దీర్ఘకాలిక మూలధన లాభాలపై పన్నుల నుంచి పీఐఎఫ్‌కు మినహాయింపు కల్పించడం విశేషం.




వినియోగం, సేవింగ్స్ పెరిగాయాకేంద్రంలో మోదీ సర్కారు అధికారంలోకి వచ్చిన 2014-15 నుంచి 2024-25 వరకు ఈ పదేండ్లలో దేశ జీడీపీ కంటే డిమాండ్‌లో వాస్తవిక వృద్ధిరేటు సగటు తక్కువగానే ఉంటున్నది. జీడీపీ 6.2 శాతంగా ఉంటే.. వినియోగం వృద్ధి 6.1 శాతంగానే ఉన్నది. తయారీ రంగానిదీ ఇంతే. ఇక పొదుపు విషయానికొస్తే.

# డీమార్ట్ బంపర్ పండుగ ఆఫర్స్

పండుగలు వస్తున్నాయంటే చాలు, షాపింగ్ మాల్స్‌లో ఆఫర్ల హోరు మొదలవుతుంది. ఈసారి వినాయక చవితిని పురస్కరించుకుని డీమార్ట్ వినియోగదారులకు బంపర్ ఆఫర్లు అందిస్తోంది. కేవలం సగం ధరకే అనేక ఉత్పత్తులు అందుబాటులోకి తీసుకొచ్చింది. మరి ఈ పండుగ సీజన్‌లో ఏయే ఉత్పత్తులపై ఎలాంటి డిస్కౌంట్లు ఉన్నాయో చూద్దాం.సగం ధరకే గ్రాసరీ స్, పప్పులువంటగదికి కావాల్సిన నిత్యావసరాలపై భారీ డిస్కౌంట్లు ఉన్నాయి. ఆర్గానిక్ కందిపప్పు (1 కేజీ) అసలు ధర రూ. 365 కాగా.. డీమార్ట్‌లో రూ. 182కే కొనుగో లు చేయవచ్చు. అదేవిధంగా సఫోలా మీల్ మేకర్ రూ. 150 నుంచి రూ. 75కి, ఎపిస్ క్లాసిక్ సీడెడ్ ఖర్జూరాలు (అర కేజీ) రూ. 199 నుంచి రూ. 99కి తగ్గాయి. ఈస్ట్రన్ కారం పొడి (అర కేజీ) కూడా రూ. 200 నుంచి రూ. 100కే లభిస్తోంది. పప్పులు, మసాలాలు వంటివి సగం ధరకే అందుబాటులో ఉండటం గమనార్హం.చాక్లెట్స్, బిస్కెట్స్‌పై భారీ ఆఫర్స్చిల్లల కోసం చాక్లెట్లు, బిస్కెట్లు కొనేందుకు ఇదే సరైన సమయం. సన్ ఫీస్ట్ డార్క్ ఫ్యాంటసీ యమ్మీఫిల్ పై ప్యాకెట్ రూ. 180 నుంచి కేవలం రూ. 83కే లభిస్తోంది. బ్రిటానియా గుడ్‌డే చోకోచిప్స్ (400 గ్రాములు) ప్యాకెట్ రూ. 150 నుంచి రూ. 75కి, కరాచీ చాయ్ బిస్కెట్ (400 గ్రాములు) రూ. 180 నుంచి రూ. 90కి తగ్గాయి. సువ వారు 100 రకాల బిస్కెట్లు, చాక్లెట్లు ఇలాగే సగం ధరకే లభిస్తున్నాయి.తక్కువ ధరలో.ఈ నెల డీమార్ట్‌లో అత్యధికంగా అమ్ముడవుతున్న వా టిలో కొన్ని ఉత్పత్తులు సగం ధరకే లభిస్తున్నాయి. ఉదాహరణకు.. రూ. 120 విలువైన బ్రిటానియా జిమ్ జామ్ పాప్స్ కుకీస్ రూ. 60కే, అలాగే రూ. 460 ఉండే బ్రిటానియా చీజ్ స్లైసెస్ రూ. 230కే లభిస్తు న్నాయి. ఇంటి శుభ్రతకు వాడే సాని ఫ్రెష్ టాయిలెట్ క్లీనర్ రూ.




225కి బదులు రూ. 112కే అందుబాటులో ఉంది. ఆరోగ్యకరమైన ఆహారం కోసం చూసేవారికి.. రూ. 320 విలువైన యోగా బార్ మిల్లెట్ మ్యూస్లీ నట్స్ రూ. 160కి, బికాజీ చౌపతీ బేల్‌పురి (110 గ్రాములు) రూ. 49కి బదులు రూ. 24కే లభిస్తున్నాయి.కిచెన్ అప్లియాన్సెస్‌పై..కిచెన్‌కు అవసరమైన పెద్ద వస్తువులపైనా భారీ డిస్కౌంట్లు ఉన్నాయి. బటర్‌ఫ్లై స్టెయిన్‌లెస్ స్టీల్ కుక్కర్ (5.5 లీటర్లు) అసలు ధర రూ. 4,851 కాగా, ఇప్పుడు కేవలం రూ. 1,949కే లభిస్తోంది, అంటే రూ. 2,902 ఆదా చేసుకోవచ్చు. పిజియన్ హార్డ్ ఆనోడైజ్డ్ ప్రెషర్ కుక్కర్ (3 లీటర్లు) రూ. 3,445 నుంచి రూ. 1,699కి తగ్గింది. అంతేకాకుండా పర్సనల్ కేర్ ఉత్పత్తులైన చందన్ స్పర్శ సోప్ (150 గ్రా. 4 ప్యాక్) రూ. 220 నుంచి రూ. 110కి, లైఫ్‌బాయ్ లెమన్ అలో ఫ్రెష్ సోపులు (125 గ్రా. 7 ప్యాక్) రూ. 370 నుంచి రూ. 185కి లభిస్తున్నాయి. సంతూర్ ప్యూర్ గ్లో బాతింగ్ బార్ (125 గ్రా. 4 ప్యాక్) రూ. 405కి బదులు రూ. 202కే అందుబాటులో ఉన్నాయి. ఇంకా గ్రేస్, వివెల్, ఖాదీ వంటి బ్రాండ్ల ఉత్పత్తులు కూడా సగం ధరకే లభిస్తున్నాయి.మొత్తంగా ఈ వారం డీమార్ట్‌లో గ్రాసరీలు, కిచెన్ అప్లియాన్సెస్, పర్సనల్ కేర్ ఉత్పత్తులు, ఫర్నిచర్, డెకార్ వంటి దాదాపు అన్ని రకాల వస్తువులపై 50శాతానికి పైగా డిస్కౌంట్లు లభిస్తున్నాయి. కొన్ని ఉత్పత్తులపై 60-70శాతం వరకు డిస్కౌంట్ కూడా ఉంది. ఇది నెలాఖరు, పైగా పండుగ సమయం కావడంతో స్టాక్‌ను క్లియర్ చేయడానికి డీమార్ట్ ఈ భారీ ఆఫర్లను ప్రకటించిందని తెలుస్తోంది. కాబట్టి ఈ వారంలో షాపింగ్ చేయాలనుకునేవారు ఈ ఆఫర్లను సద్వినియోగం చేసుకోవచ్చు..

# వరల్డ్ కప్ లక్ష్యంగా వైజాగ్ క్యాంప్ భారత 'ఏ' జట్టుతో రెండు డే-నైట్ మ్యాచ్‌లు

సొంతగడ్డపై జరుగబోయే వన్డే వరల్డ్ కప్‌లో భారత మహిళల జట్టు ఫేవరెట్‌గా బరిలోకి దిగనుంది. స్థానిక పరిస్థితులను సొమ్ము చేసుకొని ఛాంపియన్లుగా నిలవాలని హర్మన్ ప్రీత్ కౌర్ బృందం గట్టిగానే అనుకుంటోంది. అనుకోవడమే కాదు.. ఈ మెగా టోర్నీ సన్నద్ధతను మరో రెండు రోజుల్లో ప్రారంభించనుంది. హర్మన్‌ప్రీత్ నేతృత్వంలో స్క్వాడ్‌లోని సభ్యులు విశాఖపట్టణంలోని శిక్షణ శిబిరంలో రాటుదేలనున్నారు. ఆస్ట్రేలియాతో సిరీస్‌కు ముందు వారం రోజుల పాటు జరిగే ఈ ట్రైనింగ్ క్యాంప్‌లో తమ మెలకువలకు మెరుగులు దిద్దుకోనున్నారు.వరల్డ్ కప్‌లో వైజాగ్ వేదికగా టీమిండియా రెండు కీలక మ్యాచ్‌లు ఆడనుంది. వీటిలో ఒకటి దక్షిణాఫ్రికాతో అక్టోబర్ 9న, రెండోది ఆస్ట్రేలియాతో అక్టోబర్ 12న. లీగ్ దశలో ఈ రెండింటా విజయం సాధిస్తే భారత్ ముందంజ వేసే అవకాశముంది. అందుకే వైజాగ్ స్టేడియం పిచ్, వాతావరణం మీద అవగాహనకు ఈ



శిక్షణ శిబిరం ఉపయోగపడుతుంది. అయితే.. వరల్డ్ కప్ స్క్వాడ్‌లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్, వైస్ కెప్టెన్ స్మృతి మంధాన, ఆల్‌రౌండర్ స్నేహ్ రానా.. ఈ ముగ్గురికి మాత్రమే గతంలో (2014లో) ఈ మైదానంలో ఆడిన అనుభవం ఉంది. కాబట్టి.. మిగతావాళ్లకు ఇక్కడి పరిస్థితులు అర్థమయ్యేలా వారం రోజులు ఈ ట్రైనింగ్ క్యాంప్ నిర్వహిస్తోంది బీసీసీఐ.

# యూఎస్ యుద్ధం నుంచి గ్రాండ్‌స్లామ్ టోర్నీ

టైటిల్ ఫేవరేట్లుగా అల్కరాజ్, సిన్నర్

సీజన్ ఆఖరి గ్రాండ్‌స్లామ్ టోర్నీ యూఎస్ ఓపెన్ యుద్ధానికి సమయం ఆసన్నమైంది. ఆది వారం నుంచి న్యూయార్క్‌లోని బిల్లీజీన్ నేషనల్ స్టేడియంలో యూఎస్ గ్రాండ్‌స్లామ్ టోర్నీకి తెరలేవనుంది. గతానికి భిన్నంగా ఈసారి మిక్స్‌డ్ డబుల్స్ ద్వారా టోర్నీకి కొత్త కల రాగా, టైటిల్ వేట కోసం స్పెయిన్ నయా బుల్ కాంర్లోస్ అల్కరాజ్, ఇటలీ యువ సంచలనం జానిక్ సిన్నర్ సై అంటే సై అంటున్నారు. కోర్టులో కొదమ సింహాల్లా తలపడే ఈ ఇద్దరి మధ్య పోరు అభిమానులను మునివేళ్లపై నిలబెట్టడం ఖాయంగా కనిపిస్తున్నది. ప్రపంచ టాప్-2 ప్లేయర్లుగా కొనసాగుతున్న సిన్నర్, అల్కరాజ్ మరోమారు యూఎస్ ఓపెన్ టైటిల్‌పై కన్నేశారు. ఇటీవలే వింబుల్డన్ గెలిచి సిన్నర్ మంచి జోరు మీదుంటే తానేం తక్కువ కాదంటూ అల్కరాజ్ సంకేతాలు పంపుతున్నాడు.యూఎస్ ఓపెన్‌కు సన్నాహకంగా జరిగిన సిన్సినాటీ టోర్నీలో అల్కరాజ్‌ను టైటిల్ వరించగా, తుదిపోరులో సిన్నర్ అనారోగ్యంతో అర్థాంతరంగా వైదొలిగాడు. సిన్నర్, అల్కరాజ్ చివరి ఏడు గ్రాండ్‌స్లామ్ టోర్నీ టైటిళ్లను పంచుకున్నారంటే వారి మధ్య పోటీ ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇటీవలి ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్ పోరు అభిమానులకు



పసందైన విందు అందించింది. సిన్నర్ గెలుస్తాడనుకున్న టైటిల్‌ను కడదాకా పోరాడి టైబ్రేక్‌లో సొంతం చేసుకున్న అల్కరాజ్ అందరి చేత శభాష్ అనిపించుకున్నాడు. ఐదున్నర గంటల పాటు సుదీర్ఘంగా సాగిన తుది సమరం సుదీర్ఘమైన ఫ్రెంచ్ ఓపెన్ చరిత్రలో ఒక మరుపురాని మ్యాచ్‌గా నిలిచిపోయింది.చిక్కినట్లే చిక్కి చేజారిన ఫ్రెంచ్ ఓపెన్ ఓటమికి ప్రతీకారాన్ని సిన్నర్ వింబుల్డన్‌లో తీర్చుకున్నాడు. పచ్చని పచ్చికపై స్పెయిన్ బుల్ అల్కరాజ్‌కు కళ్లెం వేస్తూ వింబుల్డన్ ట్రోఫీని ముద్దాడాడు. చివరి గ్రాండ్‌స్లామ్ అయిన యూఎస్ ఓపెన్ టైటిల్ ఈ ఇద్దరిలో ఎవరికి దక్కుతుంది అనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు దిగ్గజ ప్లేయర్ నోవాక్ జొకోవిచ్ రికార్డు స్థాయిలో 25వ టైటిల్‌పై కన్నేశాడు. ఎలాగైనా టైటిల్ కైవసం చేసుకోవాలన్న పట్టుదలతో ఉన్న ఈ సెర్బియా యోధుడికి కొత్త కుర్రాళ్లు సిన్నర్, అల్కరాజ్ నుంచి ప్రమాదం పొంచి ఉంది. మరోవైపు మహిళల సింగిల్స్‌లో అరీనా సబలెంకా, ఇగా స్వియాటెక్, కొకో గాఫ్ టైటిల్‌ను ఒడిసిపట్టుకునేందుకు సిద్ధంగా ఉన్నారు.

# బంపర్ ఆఫర్ అంటే ఇదీ అతి తక్కువ ధరకే డైలీ 3 డేటా 84రోజుల వ్యాలిడిటీ

గత కొంత కాలంగా బీఎస్ఎన్ఎల్ మంచి మంచి ఆఫర్లతో కస్టమర్లను అట్రాక్ట్ చేస్తుంది. ఇప్పటికే చాలా మంది బీఎస్ఎన్ఎల్ వైపు మళ్లారు. ఎయిర్ టెల్, జియో కంపెనీలు ఏడాది క్రితం రీఛార్జ్ ధరలు పెంచడంతో చాలా మంది బీఎస్ఎన్ఎల్‌కు పోర్ట్ అయ్యారు. ఇప్పుడు ఈ ప్రభుత్వ సంస్థ ఓ అద్భుతమైన ప్రీపెయిడ్ ప్లాన్ ను తీసుకొచ్చింది. ఈ ప్లాన్‌లో డేటా, కాలింగ్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. దీని వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.84 రోజులు.. 3జీబీ డేటా.బీఎస్ఎన్ఎల్ తన అధికారిక సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ఈ కొత్త ప్లాన్ గురించి వెల్లడించింది. ఈ ప్లాన్ 84 రోజుల వ్యాలిడిటీతో అందుబాటులో ఉంది. అన్‌లిమిటెడ్ కాల్స్, ప్రతి రోజూ 3జీబీ హై-స్పీడ్ డేటా లభిస్తుంది. దీంతో పాటు ఈ ప్లాన్‌లో రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు వస్తాయి. అయితే ఈ ప్లాన్ ధర కేవలం రూ.599 మాత్ర మేనని బీఎస్ఎన్ఎల్ వెల్లడించింది. ఇంత తక్కువ ధరతో ఇతర ఏ నెట్‌వర్క్ ఇటువంటి ప్లాన్ అందించడం లేదు.రూ.1కే సిమ్.. డేటా, కాలింగ్‌ఈ అద్భుతమైన ప్లాన్‌తో పాటు బీఎస్ ఎన్ఎల్ మరో




బంపర్ ఆఫర్‌ను కూడా కొనసా గిస్తోంది. కొంతకాలం క్రితం కంపెనీ ప్రకటిం చిన ఫ్రీడమ్ ఆఫర్ కింద వినియోగదారులు కేవలం రూ.1కే బీఎస్ఎన్ఎల్ సిమ్ కార్డును పొందవచ్చు. సిమ్ కార్డ్ మాత్రమే కాదు, ఈ ఆఫర్‌తో 30 రోజుల వ్యాలిడిటీతో రోజుకు 2జీబీ డేటా, ఏ నెట్‌వర్క్‌కైనా అన్‌లిమిటెడ్ కాల్స్ సౌకర్యం కూడా లభిస్తుంది. అయితే ఈ ఆఫర్ ఆగస్టు 31 వరకు మాత్రమే చెల్లుతుంది. ప్రైవేట్ టెలికాం కంపెనీలకు గట్టి పోటీ ఇచ్చేందుకు బీఎస్ఎన్ఎల్ ఇలాంటి ఆకర్షణీయమైన ప్లాన్‌లతో ముందుకు వస్తోంది.

# కేరళలో అర్జెంటీనా మ్యాచ్


కొచ్చి: భారత ఫుట్‌బాల్ అభిమానులకు శుభవార్త! తాము ఎంతగానో ఆరాధించే ఆధునిక ఫుట్‌బాల్ దిగ్గజం, సాకర్ స్టార్ లియోనల్ మెస్సీ నేతృత్వంలోని అర్జెంటీనా..భారత్‌లో మ్యాచ్ ఆడబోతున్నది. ఈ ఏడాది నవంబర్‌లో కేరళలో జరిగే ఫిఫా ఫ్రెండ్లీ మ్యాచ్‌లో అర్జెంటీనా టీమ్ బరిలోకి దిగుతున్నది. కొచ్చి లేదా తిరువనంతపురం వేదికగా నవంబర్ 10 నుంచి 18వ తేదీ మధ్యలో జరిగే మ్యాచ్‌లో స్థానిక ఫుట్‌బాల్ టీమ్‌తో అర్జెంటీనా ఆడనుంది.ఈ విషయాన్ని కేరళ క్రీడాశాఖ మంత్రి అబ్దుర్‌రెహమన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నాడు. 'లియోనల్ స్కాలోని కెప్టెన్సీలోని అర్జెంటీనా టీమ్ ఈ ఏడాది రెండు ఫిఫా ఫ్రెండ్లీ మ్యాచ్‌లు ఆడనుంది. అక్టోబర్‌లో అమెరికాలో జరిగే మ్యాచ్‌లో పాటు నవంబర్‌లో భారత్‌లో మరో మ్యాచ్ ఆడుతుంది' అని అర్జెంటీనా ఫుట్



బాల్ అసోసియేషన్ తమ అధికారిక ఎక్స్‌లో పోస్ట్ చేసింది.2022లో జరిగిన ఫిఫా ప్రపంచకప్ టోర్నీలో అర్జెంటీనా విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ఫైనల్లో మెస్సీసేన..ఫ్రాన్స్‌పై చిరస్మరణీయ విజయం సాధించింది

# స్థిరంగా బంగారం ధరలు

ఆగస్టు 24 ఆదివారం రోజున 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 1,01,620 గా ఉంది. అదే విధంగా 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 93,150 గా ఉంది.నేడు ఆగస్టు 24 ఆదివారం రోజున 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 1,01,620 గా ఉంది. అదే విధంగా 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 93,150 గా ఉంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01,620 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,150 వద్ద ఉంది. విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01,620 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,150 వద్ద ఉంది.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01,620 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,150 వద్ద ఉంది. విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01,620 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01,620 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,150 వద్ద ఉంది.



సోమవారం,
25 ఆగస్టు 2025

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# పవన్ కళ్యాణ్ 'ఓజీ'పై భారీ అంచనాలు అప్పుడే అడ్వాన్స్ బుకింగ్స్ కూడా మొదలు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో రూపొందిన హిస్టారికల్ వార్ డ్రామా 'హరిహర వీరమల్లు' ప్రేక్షకుల అంచనాలను అందుకోలేకపోయినప్పటికీ, ఇప్పుడు ఆయన అభిమానులు 'ఓజీ' సినిమాపై భారీ ఆశలు పెట్టుకున్నారు. ఈ సినిమాకు సంబంధించి ఇటీవల కొన్ని పుకార్లు చక్కర్లు కొట్టినా, చిత్ర బృందం వాటికి చెక్ పెట్టింది. 'ఓజీ' సినిమా ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 25న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో అమెరికాలోని ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ప్రత్యంగిరా సినిమాస్ ప్రకటించిన వివరాల ప్రకారం, ఆగస్టు 29 నుండి అక్కడ అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కానున్నాయి. ఇక సెప్టెంబర్ 24న ప్రీమియర్ షోలు జరగనున్నాయి. దీంతో సినిమా విడుదలపై ఎటువంటి జాప్యం లేదని స్పష్టమవుతోంది. అమెరికాలో మాత్రమే కాదు, ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోనూ ఈ సిని మాకు భారీ స్థాయిలో బజ్ కనిపిస్తోంది. హరిహర వీరమల్లు ఫలితం ఎలా ఉన్నా, పవన్ కళ్యాణ్‌కి ఉన్న క్రేజ్‌తో పాటు 'ఓజీ' ట్రైలర్లు, పాటలు సినిమాపై అంచనాలను పెంచాయి. సినిమాకు సంగీత దర్శకుడు తమన్ అందించిన ట్యూన్స్ ఇప్పటికే అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా 'నెత్తురుకు మరిగిన హంగ్రీ చీతా' పాటతో మొదలైన హైప్, ఇటీవల విడుదలైన 'ఫైర్ స్టోమ్' పాటతో మరింత పెరిగింది. దర్శకుడు సుజీత్ స్టైలిష్ టేకింగ్, పవన్ పవర్‌ఫుల్ లుక్ సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి. గ్యాంగ్‌స్టర్ షేడ్స్ ఉన్న పాత్రలతో పవన్ ఎప్పుడూ హిట్ అందుకుంటున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు 'ఓజీ'లో ఓజస్ అనే పాత్రలో పవన్ మరోసారి యాక్షన్ మోడ్‌లో కనిపించనున్నాడు. ఇప్పటివరకు విడుదలైన ప్రచార చిత్రాలే అభిమానుల్ని ఫుల్ ఎగ్జైట్ చేశాయి. ఈ సినిమాను డివివి ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత డీవీవీ దానయ్య,




ఆయన కుమారుడు దాసరి కళ్యాణ్ కలిసి నిర్మిస్తున్నారు. హీరోయిన్‌గా ప్రియాంక మోహన్ నటిస్తుండగా, ప్రకాశ్ రాజ్, శ్రీయా రెడ్డి వంటి కీలక నటులు ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. సెప్టెంబర్ 25న 'ఓజీ' థియేటర్లలోకి రాబోతున్న నేపథ్యంలో, ఫ్యాన్స్ సంబరాలు ఇప్పటి నుంచే మొదలయ్యాయి. రీల్‌లోనే కాదు, రియల్‌లోనూ పవర్ స్టార్ పవర్ చూపించబోతున్నారని అభిమానులు విశ్వాసంతో ఎదురుచూస్తున్నారు.

# ఎన్టీఆర్ హృతిక్ రోషన్ 'వార్ 2' డిజాస్టర్‌పై జోరుగా చర్చలు ఆర్జీవీ షాకింగ్ కామెంట్స్

బాలీవుడ్ దిగ్గజ నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై, అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రూపొందిన మల్టీస్టారర్ సినిమా 'వార్ 2'. ఈ చిత్రం ఆగస్టు 14న గ్రాండ్‌గా విడుదలైన సంగతి తెలిసిందే. యంగ్ టైగర్ ఎన్టీఆర్ మరియు హృతిక్ రోషన్ కలిసి నటించిన ఈ చిత్రం భారీ అంచనాల నడుమ విడుదలై, అనూహ్యంగా మిక్స్‌డ్ టాక్ ఎదుర్కొంటూ తీవ్ర విమర్శల పాలైంది. స్పై యాక్షన్ జానర్‌లో రూపొందిన ఈ చిత్రంలో ఎన్టీఆర్ పాత్రను చాలా తక్కువగా చూపించారని, ఆయన క్యారెక్టర్ అంత స్ట్రాంగ్‌గా లేదని ఫ్యాన్స్ అభిప్రాయపడు తున్నారు. "ఇలాంటి కథకు ఎన్టీఆర్ తన టైమ్ వేస్ట్ చేసుకున్నాడు" అంటూ పలువురు అభిమానులు సోషల్ మీడియాలో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ మూవీ తెలుగు వెర్షన్ హక్కులను సితార ఎంటర్టైన్మెంట్స్ అధినేత సూర్యదేవర నాగవంశీ కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. అయితే సినిమా డిజాస్టర్ కావడంతో రూ. 40 కోట్ల వరకు నష్టం వాటిల్లినట్టు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. తెలుగులోనే కాదు, హిందీలో కూడా సినిమాకి ఆశించిన స్థాయి ఆదరణ రాకపోవడంతో బాలీవుడ్ ట్రేడ్ వర్గాలు సినిమాపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. భారీ స్టార్ కాస్టింగ్ ఉన్నప్పటికీ, చప్పగా సాగే స్క్రీన్‌ప్లే, అసంబద్ధమైన సన్నివేశాలు ప్రేక్షకులను విసిగించాయన్నది వారి అభిప్రాయం. ఈ నేపథ్యంలో దర్శకుడు రామ్ గోపాల్ వర్మ (ఆర్జీవీ)



తాజాగా చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. హృతిక్ రోషన్ ఎంట్రీ సీన్ జపాన్ వాళ్లతో ఫైట్ ఉంటుంది. అసలు జపాన్ మన మిత్ర దేశం. అలాంటి వారితో ఫైట్ ఎందుకు పెట్టారో అర్థం కావడం లేదు. స్పై యూనివర్స్ అంటే శత్రుదేశాలతో పోరాటాలు ఉండాలి. కానీ ఇక్కడ లాజిక్ మిస్ అయింది. సంబంధం లేని విధంగా సన్నివేశాలు రూపొందించారు. ఈ క్రమంలోనే సినిమా కథే చచ్చిపోయింది. అలాగే, హీరోల ఎలివేషన్ కోసం సీన్స్ క్రియేట్ చేయడం వల్లనే సినిమాలు ఫెయిలవుతు న్నాయి. దర్శకులు కథ విషయంలో శ్రద్ధ చూపించాలి. హీరోని గొప్పగా చూపించాలనే ప్రయత్నంలో కథని మరుస్తున్నారనే నిజాన్ని గ్రహించాలి" అని విమర్శించారు. ఆర్జీవీ వ్యాఖ్యలపై ఎన్టీఆర్ ఫ్యాన్స్ సైతం స్పందిస్తూ, "ఇది నిజం. మాస్ ఎలివేషన్ కంటే కథ, పాత్ర బలమే ముఖ్యమని చెబుతున్న మాటల్లో నిజం ఉంది" అని వ్యాఖ్యానిస్తున్నారు. మొత్తంగా 'వార్ 2' ఫలితం.. మూవీ లవర్స్‌ను నిరాశ పరచడమే కాకుండా, ఎన్టీఆర్ తదుపరి బ ా లీ వుడ్ ప్రయాణంపై ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి

# పూజా పాపను కాపాడే నాథుడే లేడా

ఇండస్ట్రీ.. ఒక రంగుల ప్రపంచం. ఇక్కడ ఎవరు ఎప్పుడు గోల్డెన్ లెగ్ అవుతారో.. ఎవరు ఎప్పుడు ఐరెన్ లెగ్ అవుతారో అనేది చెప్పడం ఎవరి వలన కాదు. ఒకప్పుడు గోల్డెన్ లెగ్ అనిపించుకున్నవారే.. ఆ తరువాత ఐరెన్ లెగ్ అనిపించుకుంటారు. ప్రస్తుతం ఇండస్ట్రీలో పూజా హెగ్డే పరిస్థితి అలానే ఉంది. స్టార్ హీరోయిన్ గా ఒక వెలుగు వెలిగిన ఈ చిన్నది.. ఇప్పుడు ఒక్క సినిమా లేక అల్లాడిపోతోంది. మాస్క్ అనే సినిమాతో ఇండస్ట్రీ ఎంట్రీ ఇచ్చింది పూజా. ఆ తరువాత ఒక లైలా కోసం అంటూ నాగచైతన్యతో జత కట్టింది. దువ్వాడ జగన్నాథం సినిమాతో అమ్మడి రేంజ్ మారిపోయింది. ఆ సినిమా ఎలాంటి విజయం అందుకుంది అనేది పక్కనపెడితే పూజా అందానికి ఇండస్ట్రీనే ఫిదా అయ్యింది. ఆ తరువాత నుంచి ఈ ముద్దుగుమ్మ ఏది పట్టుకుంటే అది బంగారం అవ్వడం మొదలుపెట్టింది. అలా అనతి కాలంలోనే స్టార్ హీరోయిన్ గా మారింది. అది మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ వరకు మాత్రమే. ఆ తరువాత సడెన్ ఆమె డౌన్ ఫాల్ మొదలయ్యింది. పాన్ ఇండియా సినిమాల నుంచి చిన్న సినిమాల వరకు.. తెలుగు నుంచి హిందీ వరకు అమ్మడు ఏది ముట్టుకుంటే అది ఫ్లాప్ అవుతూ వచ్చాయి. అరడజనుకు పైగా సినిమాల్లో పూజా నటించింది. ఏ ఒక్కటి ఆమెను మళ్లీ బౌన్స్ బ్యాక్ చేయించలేకపోయాయి. చివరికీ కూలీ కూడా. మోనికా సాంగ్ తో పూజా మళ్లీ రీఎంట్రీ ఇస్తుంది అనుకున్నారు. అందుకు తగ్గట్టే చిన్నది పావులు కూడా కదిపింది. అందులో భాగంగానే దుల్కర్ సల్మాన్ సరసన నటించే ఒక లక్కీ ఛాన్స్ పట్టేసింది. సుధాకర్ చెరుకూరి నిర్మాణంలో దుల్కర్ హీరోగా రవి నేలకుడితి అనే కొత్త దర్శకుడిని పరిచయం చేస్తూ ఒక సినిమా చేస్తున్నారు. ఆ సినిమాకు పూజా సైన్ చేసినట్లు తెలిపింది. గుంటూరు కారం నుంచి తప్పుకున్నాకా పూజా తెలుగులో ఒక్క ప్రాజెక్ట్ కూడా ఓకే చెప్పలేదు. దీంతో దుల్కర్ సినిమాపై అమ్మడు ఎన్నో ఆశలు



పెట్టుకుంది. అందుతున్న సమాచారం ప్రకారం దుల్కర్ సినిమా నుంచి కూడా పూజా తప్పుకుందని టాక్. ఆమె తప్పుకోలేదు.. వారే తీసేశారని ఇండస్ట్రీ వర్గాల గుసగుస. పూజా ప్లేస్‌లో శృతి హాసన్ ను అనుకుంటున్నారని, త్వరలోనే అధికారికంగా కూడా ప్రకటించనున్నారని టాక్ నడుస్తోంది. ఇదే కనుక నిజమైతే పూజా బ్యాడ్ లక్ ఇంకా కంటిన్యూ అవుతున్నట్టే. ఈ రేంజ్ గా ఫ్లాపుల్లో కూరుకుపోయిన పూజా పాపను పైకి లాగే నాథుడు ఎవరు అని అటు ఇండస్ట్రీ.. ఇటు అభిమానులు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. మరి ఆ సమయం ఎప్పుడు వస్తుంది అనేది తెలియాలి.

# ప్రశ్నల సుడిగుండంలో ఎన్టీఆర్

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశ్నల సుడిగుండంలో చిక్కుకున్నాడు. ఒకటి కాదు రెండు కాదు చాలా రూమర్స్ ఎన్టీఆర్ చుట్టూ తిరుగుతున్నాయి. ఇప్పటివరకు ఎన్టీఆర్ వాటిపై స్పందించింది లేదు. ట్రోల్స్ ను కంట్రోల్ చేసింది లేదు. అసలు ఇప్పటివరకు ఎన్టీఆర్ బయట కనిపించింది కూడా లేదు. ఎన్టీఆర్ విషయంలో అసలేం జరుగుతుంది. ఈ ప్రశ్నలన్నింటికీ ఎన్టీఆర్ ఇచ్చే సమాధానం ఏంటి.. ? దీని గురించే సోషల్ మీడియా అభిమానులు చర్చించుకుంటున్నారు. అసలు ఆ ప్రశ్నలు ఏంటి..? ఎన్టీఆర్ సమాధానం ఏంటి.. ? తెలుసుకుందాం. గత కొన్నిరోజులుగా ఎన్టీఆర్ కు లక్ కలిసిరావడం లేదు అంటే నిజమే అనిపిస్తుందని నెటిజన్స్ చెప్పుకొస్తున్నారు. దేవర సినిమాతో రాజమౌళి సెంటిమెంట్ ను బ్రేక్ చేసి ఇండస్ట్రీని షేక్ చేసిన ఎన్టీఆర్ వార్ 2 తో బాలీవుడ్ లోకి అడుగుపెట్టి ఘోర పరాజయాన్ని అందుకున్నాడు. కాలర్ ఎగరేసి మరీ అభిమానులకు హామీ ఇచ్చిన ఎన్టీఆర్.. ప్రేక్షకులను కాలర్ ఎత్తనివ్వకుండా చేశాడు. ఇలా చేయడం ఎన్టీఆర్ కు ఇదేమి మొదటిసారి కాదు. అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో కూడా ఎన్టీఆర్ కాలర్ ఎత్తి మరీ తన అభిమానులను తల దించుకోనివ్వను అని చెప్పాడు. కానీ అక్కడ కూడా మాటను నిలబెట్టుకోలేకపోయాడు. ఎన్టీఆర్ ఇలా మాట నిలబెట్టుకోకపోవడంతో.. అతని సినిమాలపై అభిమానులు నమ్మకాన్ని కోల్పోతున్నారు. ప్రస్తుతం అందరి చూపు డ్రాగన్ మీదనే ఉంది. ఆ సినిమాకు కూడా ఎన్టీఆర్ ఈ రేంజ్ గా చెప్తే.. ప్రేక్షకులు



నమ్ముతారా అనే అనుమానం కూడా లేకపోలేదు. ఇక దీన్ని పక్కన పెడితే.. ఈ మధ్య జరిగిన టీడీపీ ఎమ్మెల్యే వివాదం ఎంత సెన్సేషన్ సృష్టించిందో అందరికీ తెల్సిందే. తనను అంత పెద్ద మాట అన్నా కూడా ఎన్టీఆర్ నోరు మెదపలేదు. కనీసం నందమూరి కుటుంబం నుంచి ఒక్కరు కూడా రియాక్ట్ అవ్వలేదు. ఇక ఎన్టీఆర్ ఇప్పుడప్పుడే రాజకీయాల్లోకి రావాలనుకోవడం లేదు కాబట్టి ఇలాంటి విషయాలపై స్పందిస్తే అది ఇంకా పెద్ద వివాదంగా మారొచ్చు అనే ఆలోచనతో ఎన్టీఆర్ స్పందించకపోవచ్చు. కానీ, ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఊరుకోలేదు. ఒక పెద్ద ప్రెస్ మీట్ పెట్టి కడిగిపడేశారు. ఆ ప్రెస్ మీట్ అయినా ఎందుకు పెట్టారు అని అడిగాడట కానీ, సపోర్ట్ చేయలేదని టాక్. ఎందుకు ఎన్టీఆర్ ఇలా చేస్తున్నాడు అనేది ప్రస్తుతం ఫ్యాన్స్ లో ఉన్న పెద్ద ప్రశ్న. ఇక వీటితో పాటు అభిమానులను కలవరపెడుతున్న ప్రశ్న.. ఎన్టీఆర్ ఆరోగ్యానికి ఏమైంది..? మునుపెన్నడూ లేనివిధంగా ఎన్టీఆర్ బరువు తగ్గి కనిపించాడు. క్యారెక్టర్ కోసం బరువు తగ్గినా ముఖంలో ఎప్పుడు ఆ కళ పోలేదు. కానీ, ఈసారి మాత్రం ముఖం పీక్కుపోయింది. అసలు తారకేనా అనే అనుమానం వచ్చింది అంటే అతిశయోక్తి కాదు. సడెన్ గా చూసి పేషేంట్ అనుకున్నారు. డ్రాగన్ కోసం తగ్గుతున్నాడు అనుకున్నా.. ముఖం మొత్తం లోతుగా పోయి కనిపిస్తుంటే అది క్యారెక్టర్ కోసం అని ఎలా అనుకుంటామని ఫ్యాన్స్ భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. తారక్ ఏదైనా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడా అని అనుమానిస్తున్నారు.


# మిరాయి మెరుపులు




హను-మాన్'ఫేం తేజ సజ్జా నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'మిరాయ్'. ఇందులో తేజ సజ్జా సూపర్ యోధాగా కనిపించనున్నారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకుడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం 2డి, 3డి ఫార్మాట్‌లలో, ఎనిమిది భాషల్లో సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. శనివారం హీరో తేజ సజ్జా పుట్టినరోజు. ఈ సందర్భంగా మేకర్స్ ఓ కొత్త పోస్టర్‌ని విడుదల చేశారు. ఇందులో సూపర్ యోధగా తేజ సజ్జా కనిపిస్తున్నారు. ఆయన పాత్రలో ఉండే పట్టుదల, ధైర్యం, 'మిరాయి' కథలో ఉండే హై వోల్టేజ్ డ్రామాను ఈ లుక్ ప్రజెంట్ చేస్తున్నది. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలకు మంచి స్పందన వస్తున్నదని మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమా హిందీ వెర్షన్‌ను బాలీవుడ్ టాప్ ఫిల్మ్ మేకర్ కరణ్ జోహార్ విడుదల చేస్తున్న విషయం తెలిసిందే. మంచు మనోజ్ విలన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో రితికా నాయక్ కథానాయిక. శ్రియ శరణ్, జయరామ్, జగపతిబాబు ఇతరపాత్రధారులు. ఈ చిత్రానికి మాటలు: మణిబాబు కరణం, సంగీతం: గౌరహరి. ఇదిలావుంటే.. 'మిరాయ్' చిత్రాన్ని నిర్మిస్తున్న పీపుల్ మీడియా సంస్థలోనే తేజ సజ్జా మరో సినిమా చేయబోతున్నారు. ఈ సినిమా కూడా 'మిరాయ్' తరహాలో భారీగానే ఉంటుందని శనివారం నిర్మాతలు ప్రకటించారు.

# కెరీర్‌లోనే ది బెస్ట్‌గా





యువ హీరో హవీష్ కథానాయకుడిగా నక్కిన త్రినాథరావు దర్శకత్వంలో 'నేను రెడీ' అనే సినిమా రూపొందుతున్నది. కావ్య థాపర్ ఇందులో హీరోయిన్. నిఖిల కోనేరు నిర్మాత. నిర్మాణంలో ఉన్న ఈ సినిమా నుంచి కావ్య థాపర్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ సినిమాలోని తన పాత్ర ఆడియన్స్‌ని ఆకట్టుకుంటుందని, తన కెరీర్‌లోనే ది బెస్ట్‌గా ఈ సినిమా నిలుస్తుందని కావ్య చెబుతున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నదిఇందులో తన పాత్ర ప్రేక్షకులను మెప్పిస్తుందని కావ్య చెప్పారు. ప్రస్తుతం షూటింగ్ జరుగుతోంది, ప్రేక్షకులను ఆకట్టుకొనే హంగులతో ఈ చిత్రం రూపొందుతోంది అని నిర్మాత నిఖిల చెప్పారు.. శ్రీలక్ష్మి, గోపరాజు రమణ, హరి తేజ, మహతి, రూప లక్ష్మి, జయవాణి, మాణిక్‌రెడ్డి, బలగం సత్యనారాయణ, రోహన్ రాయ్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కథ, మాటలు: విక్రాంత్ శ్రీనివాస్, కెమెరా: నిజార్ షఫీ, సంగీతం: మిక్కీ జె.మేయర్, నిర్మాణం: హార్నిక్స్ ఇండియా ఎల్ ఎల్ పి.